
ఆంధ్రసచిత్రవారపత్రిక



18-10-74



'అమ్మ మనసు''లో భారతి



NVKR

విడుదల:
ఆంధ్ర సీడెడ్
నవయుగఫిలింస్
పైజాం
విజయాసురేష్‌పిక్చర్స్

సురేష్ మూవీస్

చక్రవాకం

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత **డి. రామానాయుడు** దర్శకత్వం వి మధుసూదనరావు

కథ: ఆరికెపూడి (కోడూరి) కౌసల్యాదేవి రచన: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె వి మహదేవన్ కెమెరా: మార్కస్ బార్ట్లే

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

[శివలెంక శంభుప్రసాద్]
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం : 18–10–'74

ఆనందనామ సం. ఆశ్వీయుజమాస శు. తదియ

సంపుటము : 68 సంచిక . 5

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా — రు. 31–20 పై.
ఆరుమాసాల చందా — రు. 15–60 పై.
విడిప్రతి వెల 55 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.

విషయానుక్రమణిక

ఉత్తరాలు

పొరపాటా ?

ఈ వారం పత్రికలో ప్రచురించిన 'కించిత్ భోగే భవిష్యతి' కథలో ఒక చిన్న పొరపాటును మీ దృష్టికి తేవాలనుకున్నాను రసాయన శాస్త్రంలో 105 వ మూలకాన్ని నాయకుడు కనుగొన్నట్లు కలగంటాడు అంటే దాన్నెవరూ కనుక్కోలేదనే కదా భావన. కానీ 105 వ మూలకాన్ని హాహ్నియం అంటారు. రష్యన్ శాస్త్రజ్ఞులు దీన్నే నీల్స్‌బోరియం అంటారు ఇంకా దీని పేరును (అంతర్జాతీయ ప్యూర్ అండ్ అప్లైడ్ రసాయనిక శాస్త్ర సమాఖ్య) వారు ధృవపరచలేదు రచయితగారికి వివరాలు కావాలంటే ఇనార్గానిక్ కెమిస్ట్రీ—హూహే గారి గ్రంథం చూడవచ్చు ఇది తెలియజేస్తారని కుంటాను.

వి వి బాలకృష్ణ (తిరుపతి)

వినాయకచవితి

"బొజ్జ గణపతి" (ముఖచిత్రం) పత్రిక, ఉండ్రాళ్లాంటి కమ్మటి కథలతోనూ, జిల్లేడుకాయల్లాంటి తీయటి సీరియల్స్‌తోనూ, చిటపటలాడే శనగలాంటి జోక్స్‌తోనూ బొజ్జ (లోపలి భాగం) నిండుగా ఉంది

"వెనకయ్య వింతలు" గణపతి గత చరిత్రను విఘ్నేశ్వరుని వింత చేష్టలను విపులీకరించిన ...య్యగారికి అభివందనలు

కంచర్ల గోలింగేశ్వరస్వామి (తాటిపాక)

'వినాయకచవిత సంచిక' పత్రిక అన్నివిధాలా చాలా బాగుంది

జోక్స్ సరిపడ్డన్ని ఉన్నాయి. వినాయకుడిపై జోక్స్ వేయడంలో కొత్త పద్ధతులు చాలా హాస్యముగా, అందంగా ఉన్నాయి

ఎం ఏ రాజు, ఎం పద్మప్రియదర్శిని (దావణగెరె)

"వినాయకచవితి' ప్రత్యేక సంచిక మమ్మల్ని విశేషంగా ఆకర్షించింది సినిమా నటుల హాస్యాన్ని సేకరించిన శ్రీనివాస్ గారికి - కృతజ్ఞతలు

"శ్రీనివాస్ గారన్నట్లు నాగేశ్వరరావులాంటి దేవదాసులు తెలుగు చిత్రసీమపై ఇక ఉదయించరేమో"

...లపు, సునీత (పరకాల)

20 9 74 వినాయకచవితి హాస్య సంచిక చూశాము అందరి సమస్యల్ని పరిష్కరించే ఈ వెనకయ్య వింత రూపం మాకో కొత్త సమస్య తెచ్చిపెట్టింది శ్రీ "త్రిగుణ్" గారి ముఖచిత్రం "వినాయకుడి'లో తన దంతమును తానే విరిచి ...ని చేతబట్టినట్లుంది కానీ బు వెంకటరమణయ్యగారు తన వెనకయ్య వింత కథలో ఆ కథనాన్ని మరో విధంగా తెలియపరిచారు తర్వాత 'తొండము ఏక దంతము' అని మనకు తెలిసింది. కాని ఆ 'ఏక దంతము' కుడి వైపు నుందా, ఎడమవైపు ఉందా అని మరో అనుమానం స్ఫురిస్తోంది త్రిగుణ్‌గారు ఎడమవైపున ఉన్నట్లు వేశారు ఆ సంచికలోనే మరికొందరు కుడివైపున, కొందరు (కార్టూనిస్టులు) ఎడమవైపున ఆ ఏక దంతాన్ని చిత్రించారు కొన్ని కేలండర్లను పరిశీలించినా ఇలాగే అయోమయంగా ఉంది

రెడ్డెమల్లి స్వర్ణకుమారి, లక్కసానికృష్ణ (...)

కథలు

"త్రికసంధి" కథ హాస్యంగా, ... శైలి నవతరాన్ని రంజింపచేసేట్లు ఎక్కువగా వుండి చక్కగా ముగిసింది

... గంగాధర్ (జగిత్యాల)

సామాన్యుని సణుగుడు

ది 13—9—74 సంచికలో "సామాన్యుని సణుగుడు" అను వ్యాసం మాల్లాంటి సామాన్యుల జీవితాలపై చక్కని రూపకల్పన అని చెప్పవచ్చు మా జీతాలు అంతే 12 పాయింట్లు ఇస్తేచాలంటే 1200 ఇచ్చారు ధరలు 1962 నుంచి1974 నాటికి 32 74 శాతం పెరిగినై ప్రభుత్వం దయ తలుస్తారా?

ఎ పూర్ణచంద్రరావు (విశాఖ)

ముఖ చిత్రం

ఎన్నో చిత్రాల్లో ఎన్నెన్నో మన్ననైన పాత్రలకు ప్రాణం పోసి ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న ఎటి కృష్ణకుమారిగారి పత్రిక ముఖచిత్రం చాలా కాలానికి ఎంతో చక్కగా, ఎన్ని సార్లు చూచిన తనివితీరనిదిగా ఉంది

ఎత్యశ్రీ, జె. సుశీలకుమారి, జె సంధ్యారాణి (...గూడెం)

"వటంలో . .
లోటు లేని మేటి నటి
సుందర సోయగాల
కృష్ణకుమారి . . ."
— ఓహో . . .

ఈ నటి ముఖచిత్రంతో కనిపించిన ఈ వారం (27 9 74) సంచిక చాలా ఆకర్షణీయంగా అనిపించింది

జె ఆర్ గోరా, (హైదరాబాద్)

సినిమా

"కొత్త దేవదాసు" శీర్షిక కింద నేను రాసిన వాక్యాలపై ప్రజలలో, పరిశ్రమలో విపరీతమైన వ్యతిరేకత బయల్దేరింది.

చిత్రం విడుదల కాకుండా, యిలాంటి విమర్శలు వ్రాయడం మంచిది కాదన్న అనే కుల వాదనలో నేను ఏకీభవిస్తున్నాను

హీరో కృష్ణగారిని కించ పరిచే వుద్దేశ్యం నాకు ఎప్పుడూ లేదు. ఇకపై రాదు తొందర

పాటుతో లిఖించిన నా వ్యాఖ్యను ఎవరూ అపార్థం చేసుకోవద్దని యీ లేఖ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీనివాస్, సినిమా విలేఖరి.

ఈ వారం (6.9.74) సంచికలో శ్రీ శ్రీనివాస్ గారు 'సినిమా' శీర్షికలో "కృష్ణాంజనేయ యుద్ధం" నిర్మించినది 'డి. వి. ఎస్. రాజు' అని వ్రాశారు. డి. వి. ఎస్. రాజు 'కృష్ణాంజనేయ యుద్ధం' అనే చిత్రం నిర్మించలేదనే మా నమ్మకం. ఇది అచ్చు తప్పా? లేక శ్రీనివాస్‌గారి/పొరపాటా?

యదుకృష్ణన (హైదరాబాద్).

(★ అచ్చు పొరపాటు—నిర్మాత పేరు డి. ఎస్. రాజు సం.)

'కోడలి' పేరు

30.8.74 వ సంచికలో ఇందిరాగాంధిగారి కోడలి పేరు మనే—కాకి అని వ్రాసారు. ఆమె పేరు మేనక అని ఎక్కడో చదివినట్లు గుర్తు. మరి ఈ (మనే) కాకి ఎవరు? లేక అచ్చుపొరపాటా?

పి.వి. వెంకయ్య (విజయవాడ).

['కి' విభక్తి ప్రత్యయం. ఇంగ్లీషులో 'ఎమ్. ఏ. ఎన్. ఇ. కె. ఏ' అక్షరాలు వాడటంచేత 'మనేకా' అని రాయటం జరిగింది. సం.]

ముఖచిత్రం

2—8—74 వారపత్రిక మాకు చాలా అసంతృప్తిని కలిగించిందనిచెప్పడానికి విచారించుచున్నాము. ముఖచిత్రమే సరిగ్గాలేదు. ఎంతోమంది తెలుగు తారలు ఉండగా హిందీ తారను ముఖచిత్ర తారగా వేసినందులకు మాకు చాలా బాధ కలిగించినది.

పి. రామకృష్ణ, కె. చిన్నకృష్ణ, జి. ఉమ,ఎస్. రవి (తిరుపతి.)

హైదరాబాద్ నోట్‌బుక్

సెప్టెంబర్ 6వ తేదీ హైదరాబాద్ నోట్ బుక్‌లో రడ్‌యార్డ్ కిప్లింగ్ ఫార్‌స్టర్ అమెరికా రచయితలని పొరపాటున వ్రాసినందుకు విచారపడుతున్నాను. —తిరుమల రామచంద్ర.

హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

కొత్త మంత్రులు:

ఎన్నో నెలలుగా వదంతులలో ఉన్న మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య పరిష్కారమయింది. సెప్టెంబరు 23న కొత్త మంత్రులు ఏర్పడ్డారు. ఎవరు, ఏమి, ఎంత చేసినా అసంతృప్తి అనేది ఉండనే ఉంటుంది. ఆదిలాబాద్, కృష్ణా జిల్లాలకు చెరి ముగ్గురు మంత్రులయితే చాలా ముందుబడిన పశ్చిమ గోదావరి, గుంటూరులకు మంత్రులే లేకపోవడం కొన్ని వర్గాలలో అసంతృప్తిగానే ఉంది. నిజానికి మంత్రుల కన్నా పరిశ్రమలు ఏర్పాటు చేయడము, తక్కిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచడమూ ఆయా జిల్లాలను ముందుకు తెస్తాయి. దీనితో మంత్రుల సంఖ్య 26కు పెరిగింది.

విద్యామంత్రి హామీ:


మహాకవి గురజాడ వారి అప్రకటిత రచనల లిఖిత పుస్తకాలు, వ్రాత పరికరాలు, సాంస్కృతిక దృష్ట్యా అమూల్యమైన తదితర వస్తువులను సేకరించి ఒక మ్యూజియంలో భద్రపరచాలని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి సెప్టెంబరు 21న భారత గుణ వర్ధక్ సంస్థలో జరిగిన గురజాడ రచనల గోష్ఠిలోచేసిన సూచనను అధ్యక్షతవహించిన విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఆమోదించడం ఎంతోబాగుంది. ఒక్క గురజాడవారిదే కాదు. యావదాంధ్ర విఖ్యాతులైన రచయితలందరి లేఖన సామగ్రి, గ్రంథాలయం మొదలయినవన్నిటినీ సేకరించి భద్రపరచాలి. తిక్కన గంటం విషయంలోనే శ్రద్ధ చూపని ప్రభుత్వం తక్కిన వారి విషయంలో ఆసక్తి చూపుతుందా? అని పలువురు విద్యావేత్తలు అనుమానిస్తున్నారు.

గనుక ప్రపంచ తెలుగు మహాసభలలోనైనా ఇలాటి సత్కార్యాలు జరగాలి.


రష్యాలో రామాయణం

"సోవియెట్ యూనియన్‌లో రామాయణం అంటే ఆబాలవృద్ధం, పామర పండితం పడిచస్తారు. అందరికీ ఆదరణీయమైన రెండవ గ్రంథం శాకుంతలం. మూడవది మృచ్ఛకటికం" అని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి, మిత్రుడు శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి అన్నప్పుడు నాకు కొంచెం ఆశ్చర్యమే కలిగింది నిజంగా. కొన్ని నెలలపాటు సోవియెట్ యూనియన్‌లో పర్యటించి, మాస్కో, లెనిన్‌గ్రాడ్ బెల్‌గోరోడ్ మొదలయిన నగరాలలో రచయితల సంఘాలను చూచి, రచయితలతోను, అకెడమీషియనులతోను చర్చలు జరిపి ఇటీవలే రాజధానికి తిరిగివచ్చారు. ఏ విషయాన్నయినా సరే సమ్యగ్దృష్టితో చూచి పాదరసంలాగ బుద్ధిని ప్రసరింపజేసి, మీగడ తరకలను ఆస్వాదించి అన్నిటిలోని మంచినీ మనవారికి అందిద్దామనే సత్సంకల్పం గల శ్రీ కృష్ణమూర్తికి నా అనుమానాలు తెలుపకుండా ఉండలేకపోయాను "రామాయణం ఫ్యూడల్, దుష్యంతుడు ప్రెమొటర్, మృచ్ఛకటికం పట్టి అనార్కీ అని పూర్వం కొందరు అభ్యుదయ వాదులన్నారే. మరి మీరు ఇలా చెబుతున్నారే.." అని నీళ్ళు నమిలాను. దానికి ఆయన నవ్వుతూ "తరాతరాలుగా మన జాతి చిరసంచితమైన సాహిత్య సంస్కారంలో మన మనస్సులను సుసంపన్నం చేసుకున్నప్పుడే, ఎంతో నిజమయిన కమ్యూనిస్టులమవుతాము— అని లెనిన్ ఏనాడో అన్నాడు కనుక సోవియెట్ యూనియన్ పౌరులకు తమ సంస్కృతిపైనే కాక, ఇతర దేశాల ఉత్తమ సంస్కృతిపైనా గౌరవ ప్రేమలున్నాయి." అన్నారు. "ఇంతకూ అక్కడ రచయితలకు చాలమందికి కమ్యూనిస్టుపార్టీలో సంబంధంలేదు. పాత ఖానుల, బోయర్లనాటి గ్రామీణ వ్యవస్థే సుందరమని ఆలపించేవారూ ఉన్నారు. ఇప్పటి వ్యవస్థను పనిగట్టుకొని దుయ్యబట్టి, ధ్వంసం చేయడానికి పూనుకునే రచయితల ద్రోహిత్వం సహించదేకాని, రచయితలు ఏమి వ్రాస్తున్నా ఫరవాలేదు. మార్క్సిస్టు సిద్ధాంతాలు రచనలలో ఉండాలనే నియమమూ లేదు. ఎక్కువ రచనలు జనాదరణం పొందినా, రచయితల జీవితం సుఖంగా గడిచిపోతుంది" అని వివరించారు ఆయన. "భారతీయ సాహిత్యంపై వారికి అపార గౌరవం ఉంది. వాల్మీకి నైయక్తిక మనస్తత్వ, సంఘ మనస్తత్వ చిత్రణలో చూపిన సిద్ధహస్తత వారికి ఆశ్చర్యం కలిగిస్తుంది. భారతీయులు తత్వశాస్త్రానికి అందించిన పదభండారం మరె దేశంలోనూ

(47వ పేజీ చూడండి)



—లోకం పోకడ— ఊమెన్—



టెస్ట్‌డోస్‌కి రక్తపు వాంతులు

రాయపూరు నెహ్రూ మెమోరియల్ ఆసుపత్రికి ఓ చిన్న గాయంతో పదమూడేళ్ల కుర్రాడు 5వ తేదీన వచ్చాడట అక్కడి డాక్టర్లు ఆ కుర్రాడికి పెన్సిలిన్ టెస్ట్ డోసు (పిసరంతా!) ఇచ్చేసరికి వెంటనే క్షణాలమీద రక్తపు వాంతులు చేసుకుని చనిపోయాడట ఈ విషయం ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ టి సి తివారీ ప్రకటించారట పెన్సిలిన్ టెస్ట్‌డోసు ఒప్పుతుందా లేదా అని టెస్ట్ చేయడానికి మరో బుల్లి డోసేదైనా కనిపెడ్తే దేహెవ్‌టూడు •

ఎక్స్‌ప్రెస్ బస్‌ని ఢీకొన్న పాసింజరు రైలు!

సంతమగులూరు, సావల్యాపురం స్టేషనుల మధ్య 5వ తేదీ రాత్రి గుంటూరు—గడగ్ ప్యాసింజరు బండి కర్నూలు, విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సును ఢీకొన్నందుకు ఫలితంగా ఎదకొండుమంది చనిపోవడం, చాలామంది గాయపడడం జరిగిందట లెవెల్ క్రాసింగువద్ద గేటు మూసిలేనందువల్ల బస్సు డ్రయివరు జామ్మని తోలాడట. గేటు కావలాదారుడు హాయిగా నిద్ర పోతున్నాడట కోపంతో కొందరు ప్రయాణికులు అతన్ని చితక బాదేసరికి “నాకేం తెలుసు సంతమగలూరు నుంచి నాకు ఫోనురాలే”దన్నాడట అసలా రైలు ఇంజనుకులైటు కూడా లేదని కొందరన్నారట – గేటు కావలావానికి ఫోను ఎందుకు రాలేదో ప్రభుత్వం విచారిస్తోందట చేపా చేపా ఎందుకెండ లేదన్న సామెతగా వుంది

లోక్‌సభలో ఆగడం

పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూటులో తనను జేర్చుకో నిరాకరించారన్న ఉద్రేకంలో 25 ఏళ్ల అమృత్ లాల్ షర్మ అనే యువకుడు ఢిల్లీ లోక్‌సభ చూపరుల గ్యాలరీనుంచి కాగితాలెగిరేసి వెర్రికేకలు పెట్టాడట. దాంతో సభ అతనికి జైలుశిక్ష విధించిందట అమృత్‌లాల్ షర్మ ఓ బస్సు కండక్టరట—పాపం.

తల్లి రక్తంతాగి బతికిన శిశువు!

సైప్రస్‌లోని టర్కీ గొడవల్లో జరిగిన సంఘటనల్లో ఒ కామె చనిపోయిందట ఆమె కూతురు 13 నెలల పసిపిల్ల ఆ తల్లి స్తనాలలోంచి రక్తాన్ని పీల్చుకు తాగుతూ బతికిందట ఆ పసికందును 66 ఏళ్ల హెలెన్ పిఫీ లనే ఆమె రక్షించిందట ఈ సంఘటన నియోకోరియో అనే గ్రామంలో జరిగిందట

మాజీ జడ్జిగారింట్లో నల్లడబ్బు!

కలకత్తాకు చెందిన జె పి మిట్టర్ అనే మాజీ జడ్జిగారివద్ద కొన్ని లక్షలు నల్లడబ్బు పట్టుకున్నారట. బి. యస్. భట్టాచార్య అనె ఆయన చాలాకాలంగా ఆదాయపు పన్ను వారి కళ్లల్లో దుమ్ము కొట్టూవున్నాడట ఈ డిపార్టుమెంటువారు ఆ భట్టాచార్య వద్దనుంచి ముప్పయి లక్షలు స్వాధీన పరచుకున్నారట భట్టాచార్యగారికి జెపి మిట్టర్‌గారు “టాక్సులు ఎగగొట్టు విధానం”లో గురువుగారుట.

అమరత్వం కోసం!

భోపాలుకు 80 కిలోమీటర్ల దూరంలో వున్న

పత్రికా డైరీ

విదిష జిల్లాలోని వో గ్రామంలో వో నలుగురు వ్యక్తులు తమకు అమరత్వం రావాలంటే, తమలో ఒకరు కాళికాదేవికి బలైపోవాలని నమ్మారట ఆ బలి అయిపోయిన వ్యక్తికూడా తిరిగి బ్రతుకుతాడనే నమ్మకమీద ఆ నలుగురు కాళికాదేవి ఆలయానికి ఆగస్టు 29 వ తేదీన వెళ్ళారట తీరా అక్కడికి వెళ్ళేసరికి ముగ్గురికి కాస్త అనుమానం పుట్టిందట కానీ నాలుగో వ్యక్తి తనకు నమ్మకముందని చెప్పి, వారికి, తనకు అమరత్వంకోసం తన తల నరకమని చెప్పి నరికించుకున్నాడట కానీ అతను తిరిగి బ్రతకలేదట ఈలోగా పోలీసులే వచ్చారట—ఇది భట్టి విక్రమార్కుల కథలా వుంది మన కథలూ, పురాణాలే యీ నమ్మకాలకు అసలు కారణం — కాదా ?

తాటిరసం త్రాగి బ్రతుకుతున్న ప్రజలు !

గన్నవరంలో తాలూకా మెట్ట ప్రాంతంలో అనావృష్టి తెచ్చిన అరిష్టంవల్ల అక్కడి వారికి తిండిలేక, చాలాకాలంగా తాటిరసం త్రాగి, తాటి చెక్కలు కాల్చుకు తింటున్నారట,


ఆరు నెలల్లో రు. 80 వేలు !

కొమరపాలాయానికి చెందిన వో ప్రభుత్వ ఖాదీ వస్త్రాలయం మానేజరు 1943 అక్టోబరు నుంచి 1944 మార్చిలోగా ఎనభై వేల రూపాయల విలువగల ఖాదీ బట్టను అమ్ముకుని సొమ్ము చేసుకున్నాడట ఈయన పేరు యం గణపతిట ఈయనను సేలం పోలీసులు అరెస్టు చేశారట

విదేశీయుని మాయ !

ఢిల్లీ రాజేంద్ర నగరుకు చెందిన వో బ్యాంకుకు ఒక విదేశీయుడు వెళ్ళి తనకు మహాత్మాగాంధి బొమ్మ వున్ననోట్లు వందరూపాయలకు కావాలని అడిగాడట పోన్లే పాపమని ఆ బ్యాంకు క్యాషియరు గాంధినోట్లను విడదీస్తుండగా ఏదో మైకం వచ్చినట్టయి, పడిపోయాడట తిరిగిలేచి చూసేసరికి ఆ విదేశీయుడు వో 3,100 రూపాయలతో అదృశ్యుడైపోయాడట—ఎన్ని చెప్పండి, ఎంతైనా ఫారినర్ యబ్బా.





భారతదేశం - రాకెట్లు

—విమలా గౌతమ్.

1963 నవంబర్ 21వ తారీఖున అమెరికావారి తయారు చేసిన నైక్—అపాచీ రాకెట్, తుంబా ఈక్విటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్(టి. ఇ. ఆర్. ఎల్. ఎస్.) నుంచి విజయవంతంగా ప్రయోగింపబడటంతో భారత దేశంలో అంతరిక్ష ప్రయోగ శకారంభం జరిగింది:—

స్వర్గీయ డాక్టర్ విక్రమ్ సారాభాయ్, అవిరళ కృషివల్ల, ఫ్రాన్స్, అమెరికా, రష్యాల సాంకేతిక సహాయంతో, 1963 లో కేరళ ముఖ్య పట్టణం త్రివేండ్రానికి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న తుంబా గ్రామంలో ఈ కేంద్రం స్థాపించబడింది.

ఈ రాకెట్ కేంద్రం స్థాపనలో ముఖ్యోద్దేశం వాతావరణ వివరాలను సేకరించడం. అయస్కాంత భూమధ్యరేఖ (మాగ్నటిక్ ఈక్వేటర్) కు దగ్గరగా తుంబా వుండటం వలన ఈ ప్రదేశం 'ధ్వని' రాకెట్ (సౌండింగ్ రాకెట్) కేంద్రంగా నిర్ణయింప బడింది. వాతావరణ వివరాలను సేకరించటానికి పంపించే రాకెట్‌ను 'ధ్వని రాకెట్' అంటారు. అంటే ఆకాశంలో 40 కిలో మీటర్ల ఎత్తుగా రాకెట్లు ప్రయోగం వల్ల వాయు పీడనం, ఉష్ణోగ్రత, గాలిదిశల మార్పు మొదలయిన వాతావరణ వివరాలను కనుగొనటం ఈ రాకెట్ ప్రయోగాల ముఖ్యోద్దేశం.

1968 ఫిబ్రవరి రెండవ తేదీన ఈ కేంద్రం భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిచే, అంతర్జాతీయ ధ్వని రాకెట్ ప్రయోగ సౌకర్యంగా (ఇంటర్నేషనల్ సౌండింగ్ రాకెట్ ఫెసిలిటీ) ఐక్యరాజ్య సమితికి అంకితం చేయబడింది. ఆ రోజునుంచి, ఈ నాటి దాకా, ఫ్రాన్స్, జపాన్, యు. కె., అమెరికా, రష్యా, పశ్చిమ జర్మనీ దేశాల శాస్త్రజ్ఞులు వారి రాకెట్ల ప్రయోగాలతో, "ఇండియన్ స్పేస్ రిసర్చి ఆర్గనైజెషన్" శాస్త్రజ్ఞుల సహాయంతో, ఈ కేంద్రం నుంచి వాతావరణ సంబంధమైన పరిశోధనలు చేశారు. భారత దేశం కూడా పూర్తిగా, భారతీయ శాస్త్రజ్ఞుల, ఇంజనీర్ల కృషితో రాకెట్లను నిర్మించి ప్రయోగించింది. భారతీయ సెంటార్ రాకెట్లు, రోహిణి, మేనక రాకెట్లను విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగాల వలన అంతరిక్షంలోని ఎంతో వుపయోగకరమైన వాతావరణ విషయాలు సేకరించటం జరిగింది. ఈ రాకెట్ల ముందు భాగంలో (నోస్ కోన్) అమర్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు (సైంటిఫిక్ పేలోడ్) ఈ కేంద్రంలోని కంట్రోల్ సెంటర్‌కు సమాచారాన్ని అందిస్తాయి.

ఈ రాకెట్లద్వారా తటస్థ వాతావరణం (న్యూట్రల్ అట్మాస్ఫియర్)లో ఆవిరి మేఘాలను (వేపర్ క్లౌడ్స్) సృష్టించి ప్రయోగాలు, ఐనోస్ఫియర్ లో రేడియో టెక్నిక్ వుపయోగించి ప్రయోగాలు, ఊర్ధ్వ వాతావరణం (అప్పర్‌అట్మాస్ఫియర్)లో ప్రయోగాలు మొదలయినవి చేసి ఉపయోగకరమైన విషయాలను సేకరిస్తున్నారు.


భవిష్యత్తులో— వాతావరణ వివరాలను ముందుగా అందించటానికి, భూగర్భంలో ఖనిజసంపదను కనుగొనటానికి ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని (శాటిలైట్ ఫర్ మెటీరియాలజీ అండ్ ఎర్త్ రిసోర్సస్), టెలివిజన్— రేడియో సమాచారాన్ని ప్రతిమూలలకు అందించే ఉపగ్రహాన్ని (నేషనల్ టి. వి. మాకప్ అండ్ కమ్యూనికేషన్ సాటిలైట్) ప్రయోగించాలని భారత దేశం సంకల్పం. ఈ వుద్దేశ్యంతోనే తుంబా కేంద్రాన్ని అభివృద్ధి చేసి, టెరల్స్‌తోపాటు స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్, రాకెట్ ప్రొపెలంట్ ప్లాంట్, రాకెట్ ఫాబ్రికేషన్ ఫెసిలిటీ, ప్రొపెలెంట్ ఫ్యూయిల్ కాంప్లెక్స్‌లను స్థాపించారు. ఇక్కడ అవిరామంగా జరుగుతున్న పరిశోధనల (రిసెర్చి అండ్ డెవలప్‌మెంటు) ద్వారా అంతరిక్ష ప్రయోగాలు జరుగుతున్నాయి.


డాక్టర్ సారాభాయ్ డిసెంబర్ 1971 లో పరమపదించిన తర్వాత తుంబాలోని ఈ కేంద్రాలన్నింటినీ కలిపి— 'విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్'గా పేరు పెట్టారు.


ఈ కేంద్రంనుంచి పెద్ద పెద్ద రాకెట్లను ప్రయోగించటానికి సాంకేతికంగా వీలులేదు కనుక, ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట ద్వీపంలో యింకొక రాకెట్ ప్రయోగ స్థావరం ఏర్పరిచారు. భవిష్యత్తులో ఉపగ్రహాలను పెద్ద పెద్ద రాకెట్ల ద్వారా ప్రయోగించేది ఈ కేంద్రం నుంచే అవటం ఆంధ్రులకు గర్వకారణం.

అణుశక్తిని వినాశనానికి కాకుండా శాంతిభద్రతల కోసం ఉపయోగించటానికి నడుం కట్టుకున్న భారతదేశం, రాకెట్లను కూడా కేవలం శాంతి యుతమైన ప్రయోగాలకు వినియోగించి భారత దేశ శాస్త్ర విజ్ఞాన వికాసానికి దోహదం చేయటం గమనించదగ్గది.

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా, మన దేశంలో ప్రతి మూలకూ టెలివిజన్ రేడియో సమాచారాలను అందించటం, వాతావరణ వివరాలను ముందుగానే తెలుసుకొనే తదవసరమైన జాగ్రత్తలు తీసుకొనటానికి దోహదం చేయటం, భూమిలోని ఖనిజాలను ఎక్కడ వున్నవో తెలుసుకుని వెలికి దీయటానికి అవకాశం కలుగ చేయటం, భారత దేశ ప్రగతికి ఎంతగానో ఉపయోగపడగలవు. ఆ రోజు త్వరలోనే రాబోతున్నది.







నేను అత్యధిక సౌలభ్యం గలవని పేరు పడ్డ బ్లేడ్‌లనూ, అంతరిక్షంలోంచి ఊడిపడిన బ్లేడ్‌లనూ వాడాను
కత్తి పదునుగల బ్లేడ్‌లూ మరియు చిత్రమైన లోహములు వెదజల్లబడి రూపొందింప, బడిన బ్లేడ్‌లూ వాడాను.
కాని ఎంత గొప్ప పేరువడిన బ్లేడ్ వాడినా చర్మం తెగటం, మండడం, గాట్లుపడడం మాత్రం తప్పలేదు.
చివరకు సిల్వర్ ప్రిన్స్ వాడాను అది కేవలం వాగ్దానాలు మాత్రమే చేయని బ్లేడ్–దాంతో నేను నున్నగా, శుభ్రంగా క్షౌరం చేసుకోగలిగాను
సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సిల్వర్ ప్రిన్స్–క్షౌరం చేసుకొన్న ప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన
SILVER
PRINCE
STAINLESS
SILVER PRINCE
స్టెయిన్ లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పహాయినిస్తుంది
Grant K TL

అల్లుడూ మామ

చెళ్లూరి సీతారాజేశ్వరరావు



రామ్మూర్తి లాన్‌లో ఈజీ చైర్‌లో కూర్చుని పేపరు చూస్తున్నాడు. చల్లబడి పోయిన ప్రకృతి నుంచి చల్లటిగాలి వీస్తోంది. ప్రక్కనున్న మల్లె, సన్న జాజి చెట్ల పరిమళం హాయినిస్తున్నాయి. ఆఫీసు నుంచి రాగానే స్నానంచేసి ఒక కప్పు కాఫీ త్రాగి చుట్ట కాలుస్తూ పేపరు సాంతం చదవడం అతనికి చాల యిష్టం.

చుట్ట ఆరిపోయింది. అగ్గి పెట్టి తీశాడు. పుల్లలు లేవు. విరిగిపోయిన పుల్ల వుంది. దానితో పని జరగలేదు. "రాణీ ! రాణీ !" కేకవేశాడు.

'పట్టుకుంటే చంపేస్తా' సీరియస్‌గా చదువుతున్న రాణి, కిటికీలో నుంచి విసుగ్గా చూసింది. 'ఏం నాన్నా' వీలైనంత చిరాకు పడిపోయింది. సస్పెన్సు బ్రేకయింది.

"అగ్గి పెట్టె తీసుకురా !"

"ఇంకా ఏమయినా కావాలా ? మళ్లీ మళ్లీ రాను." అగ్గిపెట్టె యిచ్చి రాణి ప్రశ్నించింది.

'ఏం వద్దు."

రాణీ కదిలింది. మెట్లు ఎక్కుతుంటే గేటు చప్పుడయింది. "రామ్మూర్తిగారు వున్నారండీ" అన్న ప్రశ్న దూసుకు వచ్చింది.

"ఆ కుర్చీలో వున్నారు వెళ్లండి" రాణీ వెనక్కి చూడలేదు. లోపలికి పరుగెత్తింది.

భద్రం నొచ్చుకున్నాడు. ఆ తిరస్కారం అతడ్ని బాధించింది. అంతకంటే సమాధానం యివ్వకపోయినా బాధపడడు. ఏ చెముడోనని సరిపెట్టుకుని వుండేవాడు. ఆశాభంగమే కల్గింది. అసలే అతడికి సెంటిమెంట్సు ఎక్కువ. 'ఫలానా శకునం వల్ల యిలా జరిగిందా?' అనుకున్నాడు.

భద్రం లాన్‌వైపు నడిచాడు.

"నమస్కారమండీ"

"ఎవరు ?" పేపరులోంచి ప్రశ్న.

"నన్ను భద్ర మంటారు"

"ఇంకేమనరా ?" వెటకారం.

"అనివుంటే అదీచెప్పేవాణ్ని" అభిమానం.

"ఓహో ! ఏమిటిలా వచ్చావ్" నిర్లక్ష్యం.

"మీతో పని వుండి వచ్చాను." వినయం.

రామ్మూర్తి యింత సేపటిదాకా పేపరు తొలగించలేదు. భద్రం ఈ ప్రవర్తనకి విస్తుపోయాడు. 'ఆ పిల్లలాగే వుందే యిక్కడానూ' అనుకున్నాడు. చివరకి రామ్మూర్తి చిరాగ్గా పేపరు తొలగించి "ఎవరయ్యా నువ్వు ? ఏమిటీగోల" మండిపడి పోయాడు.

భద్రం అవాక్కయి పోయాడు. కళ్ల వెంబడి బాధ తొణికిస లాడింది. ఈ అవమానంతో పూర్తిగా తాను వచ్చిన పని మరచిపోయాడు. దిక్కులు చూడటం తప్ప మాట రాలేదు.

"నిన్ను బ తి మా లా లా ఏ మి టి?" రామ్మూర్తి గంయ్ మన్నాడు.

భద్రం నోరు పె క లిం చు కు న్నా డు. రామ్మూర్తిని భయం భయంగా చూస్తూ : "మీ ఫ్యాక్టరీలో క్లరికల్ పోస్టుకి నేను అప్లయ్

చేశాను... ...'' అంటున్నాడు.

"అంచేత నా దర్శనానికి వచ్చావన్నమాట ...అసలు నువ్వు చదువుకున్న వాడివేనా? ఏమైనా బుద్ధుందీ ... ఇంటర్వ్యూ రేపు పన్నెండు గంటలకి...ఇప్పుడెందుకు వచ్చావ్? నా యింటికి రమ్మని చెప్పలేదే...ఇది ఆఫీసు కాదు! గో అండ్ మీట్ మీ టుమారో ఎట్ ఆఫీస్. నా విలువైన కాలాన్ని ఏ మాత్రం యిక పాడుచెయ్యకు."

భద్రం ముఖం నల్లబడి పోయింది. ఆందోళన, పెల్లుబికిన దుఃఖావేశం వల్ల చెమటలు పట్టేసినాయ్! రామ్మూర్తి ప్రవర్తన కారం రాచినట్లయింది—ఏ సమాధానం యిక యివ్వాలనిపించలేదు. వెనక్కి తిరిగి గేటు తీసి నడచాడు. కిటికీలో నుంచి ఆ నల్లటి పిల్ల నవ్వుతోంది. భద్రం తల కొట్టేసినట్లు బాధపడిపోయాడు.

"ఏ వూరు నుంచి వచ్చావ్?" వెనక నుంచి రామ్మూర్తి ప్రశ్న.

భద్రం వెనక్కి తల తిప్పి "మాది శివపురం ...మా తాతయ్య ఆదిశేషయ్య అస్తమానూ 'మా రామ్మూర్తిని కల్సుకోరా, నౌకరీ యిస్తాడు.' అని పోరేవాడు. చచ్చాకనయినా ఆయన మాటకి గౌరవమిద్దామని వచ్చాను. మీ చివాట్లు తినవల్సి వచ్చింది. కొత్తవారి పట్లే మీ రింత దారుణంగా ప్రవర్తిస్తే, పాతవారి పట్ల యింకెంత దారుణంగా వుంటుందో! ఇంతకంటె ఆ వెల్కం హోటల్లో పనే నయం. సెలవు· మీ పరిచయానికి థాంక్స్" వేగంగా ముందుకు నడచాడు.

"భద్రం...భద్రం" రామూర్తి పిలుపుని లెక్క చెయ్యలేదు.

"ఎవర్నండి ఆ పిలుపు?" ధనమ్మ వరండా నుంచి భర్తని అడిగింది.

రామ్మూర్తి మాట్లాడలేదు. అతడి ఆలోచనలు భద్రం చుట్టూ వున్నాయి. భద్రం అన్న మాటలలో దూషణ లేకపోయినా, ఆ కళ్ళలోని కసి నిస్సహాయత, క్రోధం రామ్మూర్తి మరచిపోలేక పోయాడు. భద్రం మీద తాను చూపిన ఆవేశాన్ని ఆ ఒక్కచూపు అధిగమించి వేసింది. భద్రం దృష్టిలో తన మీద హీనభావం ఏర్పడిపోయి వుంటుంది. చిన్నవాడయినా తనని ఓడించి వేశాడు.

ఆదిశేషయ్య మరణించాడని తెలిశాక, రామ్మూర్తిలో పశ్చాత్తాపం బయలుదేరింది. కాని అప్పటికి సమయం మించిపోయింది. తాను కేకవేస్తున్నా భద్రం ఆగలేదు. ఎలా ఆగుతాడు? తన అహాన్ని, అధికారాన్ని అసమంజసంగా ప్రదర్శించాడు. భద్రం అసలు నిజాన్ని తర్వాత తెలిపాడు.

చీకటి వాలిపోతోంది. ప్రహరీ పక్కనున్న వీధిదీపం కాంతి లాన్‌మీద పడుతోంది. రామ్మూర్తి పేపరు విసిరేసి ఆలోచిస్తూ పడుకున్నాడు. ఆదిశేషయ్యని తను ఎలా మరచిపోతాడు? భావన్నారాయణ వేసిన దావాలో తనకెంత సాయం చేశాడు. అతడు సాయం చేసివుండకపోతే తాను ఎక్కడ వుండేవాడు. ఈ నాడిలా అధికారం చెలాయించేవాడా? రెండేళ్ళక్రితం ఏలూరులో కనిపించాడు శేషయ్య. తనని చూసి ఎంతి దయ్యాడు! అప్పుడే నూరేళ్ళు నిండాయా?—

"లోపలికి రారాదూ?" ధనమ్మ వచ్చి ప్రక్కనున్న సిమెంటు బెంచీమీద కూర్చుంది.

రామ్మూర్తి భార్యని గమనించలేదు. అంతరంగంలో ఆదిశేషయ్య శపిస్తున్నాడు. మానసికంగా చిత్రహింస పెడుతున్నాడు. "రామ్మూర్తీ ... నువ్వుచేసే సాయమిదా?" నిలేసి ప్రశ్నిస్తున్నాడు.

ఆదిశేషయ్యతో అనేక అనుభూతులు అంతరంగంలో దృశ్యాలవుతున్నాయి. జీవితం రెండోభాగంలో ఆదిశేషయ్య కష్టాలే అనుభవించాడు. రాజకీయాల్లో 'కుట్ర' ప్రవేశించి పదవీ భ్రష్టుణ్ణి చేసింది. లారీల వ్యాపారం నష్టమయమయింది. కొడుకు కోడలు [illegible] ప్రమాదంలో మ[illegible]రు. ఏమనిషికి యింతకంటె మాత్రం చీకటి కావాలి?

ఏలూరులో కనిపించినపుడు లేమిస్పష్టంగా ఆదిశేషయ్యలో కనిపించింది. తాను స్నేహ భావంలో సాయం చేస్తానని ఐచ్ఛికంగా ప్రకటించినా తిరస్కరించాడు.

"చూద్దాం రామ్మూర్తీ ... రోజులు యింతకంటే ఖరాబయితే నీసాయం పుచ్చుకుంటాను."

ఎంత అభిమానం. భద్రం మరి వాడి మనవడుకాదూ? డబ్బుకి పేదయినా, అభిమానానికి పేదకాదు. తను ప్రారంభంలోనే మంచి చెడ్డలు అడిగివుంటే యింత గొడవ జరిగివుండేది కాదు.

"ఏమిటి మాట్లాడరు? మూగనోము పట్టారేమిటి?" ధనమ్మ హెచ్చరించింది.


"ఏమీలే నీగొడవ..."

"ఇంతకీ ఏమిటి సంగతి... ఇందాకా వచ్చి నబ్బాయి ఎవరు?"

"శేషయ్య మనవడు. శేషయ్య పోయాట్ట..."

"రూపాయలకి వచ్చాడా?"

ధనమ్మ తనభర్త కల్పవృక్షమని, పెద్ద అంకెల జీతం పుచ్చుకుంటున్నాడని, బంధువులు, మిత్రులు అసూయపడి దోచెయ్యడానికి వస్తారని తలపోస్తుంది.



అల్లుడూ — మామ

"మనం రూపాయలు ఎగరేస్తున్నామని తెల్సి వచ్చాడు" వ్యగ్యం విసిరాడు.

"ఏ సంగతి సవ్యంగా చెప్పారు కనక."

"నువ్వు చెప్పనిస్తేకదా!... ఇంట ర్వ్యూకి వచ్చాడు !"

ధనమ్మ ముందరకి వంగింది. కంఠస్వరం తగ్గించి "పెళ్లిగట్టా అయిందేమో !"

భద్రానికి తానేం సాయపడలేక పోయాను. వచ్చినవిషయం పూర్తిగా తెల్సుకోలేక పోయాను. అన్న ఈ దిగులులో రామ్మూర్తి వుండగాభార్య క్రాస్‌పరీక్ష మరింత కోపాన్ని కల్గచేసింది!

"నోర్ముయ్...వెధవగోల... పోయి అన్నం వడ్డించు !"

ధనమ్మ లేచింది. "కోపం ముందుంటుంది... నాలుగూ అడిగి తెల్సుకోడం మీకు నామర్దా. ఇక దానికా మూడుముళ్ళూ ఎలా పడతాయి ?"

"నీకు ఒక్కదానికే భాధ్యతవుంది మరి"

తొమ్మిదిన్నరకి భోజనాలు అయినాయి. రామ్మూర్తి వరండాలో చుట్టకాలుస్తూ రేడియో వింటున్నాడు. రాణి శవసాహిత్యంలో వుంది. ధనమ్మ వంటిల్లు సవరించుకుని, తాంబూలం తీసుకుని వచ్చింది. గేటువేసి మరో కుర్చీలో తాను కూర్చుంది.

"ఆ భద్రాన్ని పోనివ్వకండి!...అయినవాడు. మన రాణమ్మనిద్దాం. నలుగురేసి పిల్లలున్నవారు వరుసగా చేసేస్తున్నారు. మనం ఒక్కదానికే చెయ్యలేక పోతున్నాం. మీకెంత సేపు ఫ్యాక్టరీ, పేపరూ తప్ప మరో గొడవ లేదు. ఇలా అయితే ఎలా ?"

రామ్మూర్తికి ధనమ్మ సమస్య. ధనమ్మకి రాణి సమస్య ఆపిల్లకి పెళ్లివిషయమ్మై ఏం కోరికలున్నాయో తెలియవుకాని, ధనమ్మకి మాత్రం చాలా వున్నాయి. పిల్లాడు ముందు తనకి నచ్చాలి. కూతురి విషయంలో అమాయకురాలనీ, ఆబాధ్యతకూడా తానే నిర్వర్తించాలని ధనమ్మ నిశ్చయించుకుంది. గతంలో రామ్మూర్తి నాలుగు, అయిదు సంబంధాలు తెచ్చాడు. నాలుగు ధనమ్మ తిరస్కరిస్తే, మిగతాది వచ్చినవాళ్ళ తిరస్కరించారు.

"పిల్ల బాగోదన్నారు !'

అది నిజమే! రాణి అందంగా వుండదు. నల్లగా వుంటుంది. గాలికి ఎగిరిపోయేలా వుంటుంది. ఎడంకన్ను మెల్ల. ఎన్నివేలు

పొయ్యడానికి సిద్ధంగావున్నా రాణికి కళ్యాణ తార రావడంలేదు.

వచ్చినవారికి రాణి తన కూతురని పరి చయం చెయ్యడం కూడా బాధగానే వుంది. ఆమె లనాకారిత్వం సవాల్‌గా వుంది. పైగా భార్య వివాహ విషయంలో పెడుతున్న ఆంక్షలు చాల అన్యాయంగా వున్నాయి తనకే వెగటుగా వుంటే, వచ్చినవారి మాట ???

"దాని పెళ్ళిసంగతి నాతో చర్చించకు !" విసుగుతో అన్నాడోసారి.

"దారేపోయేవారితో చెప్పనా ? వారికేం అవసరమూ ?"

"నీ హిరణ్యాక్షవరాలతో దాని పెళ్లి చెయ్యలేవు."

"మంచి సంబంధం చూడమంటున్నాను. అదీ తప్పే ?"

ఈ ఘర్షణలన్నీ రాణికి సుపరిచితం తన పెళ్ళికై తల్లీ దండ్రీ పోట్లాడు కోవటం ఆపిల్లకి తమాషాగా వుంటోంది. ఆమెది తల్లిపక్షమే !

"వాడ్ని తిరిగి కనిపించనీ..." రామూర్తి నిద్రలోకి జారిపోయాడు.

"ఈయన ఎప్పుడూ యింతే !" సణుగు కుంది ధనమ్మ.

*   *   *

మర్నాడు పన్నెండున్నరకి ఇంటర్వ్యూలిస్తు చూశాడు రామ్మూర్తి. భద్రానిది నాలుగు వందల రెండో నెంబరు. బియ్యేదాకా చదివాడు. పాత అనుభవంకూడ వుంది. 'ఫర్వాలేద'ను కున్నాడు.

అయిదున్నరకి పూర్తయింది ఇంటర్వ్యూ.

భద్రం రాలేదు ! ఆశాభంగం చెందాడు రామ్మూర్తి.

భద్రం రాక పోవడం ప్రాజక్టు పూర్తిగా ధ్వంసమయిపోయింది. నిన్న తన ప్రవర్తనకి భద్రం గాయపడి వుంటాడు. అందుకే వచ్చి వుండడు.

హఠాత్తుగా భద్రం మాటలు గుర్తు వచ్చాయి.

కారులో బయలుదేరాడు. బజారులో అంబాసిడర్ పరుగు తీస్తోంది. రామ్మూర్తి మనసు కలగూరగంపలా వుంది. భద్రంని కల్సు కోవడం థ్రిల్‌గానే వుంది.

వెల్‌కం హోటల్ మధ్యగావుంది పట్టణా నికి. పెద్ద హోటలనే చెప్పాలి. మంచి రష్‌గా వుంది. భద్రం 'పేస్ట్రీప్లు' రాస్తున్నాడు. అప్రయత్నంగా రామ్మూర్తిని చూశాడు. దృష్టి మార్చేశాడు.

కౌంటర్‌లోవున్న ప్రొప్రయిటర్ మర్యాదగా లేచాడు. పట్టణ ప్రముఖులలో రామ్మూర్తి ఒకడు. "చాల సంతోషం...రండి రండి" అంటూ ఆహ్వానించాడు.

"భద్రం కావాలి..."

"భద్రం...భద్రం...భద్రం—" ప్రొప్రయి టర్ కేక వేశాడు.

రామ్మూర్తి కారుదగ్గరకి నడిచాడు. భద్రం అయిష్టంగా వచ్చాడు బయటకి. ప్రొప్రయిటర్ ఆజ్ఞకి లోబడి వచ్చినట్లుంది తప్ప, రామ్మూర్తి గౌరవం వల్ల రాలేదన్నట్లు ముఖం చెబుతోంది.

"ఇంటర్వ్యూకి ఎందుకు రాలేదు ?"

"ఫలితం వుంటుందనుకోలేదు."

"నిరాశపడి వెనక్కిపోతే ఎలాగోయ్. వస్తే వచ్చి వుండేదేమో !"

"అంత ఆశ నాకు లేదులెండి !"

రామూర్తి నవ్వాడు. "అచ్చు తాతలాగే మాట్లాడుతున్నావే... కమాన్ ! కారెక్కు. నీతో పనివుంది."

భద్రం మాట్లాడకుండా కారెక్కాడు...

రామ్మూర్తి అనేక ప్రశ్నలు వేశాడు. భద్రం నడిచిన, నడుస్తున్న జీవితాన్ని సమీ క్షించాడు. భద్ర తనని గురించి ఏమీ దాచుకో లేదు.

"ఇంకా మా తాతయ్య నా కోసం ఏదో చేయాలన్న ఆశ నాకు లేదుసార్! తనరక్తాన్ని మరిగించి నన్ను పెంచాడు. పెద్ద చేశాడు. తాతయ్యని నా నీడలో సుఖపెట్టాలని ఆశిం చాను. ఆ ఛాన్స్ నాకు భగవంతుడివ్వలేదు. ఆస్తిపాస్తులు యివ్వకపోయినా కొండంత అభి మానం చూపించాడు. ఎలాబతికితే మంచిదో చెప్పాడు. హోటల్‌లో సామాన్య జీవితం గడుపుతున్నా, తాతయ్య చెప్పినట్లు ఎవర్నీ ఆశించకుండా బ్రతుకుతున్నాను. కలలో తాతయ్య నన్ను ఆశీర్వదించాడు."

అతడిమీద తాతయ్య ప్రభావం రామూర్తి చూశాడు. ఆదిశేషయ్య పట్ల అతడికి వున్న భక్తి, గౌరవం వెల్లడయ్యాయి. రామ్మూర్తి సంతోషించాడు.

"ఏమేవ్ భద్రమొచ్చాడు" పాత బంధువులా రామ్మూర్తి కేక వేశాడు.

రాణి తేరిపారచూసింది. డిటెక్టివ్‌పుస్తకం మూసి బయటకి వచ్చింది. "అమ్మ లేదు నాన్నా! గుడికి వెళ్లింది."

రామ్మూర్తి కాస్త నిరాశపడ్డాడనే చెప్పాలి. ముఖం చిట్లించాడు. "అలాగా...కాఫీవుందా!"

రాణి లోపలికి పరుగు ఎత్తింది.

తర్వాత యిద్దరూ లాన్‌లో కూర్చున్నారు పిచ్చా-పాటీ మాట్లాడుతూ ! భద్రానికి గతా నికి, ఈ రోజుకి గల వ్యత్యాసం తెల్సింది. నిన్న ఈసరికి చివాట్లు తింటున్నాడు. ఇవాళ హాయిగా సమానంగా కూర్చుని మాట్లాడు తున్నాడు.

చీకటి పడుతుండగా ధనమ్మ వచ్చింది. భద్రాన్నిచూసి సంతోషించింది. ఎంతో పరి చయమున్న బంధువులా మాట్లాడింది.

"నిన్నుచూసి వెళ్లిపోతానంటున్నాడు ..."


"ఇంకా నయం ! ఇవాల్టికి లాభం లేదు. క్షణంలో వంట చేసేస్తాను."

వంట చేస్తున్నంతసేపు ధనమ్మ కూతురి పెళ్లి ఆలోచిస్తూనే వుంది. భద్రం నచ్చాడు. రాణికి కాబోయే భర్తకి కావల్సిన లక్షణాలు భద్రంలో పుష్కలంగా వున్నాయి. భద్రానికి యిక వెనకా ముందూ, ఎవరూలేరు. ఇల్లరి కానికి బాధలేదు. ఆర్థిక స్తోమతు కూడ అంతంతమాత్రం కనుక తాము చెప్పినట్లు వింటాడు. యాభై వేలు పోసి సంబంధం చూసే తాహతులో తాము వున్నా, ధనమ్మకి ఆపద్ధతి ఎంతమాత్రమూ నచ్చదు.

రాణి లేకలేక పుట్టింది. అదంటే చాల గారంకూడానూ. పెళ్లిద్వారా దాన్ని తనుకి దూరంచేసుకోవాలంటే కష్టమే మరి! అందు వల్ల తమకంటె తక్కువలోవాడ్ని, ఇల్లరికం తెచ్చుకుంటే రెండు బాధ్యతలూ నెరవేరతై ! పై అంతస్థువారితో తాము తూగలేరు. సమాన స్థాయిలో వారికి రాణి నచ్చదు. ఇక మూడోపద్ధతి. అదే తమకు చాల లాభమని ధనమ్మ గుర్తించింది.

"ఏమేవ్ మీ నాన్నని ఇలా రమ్మను."

(39 వ పేజీ చూడండి)



వారఫలం

—మహేష్

18–10–1974 శుక్రవారంమొదలు
24–10–1974 గురువారం వరకు

మేషం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం — భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

మిథునం :— వ్యాపారంలో పోటీవారిపోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి

కర్కాటకం.— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వారం ఆఖరులో రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

కన్య — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

తుల — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది సంతోషకరమైన సమాచారం అందగలదు

వృశ్చికం — వృత్తి వ్యాపారాలు బాగుంటాయి పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి కోర్టు వ్యవహారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు

ధనుస్సు — మీ కార్యక్రమాల్లో చికాకులు ఏర్పడతాయి ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఇతరులతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు

మకరం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కుంభం — అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది వృత్తిలో ఆదాయం బాగుంటుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది అధిక వ్యయం జరుగుతుంది

మీనం :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు రావలసిన డబ్బు అందుతుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు—ప్రయాణాలోచనలుచేస్తారు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపేవారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది. —సం.

విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును అలసట, జలుబు, ఆకలి లేకపోవడము, నిరుత్సాహము, చర్మము మరియు పళ్ల బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి.

విటమిన్లు మరియు ఖనిజముల లోపము సమృద్ధియైన ఆహారములో కూడ ఉండవచ్చును కనుక మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా యీ అవసరమైన పోషక పదార్థములు కావలసిన పరిమాణములో లభించుటకు. వారికి రోజూ ఒక విమ్‌గ్రాన్ బిళ్ల యివ్వండి

విమ్‌గ్రాన్‌లో ముఖ్యమైన 11 విటమిన్లు మరియు 8 ఖనిజ పదార్థములు ఉన్నాయి. ఇనుము—రక్త వృద్ధికి, చురుకుదనమును యిచ్చుటకు, కేల్షియమ్—ఎముకలను మరియు పళ్లను బలిష్ఠముగా చేయుటకు, విటమిన్ సి—జలుబు రాకుండా అడ్డుటకు, విటమిన్ ఎ—తేటయైన కళ్లు మరియు ఆరోగ్యమైన చర్మమునకు, విటమిన్ బి$_{12}$—ఆకలిని అధికము చేయుటకు మరియు శరీర ఆరోగ్యమునకు. ఇంకా యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి.

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు




® SQUIBB®
SARABHAI CHEMICALS PVT LTD.

® ఇ.ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం దీని లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిపిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi HPMA 2A/74 Tel



పోస్టాఫీసు వరండాలో అడుగు పెట్టాడు రాజేశ్వరావు. కుడిచేతి ప్రక్కవున్న కౌంటర్ కేసి నడిచాడు.

కౌంటర్ దగ్గిర నలుగురు అమ్మాయిలు నించుని ఏవో కొనుక్కుంటున్నారు వాళ్లు వెళ్లిపోయింతరువాత వెళ్లొచ్చుననుకుని గోడకి జారబడి నిలుచున్నాడు

ఇప్పటికే ఆలస్యం అయింది. మరిచే పోయాడు తానింతవరకూ...నిన్ననే ఉత్తరం రాయవలసింది. ఉన్న బంధువూ, కబురు తెలిసి కన్నీటిచుక్క కార్చవలసిందీ మావయ్యొక్కడే ...

ఉన్నట్టుండి, ఆ నలుగురిలోనూ ఒక అమ్మాయి ఎందుకో గాని ఫక్కున నవ్వింది. మిగతావాళ్లూ నవ్వేరు. విసుగ్గా చూసాడు. వికారంగా వున్నాయి వాళ్ల నవ్వులు .. అందులో ఒక అమ్మాయి ఎర్రని చీర కట్టుకుంది ... మంటల దారాలతో మంచి పనివాడు నేసినట్టున్న చీర.

కొంచెం దూరంలో వున్న నిలువెత్తు ఎర్రని లెటర్‌బాక్స్ నిలువునా ఎండ పడి నిప్పుల కుప్పలాగ క్రూరంగా మెరుస్తున్నది... ఇంకా మంటలు రగులుతూ, పొగలు చిమ్ముతూన్న చితి, కళ్లముందు భయానకంగా కమలుతూనే వుంది.

ఆ మంటల అలల చివర్న, ఆ పొగల పల్లకీ మీద, ఎవరు చప్పుడు కాకుండా ఆకాశంలోకి వెళ్లిపోతున్నది ? వడలిన వళ్లు ...జీవిత మంతా కనబడని మంటలకి కాలిపోగా బూడిదగా మిగిలిన తెల్లటి జుత్తు ... ఎప్పుడూ చెమ్మగా వుండే అలసిన కళ్లు ... అమ్మేకదూ ... అవునది అమ్మ ...

ఇప్పటికి గామోసు సుఖపడింది అమ్మ! ఇక, కన్న కొడుకు పస్తులు పడుక్కుంటే కళ్లనీళ్లు పెట్టుకోనక్కరలేదు ... పోయిన వాళ్లూ, ఇంకా పుట్టని వాళ్లూ ఇద్దరే సుఖపడతారా లోకం మొత్తం మీద ? మగ దిక్కు లేకుండా ఎలాగ ఒక్కతే తనని పెంచి పెద్దజేసింది ?

ఒక్కతే ఎలాగ పళ్ల బిగువున ప్రాణాలు నిలబెట్టుకుని, ఎన్నెన్ని కష్టాలు పడి తనకి మాత్రం చదువయినా చెప్పించింది ... తనకి ఏదో ఒక ఉద్యోగం దొరికి, తాను గుండెల మీద చెయ్యేసుకుని కంటి నిండా నిద్రపోతే చూడాలని ఆ పిచ్చి ప్రాణం ఎంతలాగ పరితపించింది ... ? చిన్నప్పుడే పోయాడు నాన్న. అమ్మ తోడబుట్టిన ఒక్కడూ కడుపు చేతబట్టుకుని తిరిగి తిరిగి మదరాసులో తల దాచుకున్నాడు. ఇంకెవ్వరూ లేరు. అమ్మే తోడూ, నీడా అయి, దీపమయి, దేవతలా తననిన్నాళ్లూ కంటికి రెప్పలా కాచుకుని...ఇప్పుడు తనే వెళ్లిపోయింది.

పూల చెట్టింకా, తొలి మొగ్గ తొడగనే లేదు, తోట మాలీ ఎక్కడికో శాశ్వతంగా వెళ్ళిపోయాడు. ఒక్కసారి...ఒక్కసారిగా తాను వడగాడ్పులాంటి దుఃఖానికీ, అంతులేని కష్టానికీ 'ఎక్స్పోజ'య్యాడు.

ఊపిరి ఆపేసి. చూపు నిలిపేసి, చైతన్య విహీనమయిన అమ్మని కడసారి యాత్రకి సాగనంపటానికి కూడా అశక్తుడయేడు తాను. ఆ చీకటిలో చిరుదీపమయి తోచాడు ప్రకాశం. ఆక్షణాన వాడే లేక పోతే ఏమయేదో తనస్థితి? ఎక్కణ్నించి తీసుకొచ్చాడో, తెచ్చి జేబులో పెట్టి...''రాజూ! ఈడబ్బంతా నీకూ నాకూ, చివరిదాకా అమ్మకీ అసహ్యమే... కాని నిజం ఏవిటంటే, మనం మన బీదరికాన్ని అసహ్యించుకోలేక డబ్బుని అసహ్యించుకుంటాం. ఎక్కణ్నించి తీసుకొచ్చానని మాత్రంఅడక్కు.. అమ్మకోసం మనం పెట్టే చివరి ఖర్చుకి ... చివరి ఖర్చుకి. .'' అన్నాడు ప్రకాశం.

అన్నీ అవగా మిగిలింది...పది పైసలు...

మవ్వు పగతో రగులుతూ వుండు.

నిరాశతో క్షణానికోసారి, మానసికంగా చస్తూ వుండు, ఆశల ఇంద్ర ధనుస్సులను సృష్టించి, వాటితో కోర్కెల నక్షత్రాలని ఒక్కొటొక్కటిగా, నేలరాలుస్తూ వుండు. చివరికి నిన్ను నేలమీదికి, నిజం కత్తి దారు మీదకి లాక్కొచ్చి నిలబెట్టేది–ఆకలి !

ఆకలేస్తే ఉన్న పది పైసలూ పట్టుకుని టీకొట్టుకి వెళ్లేడు నాచుబుడగలాగ నించొని వున్నదా పాక కుళ్లు కాలువప్రక్క. టీ చెయ్యమని చెప్పి కర్రబెంచీ మీద కూచున్నాడు ఆ బెంచీ నిండా మరకలు, మచ్చలు, పొరలు పొరలుగా మురికి . దాన్నిచూస్తే తనకెందుకో గాని మళ్లీ తన బతుకే జ్ఞాపకం వచ్చింది... తను...అమ్మ . ప్రకాశం . మావయ్య . హఠాత్తుగా అప్పుడు జ్ఞాపకం వచ్చింది మావయ్యకు ఉత్తరమే రాయలేదు...రాయలేదు...ఉన్న పది పైసలూ పెట్టి 'టీ' తాగేస్తే ఎలాగ? తీసుకొచ్చిన టీ ఒద్దనేసి లేచి బైటకి వచ్చేసాడు.

తనకి జ్ఞాపకం వచ్చిన తరువాత మొత్తం మీద ఏ మూడు నాలుగు సార్లో ఇక్కడికొచ్చి, చూసి వెళ్ళేడు మామయ్య ... ఇసుక దిబ్బల అడుగున ఏ మైలులోతునో, చక్కని తీపినీటి బుగ్గ అణిగి పడున్నట్టు, దరిద్రం మాటున బంధుత్వాలూ, అభిమానాలు కప్పబడి పోతాయి...

అమ్మాయిల నవ్వులతో మళ్ళీ యదార్థంలోకి వచ్చేడు రాజేశ్వరరావు ...

''పదవే... నీకోసం జంక్షన్లో బీటేసిన అబ్బాయిలు బెంగపెట్టుకు పోతారు......'' నీలిచీర అమ్మాయి అంటోంది ... మళ్ళీ నవ్వులు, అసహ్యంగా...సిగ్గు లేకుండా...వాళ్ళు వెళ్ళిపోతూ రాజేశ్వరావుకేసి ములకనగా చూసి

వెళ్ళిపోయారు...

వాళ్ళు మెట్లుదిగి పోయేవరకూ అలాగే వున్నాడు రాజేశ్వరరావు తరువాత తేలికగా ఊపిరొదిలి జేబులో చెయ్యిపెట్టి చూసుకున్నాడు... పదిపైసల బిళ్ళ జేబులోనే వుంది... నెమ్మదిగా కదిలి కిటికీదగ్గర కెళ్ళి నించున్నాడు.

కిటికీ వెనకాల కౌంటర్ దగ్గర కూచున్నతను వెనక్కి వాలి మరీ వెళ్ళిపోతున్న అమ్మాయిల కేసి చూస్తున్నాడు.

''సార్''పిలిచాడు నెమ్మదిగా రాజేశ్వరరావు.

కౌంటర్ దగ్గిర గుమాస్తా చూపన్నా మరల్చలేదు.

రెండు క్షణాలాగి మళ్ళీ పిలిచాడు''సార్''

''ఊ...'' కౌంటర్ దగ్గిరతను ఖాళీగా చూసాడు రాజేశ్వరరావు వేపు. అతని కళ్ళలో కూలిపోతున్న రంగుల మేడలు అప్పుడే చిగురు పెట్టిన మొక్కలు• అంతలోనే వాడిపోతున్న చిత్రాలు... సుందరమైన సంగీతం కలిగించిన అనుభూతులూ, భ్రమలు, ఒక్కొక్కటే మాయమవుతున్న దృశ్యాలు... కొన్ని క్షణాలు పట్టిందతగాడికి మళ్ళీ వాస్తవంలోకి రావడానికి...

ప ది పై స లు

''ఏవండీ?'' విసుగ్గా కసిరినట్టడిగాడు...

''కార్డు కావాలండీ'' బెరుగ్గా అడిగాడు రాజేశ్వరరావు.

''కార్డుకావలిస్తే డబ్బులివ్వండీ'' అతనికి రాజేశ్వరరావుమీద కోపంగా వున్నట్టుంది.

రాజేశ్వర్రావు జేబులోనుంచి పదిపైసలు తీసి, కిటికీలోనుంచి అందించాడు. ''పోస్టు కార్డు కావాలండీ...''

''పోస్టు కార్డా... ఇదేవిటి? పదిపైసలిచ్చారు...మరో అయిదు పైసలివ్వండి...'' అతను మొహం విసుగ్గా పెట్టాడు...

''ఎందుకండీ?''అయోమయంగాఅడిగాడు రాజేశ్వర్రావు.

''కార్డు పదిహేను పైసలండీ బాబూ. ఖరీదులు పెరిగినాయి కదా ... కొంపదీసి మీదాకా రానేలేదిమిటి భోగట్టా...''

''ఔనవును...మర్చే పోయాను...తెలుస్తె లసు •తెలిసే మర్చిపోయాను...''గొణుక్కున్నాడు

ఖరీదులు పెరిగినయ్

కనిపించని గొడ్డలి నెత్తిమీద విసురుగా పడింది,

అ చప్పుడూ వినబడదు...,

అచెక్కలూ కనబడవు ...

అనెత్తురూ కనిపించదు...

ఖరీదులు పెరిగినయి ... పెరిగినయి... గొణుక్కున్నాడు

''మరో అయిదు పైసలివ్వండి...లేకపోతే మీ పది పైసలూ మీరు తీసుకోండి...'' కౌంటర్దగ్గిరతను అన్నాడు

కిటికీలోనుంచి పది పైసలూ తీసుకున్నాడు రాజేశ్వర్రావు.

''ఎక్కడిదీ.. మరోఐదు పైసలూ?''

చెయ్యి విప్పి పది పైసలకేసి చూసాడు...

విలువచచ్చి, పదిపైసలు బిళ్ల శవంలాగ చేతికి తగులుతోంది చల్లగా ..ఈ పది పైసల కోసమేనా ఇందాకట్లామెట్లదగ్గిర ముసలమ్మ కాళ్ళా వేళ్ళా పడింది

పది పైసలకేసి చూస్తూనే వెను దిరిగాడు రాజేశ్వర్రావు. విలువ చచ్చింది...మనిషికా, పది పైసలకా? దేనికి.. అమ్మా ..మావయ్యకి నీ భోగట్టా రాయడానిక్కూడా ఈక్షణాన్న నేను చాతకాని వాణ్ణయానమ్మా ..ఒళ్లు ఝుళ్లుమంది రాజేశ్వర్రావుకి ..

చేతిలోని పది పైసల బిళ్లజారిపడి దొర్లుకుంటూ మెట్ల మీద నుంచి కింద ఇసుకలో పడింది

మెట్లదగ్గిరకూచున్న ముసలమ్మ ఆత్రంగా చేయిచాచి ఆ పది పైసలూ పదిలంగా గుప్పిట్లో దాచుకుంది

అయ్యయ్యో...పది . పది పైసలు...టీ తాగొచ్చు మరో అయిదు పైసలు ఎక్కడో సంపాదించి మావయ్యకు ఉత్తరం రాయొచ్చు ... అయ్యయ్యో పడిపోయింది ... ముసల్ది కాసుక్కూచున్నట్లు తీసేసి దాచేసుకొంది ...

గబగబా మెట్లు దిగాడు రాజేశ్వర్రావు.

''నా పది పైసలిలాగ ఇచ్చీ ... '' ఎలాగ అడిగాడో తనకే తెలీదు

ముసలమ్మ తలెత్తి రాజేశ్వర్రావు కేసి చూసింది

తెల్లబడ్డ తల . జీవితాన్ని చూసి జడుసుకూని, తనలోకి తానే ముడుచుకు పోగా ముడతలు పడ్డ వొళ్లు ..చెమ్మతో, దిగులుతో బరువుగా, నీరసంగా వున్న కళ్లు ... ఆ మొహంలోంచి మరో మొహం తనకేసి చూసినట్టయి ...

మరోమాట మాటడలేక తలొంచుకుని ముందుకు నడిచాడు రాజేశ్వర్రావు.

మీ ప్రత్తి దిగుబడిని 20% దాకా అధికం చేసుకోండి
మొక్కల హార్మోన్ ఎసిమోన్ వాడండి



అంటే మీకు ఎక్కువ కాయలు లభిస్తాయన్న మాట ప్రత్తి యేకుల పరిమాణం కూడా బాగా పెరుగుతుంది ఫలితంగా మీరు అధిక దిగుబడిని సాధిస్తారు

ఎసిమోన్ అంటే ఏమిటి ?

ఎసిమోన్ సహజంగా మొక్కల పెరుగుదల రేటును, స్వభావాన్ని అదుపులో ఉంచే సహాయక పదార్థాలవంటి పదార్థాలుగల సింథెటిక్ మిశ్రమము దీనిని ఒకసారి మొక్కలపై చల్లితే మొక్కలు భూమిలో నుండి పోషక పదార్థాలను అత్యధికంగా గ్రహించేటట్లు చేస్తుంది

మీరు అనుకుంటున్న దానికంటె ఆదా అయినది

ఎకరానికి ఒకే ఒక ఎసిమోన్ సీసా చాలు ఇది కీటక నాశనులు, ఎరువులకు అనుగుణ్యమైనదే గనుక శ్రమ, ఖర్చు కూడా బాగా ఆదా అవుతుంది

ఎసిమోన్‌ను పొగాకు, మిరప, మామిడి, అనాస, ఆపిల్, పియర్స్, బంగాళాదుంప, గులాబి, రబ్బరు, గోధుమ, వరి, జొన్న, చెరకు మరియు ఎన్నో ఇతర పైర్లపై కూడా వాడవచ్చును

మీ ప్రత్తి పైరుపై ఎసిమోన్ చల్లి, జరిగే మార్పును మీ అంతట మీరే చూడండి సామాన్యంగా రెండు, మూడు పూవులు వేసే కొమ్మపై 5 లేక అంతకన్న ఎక్కువ పూవులు పూయడం జరుగుతుంది—పూవులు రాలి పోవడం కూడా చాలా వరకు తగ్గిపోతుంది.

దేవిదయాల్ ఎగ్రో కెమికల్స్

దేవిదయాల్ (సేల్స్) ప్రైవేట్ లిమిటెడ్ వారి విభాగము
గుప్తా మిల్స్ ఎస్టేట్, రే రోడ్, బొంబాయి-400 010

తెగుళ్ళ వినాశనులు లభించే అన్ని షాపులలోనూ సులభంగా దొరుకుతుంది.

ప్రాంతీయ కార్యాలయం మె దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., క్వమార్ మాన్షన్, 6—9—164, చాపల్ రోడ్, మాంగాడస్ట్ వర్కిసడుకు, హైదరాబాద్—500001.
బ్రాంచి కార్యాలయం మె దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., 27—10—32, అల్లా రత్నయ్య వీధి, గవర్నరుపేట, విజయవాడ—520002
డీలర్లు : 1 శ్రీ వసాలక్ష్మి ఆగ్రో సర్వీసెస్, (ఎ) కాకుమాను (వయా) పెదనందిపాడు, గుంటూరుజిల్లా పోస్ట్ 25, (బి) 26—1—90, వాల్టేక్స్ రోడ్, గుంటూరు • 2 జయా ఆగ్రో కెమికల్స్, మెయిన్‌రోడ్, కాకినాడ • 3 అనంతలక్ష్మి ఏజన్సీస్, ప్రకాశం మున్సిపల్ మార్కెటు సమీపంలో, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి • 4 జి కొండారెడ్డి & కో, మహబూబ్‌నగర్ • 5 బిగిని లక్ష్మయ్య & సన్స్, నల్గొండ • 6. కిరణ్ & కో, గాంధి రోడ్, కరీంనగర్ • 7 పార్థసారథి & కో, బషీర్‌బాగ్, హైదరాబాద్ • 8 ఉమ్మశ్రీ ఆగ్రో ఏజన్సీస్, ఖమ్మం

రంగుమార్చిన బొమ్మ

పాలకోడేటి సత్యనారాయణరావు

చిరంజీవి కనబడ్డాడు నాకు. ఈమధ్య చిరంజీవిని చూస్తేంటే నాకు ఒళ్లంతా మండిపోతోంది. దానికి కారణం - బహుశా నాతో ఆ విషయంలో పందెం కట్టడమే అనుకొంటాను !

ఔను, ఆ విషయమే — చిరంజీవి ముఖం బల్బులా వెలిగిపోతోంది. ఒకసారి ముఖం మాడ్చుకొన్నాను ఆ తర్వాత మనసులో భావాలు పైకి కనబడనీయకుండా నెమ్మదిగా పెదవుల మీదకు చిన్నని చిరునవ్వు బలవంతంగా తెచ్చుకొన్నాను తెచ్చుకొని, అన్నాను — "హలో !"

"గెలిచాను బాబ్జీ — నీ పదిరూపాయలూ ఊష్ కాకీ !" అన్నాడు చిరంజీవి గర్వంగా

నాకు అంతా అర్థమయింది — చిరంజీవి ఎంతకైనా సమర్థుడు. వీడు గెలిచి వుండగలడు, ఆ విషయంలో సందేహం లేదు. అయినా మళ్లీ అడిగాను — కల్యాణి ఒప్పుకొందా ?"

నవ్వాడు చిరంజీవి. ఆ నవ్వులో విషంతో బాటుగా గర్వమూ వుంది.

"కల్యాణే కాదు, కల్యాణి బాబుకూడా ఒప్పుకొంటాడు — నేను ఆరోజే చెప్పాను..."

నిజమే, చిరంజీవి ఆరోజే చెప్పాడు — కానీ ఆ చెప్పటంలో తేడా వుంది. ఆరోజు 'యిలా జరగొచ్చురా !' అనేది ఉంటే, ఈ రోజున 'అలాగే జరిగింది చూశావా ?' అన్న గర్వం వుంది.

ఇంకేమీ మాట్లాడక పదిరూపాయల నోటు— ఇష్టం లేకపోయినాసరే, — తీసి చిరంజీవికి అందించాను.

* * *

"ఏమిటోనండీ, మన జీవితం మన చేతుల్లోనే ఉందని అనుకొంటాంగానీ అదంతా నాన్సెన్స్ !" కల్యాణి అంది ఆవేశంగా.

నాకు నవ్వొచ్చింది —"ఇంతకీ ఏం జరిగింది?"

"ఏముందీ, మామూలే !" అంది కల్యాణి మామూలుగా.

కల్యాణికి కష్టమొచ్చేటంతగా ఏమీ జరిగి ఉండదు ! - కల్యాణి నాకు దాదాపుగా అయిదారేళ్లుగా తెలుసు. కల్యాణితో నాకు పరిచయం తమాషాగా అయింది. ఆ రోజున నా నాటకం రిహార్సలు వేస్తున్నారు చిరంజీవి వాళ్లు చిరంజీవి నన్ను నాటకం రిహార్సల్‌కు రమ్మని కోరాడు. ఏదో నాటకాలు రాసేయటమేగానీ నేను సాధారణంగా నాటకం రిహార్సల్‌కు వెళ్లను — కానీ ఆ రోజు చిరంజీవి నాటకంలో కొన్ని మార్పులు చేయాలి, రమ్మంటే తప్పనిసరిగా వెళ్లాను. ఆ రోజున పరిచయం అయింది నాకు కల్యాణి

ఇంతకీ నా నాటకంలో కథానాయిక పాత్ర కల్యాణిది కాదు.

కథానాయిక పాత్రధారిణి చెల్లెలు కల్యాణి — "నీరజక్క నాటకంలో వేషం వేస్తోందండీ, అక్కకు తోడుగా..."

నాకు అర్థమయిపోయింది — అక్కకు తోడుగా చెల్లెల్ని పంపించారు ! నవ్వుకొన్నాను నేను.

నాటకం ఒక పక్కన రిహార్సలు జరుగుతూనే ఉంది. అక్కడ అందరూ నాటకం రిహార్సల్‌లో ఉంటే, నేనూ కల్యాణీ ఇద్దరమే ఖాళీగా ఉన్నాము. ఖాళీగా ఉండి ఏం చేయ లో తెలీలేదు గనుక నెమ్మదిగా మాటల్లో దింపాను కల్యాణిని.

కల్యాణి ఇంకా చదువుకొంటోందిట ! — ఇంకా చదివితీరుతుందిట !

నేను నవ్వుతూ అడిగాను — "చదివాక ఏం చేస్తారు ?"

"ఇంకా చదవాల్సి ఉందండీ బోల్డు — ..."

"అదే, ఆ ఇంకా ఏదో చదివాక...?"

"చదివి... చదివి..." కల్యాణికి ఏమీ తోచలేదు గాబోలు — "అలా చదువుతూనే ఉంటాను !" అంది.

"అలా చదివి ... చదివి ... పిల్లల కోడిగా మారిపోవటమేగా మీ లక్ష్యం ?" అన్నాను నేను.

కల్యాణి మొదట నవ్వేసింది — తర్వాత నెమ్మ



దిగా అంది — "బహుశా నేను పెళ్లి చేసుకోను!"

"అదేం ?"

"నాకు పెద్దదాన్నవాలని వుంది !"

'పెద్దవారయాక పెళ్లి !"

"అలాకాదు. నా ఊహ ఏమిటంటే నేను చాలా గొప్పదాన్ని కావాలి !"

"అంటే మీ అక్కయ్యగారిలాగా గొప్ప నటి కావాలనా ?" అనడిగాను.

కల్యాణి నవ్వింది—"మా అక్కయ్య గొప్ప నటే, కాదనను ! మా అక్కయ్య స్టేజీ మీద కనబడితే చాలు ఎగబడి చూసేవాళ్లున్నారు. నా కదీ తెలుసు! కానీ మా అక్కయ్య జీవితం నాకు మార్గదర్శకం కాదు !"

"ఏం ?" అనడిగాను నేను.

"ఎందుకంటే, నాకు మా అక్కయ్య అంటే గొప్పదని తెలుసు. కానీ ఆ జీవితమే నాకు నచ్చనిది !"

"అంటే .?"

"అంటేనా ? — ఆ నాటకాలే నాకు నచ్చనివి!"

"అదేమిటండి -- మీ అక్కయ్యగారు కళా సేవ చేస్తోంటే... !"

"కళా సేవా, నా బొందా ? నాటకాలలో కళేమిటండీ బాబూ ! కళా అది ? ఉహూ, కాదు బురద ! ఆ కళా బురదలో ఇరుక్కుంటే ఊబిలో దిగిపోయినట్లే ! —"

నాకు ఆశ్చర్యం కలిగింది — అడిగేశాను — "అదేమిటండీ, అంత దారుణంగా మాట్లాడు తున్నారు ?"

"దారుణం ఏముంది ఇందులో ? — అదిగో అలా చూడండి, ఆ రిహార్సల్స్ ! — వాళ్లు నటిస్తున్నారో లేదో నాకు అనుమానమే — 'నువ్వు నా ప్రాణం రాణీ !' 'నువ్వు లేని నా జీవితం వృధా !' 'నీకోసం ఏం చేయమంటావ్ నన్ను !' 'రాణీ, నిన్ను నా హృదయానికి హత్తుకొని ఏదో చేయాలని వుంటుంది ! —' ఏం చేయాలని వుంటుంది, వాడి ముఖం ! — వెధవ డైలాగులూ వాడూనూ !"

"ఆ డైలాగులన్నీ రాసింది నేనే !"

"డైలాగు రాసిందానికి అనను నేను ! ఎటొచ్చీ ఆ నటన ! కంపరం పుడుతోంది బాబూ, వీళ్లను చూస్తోంటే — వాళ్లూ, వాళ్ల చూపులూ అన్నీ అక్కయ్యమీదనే, ఇంకా నాటక మేమిటి నా బొందా! ముఖానికి కాదండీ రంగులు, మనసుకు రంగులు !"

క్షణం ఆగి అడిగాను — "మీ కింత ఎలర్జీగా ఉంటే మరి నాటకం రిహార్సల్స్‌కు వచ్చారేం ? —"

"ఏం చేయను, ఖర్మ ! మన జీవితం మన చేతుల్లోనే ఉందనుకొంటాంగానీ, అంతా నాన్సెన్స్ ! అక్కయ్యకు తోడుగా ఇటు రావాల్సి వచ్చింది నేను ! ఇంతకన్నా ఏముంది జీవితం — అక్కయ్యకు కాపలాగా..."

నాకు ఆశ్చర్యం కలిగింది — కల్యాణి ఎంత సిన్సియర్‌గా మాట్లాడుతోంది ! మనసులోది ఇంత స్పష్టంగాచెబుతోంటే నాకెందుకో భయంగాఉంది.

ఆడది మనసు విప్పి చెబుతోంటే, భయం కరంగా ఉంటుంది కాబోలు !

— ఈ సంగతే ఇంటికి వచ్చాక చిరంజీవితో చెప్పాను. చిరంజీవి నవ్వాడు.

"ఆ కల్యాణి అలా అంటుందేగానీ ఉట్టి దొంగరా !" అన్నాడు చిరంజీవి.

"అంటే ?"

"అంటే, అవకాశం ఇవ్వాలేగానీ కల్యాణి నటించదనా నీ ఊహ ?—"

"ఛీ, ఆ అమ్మాయికి నాటకాలంటే ఎంత అసహ్యమో నీకు తెలీదు !"

"ఏడిశావ్ — ఆ అమ్మాయిచేత నేనే వేయిస్తా చూడు ఆ అమ్మాయిచేత నాటకం —"

"నీవల్ల కాదు —"

"పందెం, పది రూపాయలు" అన్నాడు చిరంజీవి. కల్యాణిమీాద నమ్మకంతో పందెం ఒప్పుకొన్నాను నేను.

* * *

చిరంజీవి, 'కల్యాణి ఒప్పుకొంద'న్న సంగతి చెప్పేసరికి నాకు మతిపోయింది. రూం లోంచి బయటకు నడిచాను నడుస్తోంటే కల్యాణి కనబడింది నవ్వుతూ— 'అమ్మయ్య ! బతికించారు !"

"ఏం జరిగింది ?" అన్నాను కొంచెం కఠినంగా.

నవ్వింది - "ఇంకా ఎగతాళి. చిరంజీవి వుంగి ఇరవై రెండునగవీంద్రభారతిలో నాటకంవుంది.."


"నాటకమా ? -- "మీరు నటిస్తారో.. ?"

"ఔనండీ -- నాటకమే ఏం చేయను చెప్పండి ? తెలుగు నాటకరంగం నన్ను రెండు చేతులా ఆహ్వానిస్తోంటే ఏం చేయను ? అందీ, ఏదో నాకు తోచిన సేవ నేనూ ఈ కళామతల్లికి చేద్దామని..."

నాకు నవ్వొచ్చింది — "నాటకరంగం అంటే బురద అని..."

"అన్నాననుకోండి. అదంతా చిన్నతనం ! తెలిసీ తెలియక ఏదో అన్నాను. — అయినా మీరు తప్పకుండా రావాలి నా నాటకానికి ! ఇదిగో మీకు ఆహ్వానం—" అంటూ అందించింది కల్యాణి.

అందుకొని కవరు విప్పాను. ఆహ్వానం మీాద



రంగు రంగుల్లో కల్యాణి బొమ్మ వుంది — నాకు నవ్వొచ్చింది - కల్యాణి రంగు మార్చింది ! ఇంత క్రితం కల్యాణి బొమ్మ తెల్లగా, స్పష్టంగా, నిర్మలంగా వుండేది—ఇన్నిరంగులు పూసుకొందన్న సంగతి నాకు ఇప్పుడే తెలిసింది. నేను ఆశ్చర్యపోయాను !

* * *

ఒకటి, రెండు సంవత్సరాల తర్వాత..

రోడ్డు పక్కన వాల్‌పోస్టర్ మీాద ఏదో చిత్రం గురించి ప్రకటన వుంది. యధాలాపంగా చూసిన నేను ఆశ్చర్యపోయాను — కల్యాణి ! — చిత్రరంగంలో... !

అక్క ముఖం మీద రంగులు పూసుకొంది.

కల్యాణి మనసుకు కూడ రంగులు పూసుకొందన్న సంగతి నాకు, ఇదివరకే తెలుసు—అందుకే నేనేం ఆశ్చర్యపోలేదు. పైగా —

'బహుశా కల్యాణిని చిత్ర రంగం రెండు చేతులా రమ్మని ఆహ్వానించి ఉంటుంది. ఏం చేస్తుంది పాపం ! ఏదో తనకు తోచిన సేవ ఆ కళామతల్లికి చేద్దామని...' అనికూడా అనుకొన్నాను.

* పంజాబీ చోళే *

కావలసిన వస్తువులు : శనగలు, బఠాణీలు పావు కిలో, ఉల్లిపాయలు 2, కొత్తిమీర 1 కట్ట, పొదినా ఆకులు కొన్ని, పచ్చి మిర్చి 6, బంగాళా దుంపలు 2, టొమాటో పండు 1, చింతపండు గుజ్జు, ఉప్పు, నూనె, పోపు సామాన్లు తగినన్ని.

తయారుచేయు విధానము : చోళే చేసుకొనే రోజు ముందు రాత్రి శనగలు, బఠాణీలు నీళ్లలో నానవేసి ఉంచుకోవాలి. మరునాడు నానిన బఠానీలు, శనగలు బాగా కడిగి కొంచెం నీరుపోసి ఉడికించాలి. అవి ఉడికేలోపున ఉల్లిపాయలు, కొద్దిగా కొత్తిమీర, పొదినా, పచ్చి మిర్చి యివన్నీ మెత్తగా నూరి ఈ ముద్దను ఒక పళ్లెంలో పెట్టుకోవాలి బంగాళా దుంపలు చెక్కుతీసి సన్నగా తరిగి యివికూడా వుడికించాలి. కొన్ని పచ్చిమిర్చి ముక్కలు, తరిగిన కొత్తిమీర, బంగాళాదుంప ముక్కలు, టొమాటో ముక్కలు ఒక పళ్లెంలో ఇవన్నీ పెట్టుకోవాలి. ఇవన్నీ చేసుకొనేసరికి బఠాణీలు, శనగలు ఉడికి ఉంటాయి. ఇవి నీళ్లలోనుంచి తీసి, బాణలిలో కొంచెం నూనె వేసి పోపు సామాన్లు మినపపప్పు,శనగపప్పు,ఆవాలు, ఎండు మిర్చి ఒక కాయ తుంచివేసి యివి వేగాక నూరి ఉంచిన మసాలా ముద్ద వేసి గరిటెతో కలిపి బఠానీలు, శనగలు వేసి, ఉప్పు, చింతపండు గుజ్జు వేసి, కలిపి మూత పెట్టాలి. బాగా ఉడికి దగ్గర పడ్డాక, ఒక స్టీలు పళ్లెంలోకి తీసుకొని అన్ని వేపులా సరిసమానంగా పళ్లెంలో సర్ది, దానిపై ముందు రెడీగా ఉంచుకొన్న టొమాటో ముక్కలు, సన్నని కొత్తిమీర, బంగాళాదుంప ముక్కలు, పచ్చి మిర్చి యివన్నీ వేసి అలంకరించాలి. చూడటానికి ఎంతో అందంగా, తినటానికి రుచిగా ఉంటుంది. రొట్టెలు, పరోటాలు, చపాతీలు వీటిలో కూడ "పంజాబీ చోళే" ఉపయోగించుకోవచ్చును. దీనినే కొందరు "రగడా" అంటారు.

— కొచ్చర్లకోట పల్లిశ్రీ.

పుత్తడి బొమ్మ

సీరియల్

రామవరపు వేణుగోపాలరావు

జరిగిన కథ 6 : సరస్వతమ్మ వ్యసన పరుడైన భర్త క్షయవ్యాధితో మరణించటంతో ఒంటరి దవుతుంది. కులం కానివాడిని పెళ్లి చేసుకున్న కూతురు జానకిని వెళ్లగొడుతుంది. 'లా' చదువుతున్న రవి, పెళ్లి చూపులకు పోవ నిరాకరించగా బాధపడ్తుంది కంబారి పుల్లిగాణ్ని దారుణంగా హింసిస్తున్న గవరయ్య బుగతని ఎదిరించి పుల్లిగాడ్ని విడిపిస్తాడు ధర్మయ్య. తల్లి వద్దంటున్నా అక్క జానకిని చూడటానికి వచ్చిన రవి తనకు రజనిని పెళ్లి చేసుకోవటం ఇష్టమేనని తెలియచేస్తాడు. ధర్మయ్యపై పగబడ్తాడు గవరయ్య బుగత. బియ్యం బాగు చేయడానికని గవరయ్య బుగత ఇంటికి వస్తుంది చుక్క.

(గత సంచిక తరువాయి)

చింపిరిగా వున్నా నూనె రాసి సంస్కరిస్తే పెను తాచుపాములా మారగల దాని తలకట్టునీ, జిడ్డుగా వున్నప్పటికీ సరైన దినుసులు పడే పక్షంలో పూర్ణచంద్రబింబంలా తయారవగల దాని ముద్దుల మొహాన్నీ, ఎత్తైత్తు గుండెల్ని దాచలేక చిన్నబోయే చింకి కోకకి బదులు ఖరీదైన కంపెనీ మినీ చీరనీ, కంపెనీ బాడీనీ, సర్దుబాటు చేస్తే ఘనజఘనంతో ఎర్తించే సినీ తారగా మారగల దాని దేహ సౌష్టవాన్నీ, రవిక ముక్కకి దిక్కులేకపోయినా ఎండ తాకిడికి ఎదుర్కొని కాస్త నలుపుదేలినా సౌందర్య శిలల్లా భాసించదగ్గ దాని నునుపైన జబ్బల్నీ, పరీక్షగా కళ్లు చికిలిస్తూ చూసేడు. చూసేక, చుక్కమ్మ తను పీకలమొయ్యా మునిగిన దరిద్రపు చెరువులోని దొంగవూబులు దెయ్యాల్లాంటివని తెలుసుకునే వుండివుంటుందని గవరయ్య అప్పుడే నిర్ణయించేసుకున్నాడు. దాని మొహంలోని దిగులునీ, భయాన్నీ — ఆకలిగా, దరిద్రంగా అతను అర్థం చేసుకున్నాడు. బుగత కళ్లలోని వేడిని భరించలేక చుక్కమ్మ మొహం కిందికి దించుకుంది. గవరయ్య బుగత స్థానంలో మరెవరేనా వుండి అలా చూస్తే— "ఏటా ఎర్రి సూపులూ ? ఒళ్లు తిమ్మిరిగున్నాదేటి ? డొక్క సీర్సి డోలు కట్టేసీస్తాను జేగర్త !" అనేదే ..

"నీ పేరేటె ?" అన్నాడు అప్పటివరకూ తెరుచుకునున్న నోట్లో చుట్ట బిగించి

"సుక్క."

'సుక్క మా సక్కగా వుందే పేరూ . మణిసి కూడా సెందమామకన్నా సక్కని సుక్కనాగుంది !' అనుకున్నాడు బుగత

"సక్కదనాల సుక్కలాంటి బిడ్డని కనుకొని కూడా, కోకలికీ గెంజినీళ్లకీ కరువోసిపోతన్నాడేటే మీ అయ్య ? శ. శ రావులుగాడింత సన్నాసెద వనుకోలేదు నాను బుగతని గదా నీనూ... 'మా యమ్మి ఇంత సక్కటి గుంట... అని నా సెవిలో సిన్న కవురు సెప్తే సేన .. ఈ పాటికి మీ పెరట్లో బంగారం రేకులు పండించీసివోడీకదే మీ అయ్యా!"

'సింకి గుడ్డలు సుట్టుకునీవోల్లం... మా కెందుకు బావూ, బంగారం రేకులూ. . అయి మీరే పండించుకోరాదా ?"

— అని అది తీసిన దెబ్బకి వెల్లకిల పడబోయి తమాయించుకున్నాడు బుగత. ఓ చెయ్యి నడుం మీద విలాసంగా వేసి — "నీకు సెలాకైన వూసులాడ్డం కూడా బాగా వొచ్చే !" అని ప్రశంసించేడు

"బియ్యం బాగుసెయ్‌నానికి వున్నాయన్సెప్పి నన్ను మీ ఇంటికాడి కెల్లమన్నాడు మా అయ్య. బుగతమ్మని బేగి పిల్సి బావూ!.. మల్లా మా గుడిసి కాడి కెల్లి మద్దేన్నపేలికి దప్పిక కాసుకోవాల !" అంటూ నిర్మోహమాటంగా కార్యరంగంలోకి దిగింది చుక్కమ్మ.

వెనక్కి తిరిగి ఇంట్లోకి ఓసారి చూసేడు బుగత. వెంటనే తల తిప్పి నవ్వుతూ చుక్కమ్మని చూసేడు... ఏదో జరగకూడనిది జరిగినట్టు నాలుక కరిచేసుకుని...

"అన్నన్నా .. మీ బుగతమ్మిప్పుడు సేనా పెద్ద పనిలో పీకలమొయ్యా మునిగిపోయున్నాదే — సుక్కా ! మరేం నేదు పెరటి బాయి దగ్గర తాన మాడ్తున్నాది. ఆ తానమాడ్డం ఎప్పుడు తెవుల్తాదో ఏటో ఆ సీరాముసెందుర్డికే తెలియాల !" అన్నాడు.

అంతలోనే రసవత్తరమైన విషయమేదో తట్టినట్టు ఉత్సాహంగా ఒక అడుగు ముందుకి వేసేడు. చెవిలో రహస్యం చెప్తున్నంత మెల్లిగా — "మీ బుగతమ్మ నీళ్లోసుకుంటానికి కూకుంటే అది తెల్లారీసరికి, మనకేటొద్దో సెప్పేదే సుక్కా ? మనకి సీకటడి రేత్తిరైపోయి మల్లీ తెల్లారీయేల అయిపోతాది ... అంతసేపు ఏట్సేస్తాదని అడగనానికి బయ్యింపడకు ... ఏట్సేస్తాదో సెప్పేదీ ?" అని తమాషాగా నవ్వేడు నవ్వి, మల్లీ ప్రారంభించేడు.

"దానికాడ గందం వాసనొచ్చే సబ్బుబిల్లుంటుందిలే. దాంతో ఒకటే తోవుద్ది. తోవినసోటే తోవి, పామినసోటే పామి, సగం సబ్బుబిల్ల అరగదీస్తాది. ఎదవ్వొల్లుని ఎంత తోవితే ఏటొద్ది ? దానికో సొంపున్నాదా ? దానివొల్ల మొగుడికి ఏదేని సుకవున్నాదా ? ఏట్నేదు ! అదసలు ఒళ్లేటి ? కాదు. నల్ల నాపరాయి. మీ బుగతమ్మని సూసేకావాల ఎనకటికి ఏమన్నగారో బీమన్నగారో ఓ పజ్జెం రాస్సేరు. 'నల్లతోలు తెచ్చి ఎన్నాలు వుతికినా నలుపు నలుపేకాని తెలుపుకాదు'— అనన్నాడు. మానుబావుడు. ఏమంటావ్ ?" అని, తనన్న చివరి మాటలో 'అంతేగదూ !' అన్న అర్థం కూడా వచ్చేట్టు, తలూపుతూ చుక్కని అడిగేడు బుగత.

తన భార్యామణి శరీర రహస్యాలు చెప్పడంలో బుగత ఆంతర్యం ఏమిటో చుక్కమ్మ చప్పున గ్రహించింది. అతని వాడి చూపులు — ఎండ తగలడం వల్ల చామనచాయగా మారిన తన శరీరాన్ని కాక — చిరుగులదే చీర అయినప్పటికీ, అది కప్పిన తెల్లని ఒంటిని — చూడ్డానికి తహతహలాడుత్నా యని, చుక్కమ్మ బోధపరుచుకుంది. "సిన్నమ్మగో రేట్సేత్తన్నారు, బావూ ?" మాట మారుస్తూ అంది

ముందు తత్తరపడినా, మహా ప్రయత్నంమీద దాన్ని అణిచేసుకున్నాడు బుగత... "సిన్నమ్మ ఊసు మరింక అడక్కే. అది మంచవెక్కి మూడు మాసాలయింది. ఎక్కితె దిగనేదు. దిగితె మలెక్కనేదు. ఎంత డబ్బు యిరజిమ్మినా, ఎన్ని మందులు వోడినా, దానొల్లు బాగుకాకుండ వుంటంది !" అని దీర్ఘంగా ఓ నిట్టూర్పు విడిచేడు.

'ఏవి ఏసం ఏత్తున్నావురా బుగతా ! నీ ముండమోపిన అమ్మికి మూడో నెల ఎప్పుడో నిండినాదని నా నెరగనా ? ఎర్రి కబుర్లు సెప్పక ఒల్లకొల్లకో.' అని చుక్కమ్మ మనసు దానిలో మనసుతో గర్జించింది... నెమ్మది నెమ్మదిగా ఎక్కడలేని ధైర్యం వచ్చేస్తున్నాది దానికి.

"నివ్వు బియ్యం బాగుసెయ్‌నానికి ఆ యమ్మ యెందుకు, ఈ అమ్మో ఎందుగ్గానీ, నాతో రాయే... కొట్టు గది సూపిత్తాను. దాన్నిం బత్తాలూ, బియ్యం అన్నీ అక్కడే గదుంతాయి. నాను పాత బియ్యపన్నం వొండితేగానీ తిన్నెనే... అందికే పాత బియ్యం మూడు పందుంలు దంపించీసినాను. నీ కీలున్నప్పుడల్లా ఎళిపోయొచ్చీసి అయి బాగ్సేసీ. నీ యిట్టం వొచ్చినట్టు తాపీగా సెయ్యి. అయినన్నే అయితే సేన్నే. బేగి సేసెయ్యాలని తొందర పడిపోకుమీ. ఉపుద్రం ఏట్నేదు... అన్నట్టుగ ఔవే సుక్కా,

సుబ్బరగున్న కోకేట్నేకపోతే నాకాడికి పాంొచ్చేసి నన్నడగరాదా ? — 'ఇదిగో బుగతగోరూ, మా అయ్య రాములు నీకాడ కంబారోడి గున్నాడు. ఆదు — ఆడ్నప్పటికాడి నుంచీ మీ కుటామాన్నే నమ్ముకో నున్నాడు. నా నాడి బొట్టిని. సిట్టిసిట్టి బొట్టి నముకున్నావేమో... కాదు బావూ... మొగోల్ల పోకిరీ సూపులు పడకుంట సూసుకోవాల్సిన వొయిసు నాదీ... ఎదవ సింకికోక సుట్టుకోనేక సచ్చిపోతన్నాను. సక్కని ఓ కోకా రైకా ఇప్పించుమీ బావ్!' అనడిగితే నాను కాదంటానేటే ? ఏటే, మాటాడక పల్లకుంతానేమే!? నే నేటంత దురుమారగపోణ్ని అనుకుంతన్నావేటే సుక్కా ? కొందరి మందితో కసింత గెట్టిగ ఏదేనా అంతాననుకో... ఆలని బయపెట్నానికి... నాకింద పన్సేసేవోలతో అలగుండకపోతే 'మా బుగత ఆడారోడు !' అని వూర్లో సాటింపేసేస్తారే — నీకు తెల్దు ! మరింక, నీలాంటోల్ల సంగతే యేరు. నువ్వేటడిగితే అది సిటాల్లో నీ ముంగల వోలిపోతాదని ఇయాల్నించే యాదస్తుంచుకోయే — ఒలే సుక్కా !'' మాటాడ్తా మాటాడ్తానే చుక్కమ్మని భూతాల్లాంటి అయిదు పెద్ద గదుల్ని దాటించేశాడు బుగత అంతవరకూ వొచ్చేక దానికి కొంచెం జడుపు మొదలైంది. అయిదో గది ద్వార బంధానికి పక్కనే గోడ నానుకుని మేడెక్కడానికి మెట్లున్నాయి. బుగతని నాలుగు మెట్లెక్కనిచ్చి, తను కిందనే కొన్ని క్షణాలపాటు ఆగిపోయింది.

బుగత మాటలు సగంలో ఆపి వెనక్కితిరిగి చూసేసరికి, నిండా మునిగిందానికి చలేమిటని చెప్పి, కాలు కదిపింది చుక్కమ్మ ... అలా మెల్లిగా మెట్లెక్కి మేడ గదిలోకి నడిచేడు గవరయ్య బుగత. వెనకనే అది కూడా నడిచింది. గది మధ్యలో నిలబడి విచిత్రంగా చుట్టూ కలయ చూసింది. చుక్కమ్మకి కనీసం పేర్లు కూడా తెలీని రకరకాల అపురూప వస్తువుల్తో ఆ గదంతా నిండిపోయి డబ్బు వాసన వేస్తున్నాది. దాని దృష్టి అంతగా మరి దేనిమీదా పడలేదుగానీ, పడిన దృష్టి మాత్రం ఓ చోట రక్కున ఆగిపోయింది. ఆ ఆగిపోయినచోట ఒక పెద్ద మంచం, దానిమీద పరిచిన ఆకుపచ్చ రంగు దుప్పటీ వున్నాయి. నలుగురు మనుషులేనా దానిమీద ఒక్కసారి పడుకోవచ్చు. ఆ మంచం చుక్కమ్మ కళ్లకి నాచుపట్టిన పెద్ద చెరువులా నల్ల నల్లగా, అసహ్యం అసహ్యంగా, వెంగ బెంగగా వుంది.

బుగతకి పైత్యం ప్రకోపించిన సంగతీ అదెప్పుడో గ్రహించింది కానీ, ఆ ప్రకోపం మంచం వరకూ ప్రయాణం చేయించే ప్రమాదం, ఆడ వాళ్లున్న ఆ కొంపలో, అంత త్వరగా జరుగుతుందని గ్రహించలేకపోయింది. తను వూహించనిది తన ఎదుట వెర్రిగా నిలబడ్తే, నిలబడిన తర్వాత దానిని ఎదుర్కోడానికి తప్పనిసరిగా సంసిద్ధం అయిపోయింది అంతలో బరువుగా తన భుజం మీద ఏదో పడినట్టయి, దాని వొళ్లు జుగుప్సతో జలదరించింది. నెమలికంఠం అంచులో, ఆకాశనీలం రంగులో వున్న ఎర్రపువ్వుల సిల్కు చీరని మడత విప్పి చుక్కమ్మ భుజాలమీదుగా, దాని వొంటి మీద కప్పేడు గవరయ్య బుగత.

నెత్తుటి తడి ఆరని గోచర్మం ఒంటిమీద పడ్డట్టనిపించి, ఒళ్లు ఝల్లుమంది దానికి. ఓ అడుగు వెనక్కి వేసింది చీర జర్రున జారి నేల మీద పడిపోయింది.

''ఓసేటే — అంత వులుకూ ?'' అంటూ కిందపడిన చీరని జాగ్రత్తగా అందుకున్నాడు బుగత. ''నేలన తొంగునీ వోల్లం. మాకెందుకు బావు, అంత కరీదైన సిలుక్కోకలూ ? ఒద్దునే బావు. బియ్యం వుండీ సోటు బేగి సూపించి బావూ సేన !'' అంది నిశ్చయంగా.

''ఓలేటె...అంత తొందరేటు నీకూ? గడిసేపు కూకొని ఏటేన సెప్పుకుందాం రాయె !'' అంటూ ఒడుపుగా చేతిలో వున్న చీరని తాడులా మార్చి చుక్కమ్మ నడుం చుట్టూ వేసి చెరో కొసనీ చెరో చేత్తో పట్టుకున్నాడు బుగత. అత నెందుకలా చేస్తున్నాడో—అని తెలుసుకునేలోగా, తను మంచం మీద కూర్చొని — చుక్కమ్మని బలంగా లాగేడు.

పట్టు తప్పిన చుక్కమ్మ బియ్యపు మూటలా బుగత పక్కని దబ్బుమని పడిపోయింది. పడీ పడడంతోనే, మళ్లీ, తోక తొక్కిన తాచులా, పడగవిప్పిన కాలనాగులా రోషంతో రివ్వున లేచింది. బుగతకి ఎదురుగా బుసలుకొడ్తూ నిలబడింది.

''బావూ! ఏటిది ? నువ్వు వొయిసులోనే కాకుంటా వూరికికూడా పెద్దోడివే. నాను నీ కంబా రోడి కూతుర్ని. నీకన్న నాను కులంలో డబ్బులో సేన తక్కువుదాన్ని... మరోటి నుకో బావ్! నా అంత కూతురున్నాది నీకు. నామా, నీ కూతర్లాంటి దాయిననుకో, బావు. వద్నాగ్గీ...!'' అంది వేడుకుంటున్నట్టు.

''పెపంచికంలో అందరాడోల్లూ నాకు కూతుళ్లయిపోతే ఎలగే, నా గతేటైపోతాదో కసింత ఆలోసించుమీ ! ఎదవబెట్టు సెయ్యక ఇల్రాయే సుక్కా !'' అని చనువుగా, గారాలు కుడుస్తున్నట్టన్నాడు.

చీరని చుక్క మెడ చుట్టూ వేసి దగ్గరకి లాక్కున్నాడు. ఒక్క క్షణంపాటు, మెత్తని చుక్కమ్మ వక్షస్థలం తన ఛాతీకి గుచ్చుకోవడంతో— మరింత ఆబగా పాముల్లాంటి తన చేతుల్తో దాని నడుం చుట్టేశాడు.

చాచిపెట్టి అయిదు వేళ్లూ అంటేలా బుగత బుగ్గల మీద ఒక్కటిచ్చుకుందామనిపించింది దానికి. కాని, ఎంచేతో చెయ్యి సాగలేదు. బుగత ఛాతీమీద చేతులు వేసి, ఒక్కతోపు తోసి, తాను అతన్నించి విడిపించుకొంది.

''పోన్నేకదాని ఊరుకుంటన్నాను... ఏటి బావు నీ దవుర్జన్నెం ? కల్లు పడ్డ పెతీ ఆడదాయీ నీ కంత సులాగ్గా అవుపడ్తాదేటి బావూ ?''

''ఒలే సుక్కా, నా మాటినే — నీ బతుకు బాగుసేస్తానే. నేనూ... నీ కన్నేయ మేటి సెయ్య

(28వ పేజీ చూడండి)





''పుట్టింటి గౌరవమ్''లో భారతి

పెళ్లి పందిరి

విజయ వేలాంగణి పిక్చర్స్ ''మూడు పువ్వులు— ఆరు కాయలు'' అనేది చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు లోగడ ఒకసారి పాఠకులకు తెలియచేశాను. ఈమధ్య ఆ చిత్ర నిర్మాత మర్రిరెడ్డిని కలిసినప్పుడు, ఆ కథను మానుకొన్నట్టు, దాసరి రాసిన కథను తీస్తున్నట్టు చెప్పారు చిత్రానికి ''పెళ్లి పందిరి'' అని పేరు యిడినట్టు చెప్పారు

కొత్త కథానాయకుడు

''పెళ్లి పందిరి'' చిత్రంలో మురళీమోహన్‌కి కథానాయకుడి వేషాన్ని దర్శకుడు దాసరి యిచ్చారు. 'తిరపతి' చిత్రంలో అతడు చాలా బాగా చేసినందుకు మెచ్చి, ఈ బరువును మురళికి అప్పగించినట్టు నారాయణరావు చెప్పారు. ఈ చిత్రంలో చంద్రమోహన్, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, శేషగిరిరావు, రాజసులోచన ముఖ్య పాత్రధారులు.

నీడలేని ఆడది చిత్రం ద్వారా విపరీతమైన పేరు సార్జించిన ప్రభ మళ్లీ అంత పేరును తీసుకొచ్చే పాత్ర ''పెళ్లి పందిరి'' చిత్రంలో దొరికింది ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీత సారథి అక్టోబరు ఋరవై ఎనిమిది నుండి షూటింగు ఆరంభం స్వర్గీయ ఆర్ నాగేశ్వరరావును పోలిన విలన్ ఈ చిత్రం ద్వారా పరిచయం కాబోతున్నాడు ఇతడి పేరు కూడా నాగేశ్వరరావే.

నవశక్తి ఫిలింస్ !

''నీడలేని ఆడది'' చిత్రం విజయాన్ని సాధించింది. పెద్ద హీరోల చిత్రాలతో పోటీలో నెగ్గింది. ఆ చిత్రం ప్రభకు ఎంత భవిష్యత్తును ఏర్పాటు చేసింది !

సెప్టెంబరు ఋరవై ఆరున నవశక్తి ఫిలింప్ వారి ''సత్యం — శివం — సుందరం'' వర్ణ చిత్రం షూటింగు ప్రారంభమైంది. ఇందులో ప్రభ, నరశింహరాజు, సుధీర్, ఉమ ముఖ్య పాత్రధారులు. అన్ని పాత్రలకు కొత్తవారినే ఎన్నుకొన్నారు. స్టుడియో ప్రమేయం లేని చిత్రం. ఈ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకుడు.

హీరోగా విలన్, విలన్‌గా హీరో

నిర్మాత పూర్ణచంద్రరావు ఏ శుభ ముహూర్తాన గిరిబాబును 'జగమే మాయ' చిత్రంలో ప్రవేశపెట్టారోగాని, ఆనాటి నుంచి అతడికి శుక్ర దశ జరుగుతున్నట్టు, సేకరణ తెలియచేసింది. అతగాడే యిచ్చిన లిస్టును యిక్కడ రాస్తున్నాను.

విలన్ వేషంలో పరిచయమైన యితడికి కొన్ని చిత్రాలలో హీరో పాత్రను పోషించే అదృష్టం వెతుక్కుంటూ వచ్చింది. అవేమిటన.

వధూవరులు, ఒకమ్మాయి కథ, బాబీ మూవీస్, మహేశ్వర ఫిలింస్, ఊర్వశీ మూవీస్, ''రాము—సోము'' చిత్రాలు. తనకు సినిమా రంగ ప్రవేశానికి దోహదం చేసిన విలన్ వేషాలను ఎనిమిదింట వేస్తున్నట్టు తెలుసుకొన్నాను. అవేమిటన.


''మట్టిగాజులు, చదువు—సంస్కారం, ఇల్లు—వాకిలి, ఊర్వశి, పరివర్తన, ఆర్. కె. ఆర్ట్స్, నవత చిత్ర, సీతారామాంజనేయ మూవీస్, మార్కండేయ ఫిలింస్'' చిత్రాలు.

ఇటీవల విడుదలయిన ''ఛైర్మన్ చలమయ్య'' గిరిబాబుకు మంచి పేరును తెచ్చిపెట్టింది.

మనస్సాక్షి

సీతారామాంజనేయ మూవీస్ నిర్మిస్తున్న చిత్రానికి ఈ పేరు పెట్టినట్టు నిర్మాత అమరా రామసుబ్బారావు చెప్పారు. 'ప్రతీకారం' నవలాధారంగా నిర్మితమవుతున్న ఈ చిత్రానికి ''నిర్ణయం'' అని పేరు యిడినట్టు రెండు మూడు సార్లు మ్యాస్ రాయడం జరిగింది. దీనికి గోపీ మాటలను, రాజేశ్వరరావు సంగీతాన్ని, రాజేంద్ర కుమార్ కళను నిర్వహిస్తున్నారు.

''మనస్సాక్షి'' చిత్రంలో కృష్ణ, జగ్గయ్య, షావుకారు జానకి, భారతి, నాగేష్, అనిత, త్యాగరాజు, గిరిబాబు ప్రధాన తారాగణం. చిత్రం సగానికి పైగా పూర్తయింది. ఈ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకుడు.



''రామయ్య తండ్రి''లో రంగనాథ్, ప్రభ



తాత - మనవరాలు

''నా మేరేజి'' [నా పెళ్లి] అంది లక్ష్మి. ఆఁ! అర్థం కానట్టు ఆశ్చర్యంగా ముఖం పెట్టాడు నాగభూషణం. ''నా పెళ్లి జరగాలి'' అంటూ నొక్కి చెప్పింది. అంతే. ఆఁ! అంటూ శిలా ప్రతిమలా అయిపోయాడు రిటైర్డ్ జస్టిస్ రంగారావు (నాగభూషణం). కొంతసేపటికి తేరుకుని ''అలా వీల్లేదు. అయినా పూర్తిగా కేసు వివరించు. లేకపోతే నాకు బ్లడ్‌ప్రెషర్ ఎక్కువయిపోతుంది'' అంటూ చిందులు వేయడం మొదలెట్టాడు నాగభూషణం. అమాంతం తాతయ్య చెయ్యి పట్టుకుని డాక్టర్ పోజులో (డాక్టర్ చదువుతోంది లక్ష్మి) టాపిక్ మారుస్తూ ''ఈ వయసులో రక్తపోటు సహజం. దానికి పూర్తి విశ్రాంతి అవసరం. పొద్దున్నా, సాయంకాలం జ్యూస్ తీసుకోవాలి. టేబిలెట్స్ యిస్తాను. రెండుపూటలా వేసుకోండి.'' అంది గంభీరంగా లక్ష్మి. ఆ మాటతో పులిలాంటి భూషణం పిల్లిలా అయిపోయాడు. పెళ్లి విషయం మర్చిపోయి పిల్లాడిలా చేదుమాత్రలు వద్దు, తియ్యటి మాత్రలు వ్రాసివ్వమని కోరాడు డాక్టర్ లక్ష్మిని.

గమ్మత్తయిన ఈ సన్నివేశం శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి ''దేవుడు చేసిన పెళ్లి'' చిత్రంలో జరిగింది. ఈ చిత్రానికి ఏ. పూర్ణచంద్రరావు నిర్మాత, టి రామారావు దర్శకుడు. టి. చలపతిరావు సంగీత నిర్దేశకుడు.

పురాణ పురుషునిగా రామారావు

పురాణ పురుషుడంటే రామారావేనయ్యా అనే ప్రశంసలను అలాంటి పాత్రలను చేపట్టినప్పటి నుంచి అందుకుంటూనే వున్నారు మన నందమూరి. ముగ్ధ, మోహన రూపంలో మరోసారి శ్రీరామచంద్రమూర్తిగా ప్రజల ముందుకు రాబోతున్నారు త్వరలో. శ్రీ లక్ష్మీనారాయణ ఫిలింస్ నిర్మించే ''శ్రీ రామాంజనేయ యుద్ధం'' రంగుల చిత్రంలో రాముడిగా ఎంతో గొప్పగా, రమ్యంగా నటిస్తున్నారు నటరత్న. సీతగా సరోజాదేవి చక్కగా చేసోంది.



లక్ష్మి, నాగభూషణం

నారదుడిగా కాంతారావు

నారదుడి పాత్రకు కాంతారావే సరి. ఆ పాత్రకొక అందాన్ని, అందలాన్ని సృష్టించగల నేర్పు కాంతారావు కుందని ఎప్పుడో నిరూపించారు. ఈ చిత్రంలోని నారదుడి పాత్ర అడుగడుగునా చిత్రంలోని ప్రతి పాత్రతో పలుకుతుంది. కథ ముందుకు సాగేందుకు సహకరిస్తుంది. కలహప్రియుడి పాత్రను కమనీయంగా చేసారు కాంతారావు.

ఆంజనేయునిగా అర్జా

రామ భక్త హనుమాన్‌ను చూడకపోయినా, అర్జా జనార్ధనరావును ఆ వేషంలో చూచినపుడు ఆంజనేయుడే వచ్చాడా అన్న సందేహం కలిగేట్టు వుంటారు అర్జా. రాముడి పాత్ర ధరించే రామారావు



''పరివర్తన''లో శ్రీధర్, జమున

ముందు అతని భక్తుడిగా, అతనికి సరిగ్గా, హనుమాన్ పాత్రలో నిలబడే యోగ్యత, అర్జా జనార్ధనరావుకే వుందని ''శ్రీరామాంజనేయ యుద్ధం'' ఇంకోసారి నిరూపిస్తుంది.

బాపు ప్రతిభ

చిత్రంలోని ప్రతి సీనులో దర్శకుడు బాపు ప్రతిభా ప్రభావం కన్పడుతుంది. ఈ రంగుల చిత్రాన్ని ఒక రమణీ కావ్యంగా రూపొందిస్తున్నారు దర్శకుడు బాపు.

పాట్నూరి వెంకటనారాయణరావు నిర్మాతగా, ఎస్. ఎస్. మూర్తి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా నిర్మిత మయ్యే ఈ చిత్రానికి మాట, పాట, పద్యాలను గబ్బిట వెంకట్రావు, మహదేవన్ సంగీతాన్ని, కళను ఏ. కె. శేఖర్, కె. ఎస్. ప్రసాద్ ఛాయను సమకూరుస్తున్నారు ఇందులో శ్రీధర్, ధూళిపాళ, ముక్కామల, కాశీనాధ్‌తాతా, సి. హెచ్. కృష్ణమూర్తి, నాగరాజు, పి. జె. శర్మ, డా. రమేష్, అశోక్‌కుమార్, జయంతి, రాజశ్రీ, జయకుమారి, హేమలత ముఖ్య తారాగణం. చిత్రం విడుదలవక ముందే ఈ చిత్రాన్ని మళయాళంలో, హిందీలో డబ్‌చేసే హక్కులను కొన్నారట కొందరు. ఇక ఆ చిత్రం ఎలా వుంటుందో మన మూహించవచ్చు.

నటరత్న బహుపాత్రాభినయం

తారకరామ పిక్చర్స్ వారి ''కథానాయకుని కథ'' చిత్రం డిశంబరు 19 న విడుదల అవుతుందని, నిర్మాత దేవీ వరప్రసాద్ చెప్పారు. ఈ చిత్రానికి డి. యోగానంద్ దర్శకుడు.

గ్రామంలో అమాయకంగా వుంటూ, మంచిని పెంచే బాధ్యతను నిర్వహిస్తూ, ప్రేమించిన అమ్మాయిని చేపట్టడంకోసం, శపథం నెరవేర్చడంకోసం పట్నం వెళ్లి, అక్కడ విచిత్రంగా సినిమా హీరో అయిన సంఘటన సారమే ''కథానాయకుని కథ'' చిత్రం.

ఇందులో నటరత్న బహుపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వుంటుంది. ఆయన రాముడిగా, రావణాసురుడిగా, దుర్యోధనుడిగా. కృష్ణుడిగా, బృహన్నలగా, కృష్ణదేవరాయలుగా, భీముడిగా, భీష్ముడిగా నటించారు సినిమా హీరో అయిన తర్వాత నటరత్న ఈ పాత్రలను పోషించారు. ఇలా ధనార్జన చేసి, తను ప్రేమించిన అమ్మాయిని పెండ్లి యాడిన కథనమే ''కథానాయకుని కథ'' చిత్రం. ఈ చిత్రంలో వాణిశ్రీ హీరోయిన్‌గా నటించింది గాబట్టి వేషంలో ప్రత్యేకత వుండక పోతుందా? ఇతర పాత్రలను భారతి, జి. వరలక్ష్మి, రమాప్రభ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి పోషించారు.

ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచనను, మహదేవన్ సంగీతాన్ని, సత్యనారాయణ ఛాయను, కృష్ణారావు కళను నిర్వహించారు. ఈ చిత్రాన్ని ఆంధ్రాలో విజయా, సీడెడ్‌లో విజయలక్ష్మి, నైజాంలో శ్రీ తారకరామ విడుదల చేస్తారు.

వెండి తెరకు మరో వెలుగు

''క్రొత్త తారలకు మంచి వేషాలు ఇవ్వాలి, వారి జీవితాలకు క్రొత్త బాటలు కల్పించాలి, అనే ఆశ, ఆశయం పద్మశ్రీ భానుమతికి వుందని లోగడ విడుదలైన ఆవిడ చిత్రాలైన ''అంతా మన మంచికే'', ''విచిత్ర వివాహం'', ''అమ్మాయి పెళ్లి'' ఋజువు చేస్తాయి, చేసాయిగూడా. ఆ నిజం మరింత నిజమయ్యే సమయం వచ్చిందిపుడు. భరణీ పిక్చర్స్‌వారి ప్రొడక్షన్ నెం. 22 లో అందచందాలు, అన్ని హంగులు వున్న విధుబాలకు నాయిక వేషాన్నిచ్చింది భానుమతి. తమ సంస్థలో నాయకుడిగా నటించే అవకాశాన్ని తొలిసారిగా శ్రీధర్‌కు కల్పించింది మధుర గాయకి భానుమతి. ఈ చిత్రంలో



''యశోదా కృష్ణ''లో మంజుల, రామకృష్ణ

తాను అత్తగారుగా క్రొత్త పోకడలో నటిస్తోంది దర్శకురాలు భానుమతి.

అక్టోబరులో ఆరంభం కానున్న తొలి షెడ్యూలులో కొంత చిత్రీకరణ, కొన్ని పాటల రికార్డింగు జరిపేట్టు చెప్పారు స్క్రీన్‌ప్లే చేసే భానుమతి. సెప్టెంబరు 6న ప్రారంభమైన ఈ చిత్రానికి డి. వి. నరసరాజు మాటలను, సంగీతాన్ని భానుమతి, సత్యం సమకూరుస్తున్నారు. నర్తకి శకుంతల ఈ చిత్రంలో నటవిన్యాసం చేయనున్నది.

శ్రీధర్, విధుబాల, శకుంతల వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకుని ముమ్ముందు మంచి పేరు సంపాయించేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

జగపతి ప్రత్యేకత !

ఈ సంస్థపై ప్రజలకు ప్రత్యేక గౌరవం, అభిమానం వుందనడానికి నిదర్శనం చెప్పమంటారా?

మొదటి చిత్రం 'అన్నపూర్ణ' వంద రోజులు ప్రదర్శింపబడింది. తరువాత వచ్చిన 'ఆరాధన' అంతకంటె ఎక్కువ రోజులు ఆడింది. ''ఆస్తిపరులు, అంతస్తులు, ఆత్మబలం, అక్కా–చెల్లెళ్లు'' చిత్రాలు ఘన విజయాన్ని చవిచూచాయి.

''దసరా బుల్లోడు'' చిత్రం సాంఘిక చిత్రాల చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించింది. 'బంగారు బాబు' ప్రజల మనసులను దోచుకున్నది.

వరుసగా యిన్ని చిత్రాలు వంద రోజుల పండుగను అంతకన్న మించిన పండుగలను జరుపుకోగలిగిందంటే అదంతా ప్రేక్షకుల ఆదరణ ఫలితమే నంటారు, జగపతి అధినేత వి బి రాజేంద్రప్రసాద్

విజయదశమికి విడుదలయ్యే మంచి మనుషులు అంటారా? మంచి మనసుతో ఒక మంచి మనిషి నిర్మించిన మంచి మనుషులు చిత్రానికి మంచిని ఆదరించే ప్రజల ఆదరణ తప్పక లభిస్తుందన్న నమ్మకం నాకు వున్నది ఆయన నిర్మించిన చిత్రాలన్నీ ఒక ఎత్తు యీ చిత్రం ఒక ఎత్తు' అనే మాట ప్రజల నోట వచ్చే విధంగా యీ చిత్రం రూపం దిద్దుకుంది


తన చిత్రాలను యింతగా ఆదరిస్తున్న ప్రేక్షక కోటికి జగపతి రాజేంద్ర ప్రసాద్‌గారు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు

ఏడువందల రోజులు ఆడిన చిత్రం

కన్నడంలో ఇన్ని రోజులు ఆడిన చిత్రం బంగారద మనుష్య ను పూర్ణిమా ఎక్సర్స్ తెలుగులో వర్ణ చిత్రంగా రూపొందిస్తున్నారు ఈ చిత్రానికి ఎ ఎస్ రావ్ దర్శకత్వాన్ని చేపట్టారు మాటలను డి వి నరసరాజు సంగీతాన్ని మహదేవన్ సమకూరుస్తున్నారు గోఖలే కళా దర్శకుడు

కృష్ణ పాత్ర

అక్కయ్యకోసం ఆమె కుటుంబ సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన త్యాగధనుడి పాత్రను కృష్ణ పోషిస్తున్నారు ఆయన సహాయం పొందిన అక్కయ్యగా షావుకారు జానకి నటిస్తున్నది సహాయ పాత్రలను రాజసులోచన చంద్రమోహన్ రాజబాబు ధూళిపాళ పోషిస్తున్నారు నవంబరు రెండు నుండి షూటింగు ఆరంభం ఈ చిత్రానికి జి కె రాము ఛాయాగ్రహణ దర్శకుడు గ్లామర్ హీరోయిన్‌గా మంజుల నటించే ఈ చిత్రానికి సి ఎస్ రాజు నిర్మాత ఈ చిత్రం యొక్క అవుట్‌డోర్ షూటింగు మైసూరు మండలంలో జరుగుతుంది హీరో వేషానికి అద్యంతం ప్రాధాన్యత వున్న ఈ చిత్రం కృష్ణ నట జీవితంలో కొత్త రుచులను చవి చూపిస్తుంది



చక్రవాకం లో శోభన్ యశస్వి


సినిమా

బలిపీఠంలో తారాగణం

బలిపీఠం వర్ణ చిత్రాన్ని రవిశంకర్ ఆర్ట్స్ ఎక్సర్స్ అధినేత వై సునీల్ చౌదరి నిర్మిస్తున్నారు ఇప్పటికి ఏడు రీళ్ల చిత్రం తయారైంది నవలలోని పాత్రలను చిత్రంలో ధరించేవాళ్లు ఎవరన్నది పాఠకులకు తెలియచేస్తాను

భాస్కరరావుగా శోభన్‌బాబు అరుణగా శారద నటిస్తున్నారు శారద ధరించే సరికొత్త పాత్ర యిది హీరోను ప్రేమించే తార వేషాన్ని శ్రీవిద్య ధరిస్తున్నది జేమ్స్‌గా రాజబాబు, అమలగా రోజారమణి అగుపిస్తారు విప్ర దంపతులుగా అల్లు రామలింగయ్య (సీతారామశాస్త్రి) హేమలత (జగదాంబ) పాత్ర పోషణ సలుపుతున్నారు డాక్టర్ రాధాంతిగా సత్యనారాయణ సీతమ్మగా నిర్మల నటిస్తున్నారు

అడ్వకేటుగా షావుకారు జానకి గెస్టుగా నటించటానికి సమ్మతించింది మిగతా పాత్రలను మురళీమోహన్, బేబీ శ్రీదేవి ప్రభాకరరెడ్డి ముక్కామల పోషిస్తున్నారు ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతానికి రామచౌదరి ఛాయాగ్రహణానికి కళాధర్ కళకు, సత్యం కూర్పుకు అధిపతులు కొసరాజు సుబ్బారావు నిర్వహణలో తయారయ్యే యీ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు సంభాషణలను ట్రీట్‌మెంటును ఆయనే రాశారు నవయుగ విడుదల



''నిప్పులాంటి మనిషి''లో ఒక దృశ్యం

యశోదా కృష్ణ

ఈమధ్య మహీజా ప్రకాశరావుగారి రంగుల స్వప్నం యశోదా కృష్ణ చిత్రాన్ని చూశాను కంసుడి పాత్రలో స్వర్గీయ రంగారావు ప్రదర్శించిన నటన అద్భుతం అసాధారణం అద్వితీయం అనిపించింది ఆయన ఏ లోకాన వున్నా యీ కంసుడి పాత్ర తెచ్చే యశస్సు ఆయనలో చేరుతుంది ఈ చిత్రం ఎంత గొప్పగా వున్నదంటే లవకుశ వలె వున్నదని చెప్పాల్సిందే

ఇక రామకృష్ణ గూర్చి వ్రాయాలంటే, రాముడిగా కృష్ణుడిగా శ్రీనివాసుడిగా మహావిష్ణువుగా చక్కగా నిండుగా, నిబ్బరంగా అందంగా శుభ్రంగా వొప్పారాడు అనడం న్యాయం యశోదగా జమున, దేవకిగా కృష్ణకుమారి నందుడిగా గుమ్మడి పద్మావతిగా మంజుల వుత్తమంగా నటించారు శ్రీధర్ వసుదేవుడి పాత్రకు ప్రభాకరరెడ్డి బలరాముడి పాత్రకు, చంద్రమోహన్ నారదుడి పాత్రకు పూర్తి న్యాయం చేశారు

అద్భుత ప్రతిభ

యశోదా కృష్ణ' చిత్రంలో అద్భుత ప్రతిభను కొనియాడాలి ఎంత మధురమైన మాటలను వ్రాశారు దర్శకుడు ఎ ఎస్ రావు వూహాశక్తిని మెచ్చుకోవాలి కృష్ణలీలలు కథలో శ్రీనివాస కళ్యాణం రాముని చరితను చక్కగా యిమిడ్చారు రాజేశ్వరరావు సంగీతం మధురమనోహరంగా ఉన్నది ఇంత మంచి పురాణ కథను తీసిన ప్రకాశరావు అభినందనీయుడు నవయుగ విడుదల

ఆడదాని అదృష్టం!

గిరిజ చేత అత్త వేషం వేయించి, సుమ చేత కథానాయిక పాత్ర వేయించి మరొకసారి తన ప్రత్యేకతను చూపెట్టిన విఠలాచార్యను అభినందించడం నా ధర్మం ఆయన దుకాణంలో నుంచి ఎందరో నటీనటులు పెరిగి పెద్దవాళ్లయిన నిజాన్ని ఎవరూ కాదనలేరు

ఆడదాని అదృష్టం చిత్రంలో సుమతకు,



"దేవదాసు" లో కృష్ణ, సత్యనారాయణ

చిట్టిబాబుకు వై వి రాజుకు, కేశవరావుకు గౌరి ప్రియకు పెద్ద పాత్రల నిచ్చారు వాళ్లచేత జి వి ఆర్ శేషగిరిరావు బాగా చేయిస్తున్నారు ముఖ్య పాత్రలను మిక్కిలినేని, సాక్షి రంగారావు నిర్మల కాశీనాథ్ తాతా కె కె శర్మ పోషిస్తున్నారు ఇందులో నాయక పాత్రలను చలం రామకృష్ణ నిర్వహిస్తున్నారు

చిత్రం 12 రీళ్లు పూర్తయ్యేసరికి మూడు పాటలను చిత్రీకరించారు ఈ చిత్రానికి ఎస్ హనుమంతరావు సంగీతాన్ని రాజశ్రీ రచనను సత్యనారాయణ ఛాయను నాగరాజన్ కళను మోహన్ కూర్పును చేపట్టారు ఈ చిత్రాన్ని జనరంజకంగా తీయవలసిన బాధ్యత జి వి ఆర్ శేషగిరిరావు మీద వుంది విఠలాచార్య యిచ్చిన యీ అవకాశాన్ని జి వి ఆర్ సద్వినియోగం చేసుకుంటే శుభయోగం ప్రాప్తిస్తుంది ఈ చిత్రాన్ని ఆంధ్రాలో విజయా కంబైన్స్ విడుదల చేస్తారు.

చీకటి వెలుగులు

రంజిత్ మూవీస్ రంగుల్లో నిర్మిస్తున్న రమణీయ చిత్రం చీకటి వెలుగులు కృష్ణ వాణిశ్రీలకు మరో అంతస్తును పెంచే కథను గొని యున్నది కథను కె ఎస్ ప్రకాశరావు రాం ఆయనే దర్శకత్వం నిర్వహిస్తున్నారు ఈ కథకు ముళ్లపూడి మాటలను చక్రవర్తి సంగీతాన్ని వి ఎస్ ఆర్ స్వామి ఛాయను మోహన్ కళను బి జి కూర్పును స్వీకరించారు ఇందులో కాశ్మీరు దృశ్యాలు కన్నుల పండువ కలిగిస్తాయి ఈ చిత్రంలో ఉపనాయికగా నటిస్తున్న పద్మప్రియ తన కిచ్చిన వేషంలో భేషుగ్గా చేస్తున్నట్టు తెలుస్తోంది సహాయ పాత్రలను పోషిస్తున్న సత్యనారాయణ రాజబాబు ఎ హెచ్ నారాయణరావు, అల్లు రామలింగయ్య రమణారెడ్డి, సూర్యకాంతం కృష్ణకుమారిగార్ల నటన గూర్చి వేరే వ్రాయాలా?

కథ ప్రకారం ఏది అవసరమో దానికి అనుగుణంగా చిత్రాన్ని సర్వాంగసుందరంగా రూపొందించడానికి నిర్మాత రంజిత్‌కుమార్ తీసుకొనే శ్రద్ధ ఆసక్తి చిత్రం ఆద్యంతం అగుపిస్తుంది కొత్తదనాన్ని కాంక్షించే ఆంధ్ర ప్రేక్షకులు "చీకటి వెలుగులు చిత్రానికి ఘనస్వాగతం పలకడం తథ్యం లక్ష్మీ ఫిలింస్ విడుదల

నాయికీ నాయకుల పాత్రలలో వైవిధ్యం వైశిష్ట్యం వున్నది కృష్ణ వాణిశ్రీ లిద్దరూ పోటీపడి నటిస్తున్నారు

మహారాజా పేలస్‌లో మారుతీ చిత్రం

బెంగుళూరులోని మహారాజా పేలస్‌లో ఇటీవల మారుతీ ప్రొడక్షన్స్‌వారి బాబు వర్ణ చిత్రం షూటింగ్ జరిగింది మహారాజా పేలస్‌లో ఒక తెలుగు చిత్రం చిత్రీకరించబడడం ఇదే ప్రథమం.

అందమైన అక్కడి ప్రకృతి వాతావరణంలో ఆత్రేయ వ్రాసిన "ఓయమ్మో ఎంతలేసి సిగ్గొచ్చింది ఎగ్గొచ్చి మొగమంత ముద్దొచ్చింది" అనే పాటను వాణిశ్రీ లక్ష్మిలపై దర్శకుడు రాఘవేంద్రరావు చిత్రీకరించారు ఇది కాక శోభన్, వాణిశ్రీ, లక్ష్మి జి నిర్మల అల్లు రామలింగయ్య సత్యనారాయణల మీద కొన్ని ముఖ్య దృశ్యాలను గూడా తీయడం జరిగింది

ఎ వి యం సీజర్ సమర్పణలో వి యల్. కుమార్ నిర్మించే ఈ చిత్రంలో పై వారితోబాటు రాజబాబు అరుణ్ ఇరానీ రమాప్రభ రావు గోపాలరావు ముక్కామల శ్రీధర్ మురళీమోహన్, జయప్రద ఎ హెచ్ కృష్ణమూర్తి, గిరిజ, కనకదుర్గ గోకిన రామారావు యస్ వి జగ్గారావు, విజయలక్ష్మి విభిన్న పాత్రల్లో కన్పిస్తారు

లక్ష్మి విడుదల చేసే ఈ చిత్రానికి కె. ఎస్. ప్రకాశరావు కథను ఆత్రేయ మాటలను చక్రవర్తి స్వరాలను, మోహన కళను బి గోపాలరావు కూర్పును కూర్చడం జరిగింది ఏ విన్సెంట్ ఫొటోగ్రఫీకి దర్శకుడు ఏ శివాజీ చిత్రానికి నిర్వాహకుడు

చిలిపి కృష్ణ - హుందా కృష్ణ

త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి ద్వితీయ చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ. తండ్రీ, తనయులుగా కృష్ణ నిండుగా, కనుల పండువగా నటిస్తున్నారు. చిలిపి చేష్టలతో, అల్లరి పనులతో, ఒక కృష్ణ చిలిపి, చిలిపిగా నటిస్తుంటే, హుందాగా, సీరియస్‌గా మరో కృష్ణ నటిస్తున్నారు.

భాష ప్రాభవం లేకుండా భావ ప్రకటన

ఈ చిత్రంలో వాణిశ్రీ ప్రథమంగా మూడు రీళ్లు సంభాషణలు లేకుండా కేవలం ముఖంమీద కన్పించే భావాలతోనే భావయుక్తంగా నటించడం మరో ప్రత్యేకత వాణిశ్రీకున్న పేరు ఈ చిత్రంతో మరింత ధృడపడుతుంది

డూండీ దర్శకత్వంలో సుందరంగా తయారయ్యే ఈ చిత్రానికి జి. సాంబశివరావు, ఎ బాబ్జీలు నిర్మాతలు శ్రీ ఫిలింస్ పంపిణీ చేసే ఈ చిత్రానికి సంగీతం చక్రవర్తి, రచన రామలక్ష్మి దేవరాజ్ ఛాయ ఎన్. ఎస్. ప్రకాశం కూర్పును నిర్వహిస్తున్నారు ఈ చిత్రంలో ప్రమీల ఎస్ వరలక్ష్మి ప్రభాకరరెడ్డి, శరత్‌బాబు రావికొండలరావు మాడా, శ్యాంబాబు, సీతారాం టి జి కమలాదేవి పి. జె. శర్మ, పొట్టి ప్రసాద్, శుభ (గెస్టు) ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. అక్టోబరులో జరిగే షూటింగుతో చిత్రం పూర్తి అవుతుందని, షూటింగ్ హైద్రాబాదే అయినా చాలా సవ్యంగా జరుగుతున్నదని అన్నారు దర్శకుడైన నిర్మాత డూండీ.

— శ్రీనివాస్



కొత్త నటీ నటులతో అవుట్‌డోర్‌లో మహనీయనీయ ఎక్సుర్స్‌వారు శ్రీమతి 'మంజుల' చిత్రానికి సెప్టెంబరు 30వ తేదీన చిలకలూరిపేటలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

న్లేయే నా మాటినే రాయే !" అంటూ మళ్ళీ దగ్గరగా వొచ్చి దాని కుడిచెయ్యి అందుకోబోయేడు.

తటాలున ఓ అడుగు వెనక్కి వేసి, "నాను నీ మాట ఇన్ను బావు. నా బతుకు బుగ్గి సెయ్యగలవేమోగాని, నువ్వేటి బాగుసేత్తావు బావు ? నాకు నీ అన్నీయపూ వొద్దు. నేయం అంతకన్నొద్దు. నా నెప్పరి మాటా ఇన్ను బావు !" అంటూ గది గుమ్మం దగ్గరకి పరుగెత్తబోయింది చుక్కమ్మ. కదలనీకుండా దాని చేతిని గట్టిగా పట్టుకున్నాడు బుగత. తన చేతిని విడిపించుకోడానికి గింజుకుంటూ ఆయాసంతో రొప్పడం మొదలెట్టింది చుక్కమ్మ. బుగత పట్టిన పట్టు ఘట్టాకప్పు పట్టులా వుంది. చుక్క చెయ్యి ఆ రాపిడిలో నలిగిపోసాగింది.

"మరేదగా వొస్తావా, లేదే ?" బుగత మాటలలో తీవ్రతా, కంఠంలో బరువూ ఎక్కువయ్యేయి.

"నువిలా పిలగానే రానానికి నేన్ని కల్లంలో నీ ముస్టి గింజల కోసంపూ మానాన్ని మరేదని మరిసిపోయి నీ పక్కల తొంగునీ కోతకూలిని కాను... ఆడాలి మొగుడు ఆ తిరనాలుగాడికి సాయం సేసుకొని గవ్‌చిపి ఆడి పెల్లాన్ని ఇడీసుకున్నట్టు — నీ మంచం మీన ఇడీసుకోనానికి నానేం సొందిలిస్తని కాను !" అంటూ తన చేతిని మరోసారి గింజుకుంది. మరో చేత్తో అతని చేతిని గిల్లింది. దక్కింది. కాని, చుక్కమ్మ ప్రయత్నాలన్నీ విఫలితాలు అయ్యేయి.



"ఆ సుబ్బారావ్ చాలా తెలివైనవాడోయ్ — అప్పు చేసి పెద్ద బంగళా కట్టేసేడు."
"ఆ తర్వాత జరిగింది నీకు తెలియదనుకుంటా — అతి తెలివైన వాడు — ఆ బంగళానే అమ్మేసి అప్పు తీర్చేసేడు"

పుత్తడి బొమ్మ

[23వ పేజీ తరువాయి]

"ఒళ్ళు పొగరెక్కి లాడ్తుందేమే — ఓలోలె ముక్కా, నాను గెట్టిగ తల్చుకుంటేనేను... నిన్ను వచ్చిడి వచ్చిడి సేసేగల్ను !" అంటూ ముసలి పులిలా గాండ్రించేడు బుగత.

"తల్సుకో—నానొద్దన్నానేటి ? ఎంత గెట్టిగ తలుసుకున్నా నివ్వుకాదు, నిన్ను పుట్టించిన బెమ్మదేవుడు కూడా నన్నేటి సెయ్యిలేడు !" ధీమాగా అంది.

"కొత్తకూడు నీకేటి అరక్కుందేటె — అల గవుతున్నావు ?"

బుగత పట్టు ఇంకా వదులు కాలేదు. చెయ్యి నొప్పితో విలవిలలాడిపోసాగింది చుక్కమ్మ.

"కొత్తకూడు మీలాంటి బుగతలకి అరగదేమో కాని బావు, మాలాంటి కట్టపడీవోలకి సెబాసుగ అరుగుతాది ! తిన్నది అరగదు గనకే మీలాంటి బావులు ఇలాపింటి సెండాలప్పన్ని సేస్తుంటారు...!" అంటూ హఠాత్తుగా తల దించి బుగత చేతిని కటిక్కని కొరికింది.

నొప్పి భరించలేక పట్టు వదిలేసాడు బుగత. అదే అదునుగా చుక్క లేడిపిల్లలా రెండు అంగలు వేసింది. మూడో అంగ వేసేలోపలే దాని కొంగు బుగత చేతికి చిక్కిపోయింది. వికటంగా నవ్వి — "ఎక్కడికెల్తావే ఇగ నెల్లే... మెదపోత్రం సుండా !" అన్నాడు. అంటూ చుక్క పుదుటని కొంగు లాగేడు. అసలే చిరుగుల చీర. అందులో అదేనాటిదో పాత చీర. ఫర్రున చిరిగి, చిరిగిన పీలిక బుగత ఎడం చేతిలోకి వచ్చింది. దాన్నదోలా చుక్కమ్మ మొహంమీద వూపుతూ, కుడి చేత్తో మళ్ళీ కొంగు పట్టుకు లాగేడు. మళ్ళీ ఫర్రుమంది.



అఫ్‌గాన్ కోల్డ్ క్రీమ్.
ఏ కాలానికైనా ఏ ఋతువుకైనా చాలా మంచిది.
ఉష్ణ, శీతల, చలి వాతావరణములకు అఫ్ఘన్ కోల్డ్ క్రీమ్ ఎంతో సుఖకరంగా వుంటుంది. మీ సున్నితమైన, సుతి మెత్తని చర్మ సౌందర్యానికి అవసరమగు సహజ తైలాలు అఫ్ఘన్ కోల్డ్ క్రీమ్‌లో వున్నవి. అది మీ చర్మాన్ని శీతాకాలంలో పొడారిపోకుండా, చిట్లకుండా సంరక్షిస్తుంది. మేకప్‌ను సులభంగా తొలగించేందుకు అఫ్ఘన్ కోల్డ్ క్రీమ్ వుపకరిస్తుంది.
AFGHAN COLD CREAM
FROM THE MAKERS OF
AFGHAN SNOW
BEAUTY AIDS

ప్రశ్నావళి — కె రామలక్ష్మి

ఎస్ ఎస్ ఆర్ పి వాయిల్పాడు

స్త్రీలోని చెడ్డగుణా లేవి ?

★ చెడు పుత్రులుండవచ్చేగాని, చెడు తల్లి వుండడం అసంభవం — అంచేత స్త్రీలో చెడ్డగుణా లుండవు (ఉన్నా నేను చెప్పను !)

సి యన్ జె చిత్తూరు

నాకు సందేహం — ప్రాణ మిచ్చే స్నేహితు లున్నారంటారేగాని, ప్రాణ మిచ్చే చుట్టాలున్నారని అనరేం ఎవరూ ?

★ చుట్టాలు ప్రాణం పోతే దాయాదు లవుతారేగాని—మన దు ఖం పంచుకోరు పంచుకున్నా — దాన్లో స్వార్థం వుండితీరుతుంది అందుకని

సంగమ్, నిజామాబాద్

ఆడది అర్థం లేని బరువుగా ఏర్పడిన తల్లి తండ్రులకు మీ ప్రసంగాలు, మీ వ్యాసాలు ఎంతవరకు తోడ్పడుతున్నాయో ఆలోచించారా !

★ అది మీ వంతు ఆడపిల్లల రెక్కలకి బరువులు కట్టి 'ఎగరడం లేదు' అని వాపోయే తల్లితండ్రుల ఆలోచించాలి ముందు ! స్వేచ్ఛ నివ్వకుండానే — స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తుందన్న పిరికితనం నుండి, అనుమానాల నుండి కళ్ళు తెరవాలి - తల్లి తండ్రులు ధైర్యం చెప్పడానికి బదులు పిరికి మందు పోసే పెద్దలు మారితే గదా — పిల్లలు మారేది ? !

ఎమ్ డి గుంటూరు

అక్కయ్యా, నేను ఎనిమిదవ తరగతి చదువుతుండగా చదువు మాని పించారు

★ అమ్మాయిలని అలా మానిపిస్తున్నారా ? మీ రెందుకు మానేశారు కనీసపు విద్యార్హత లీనాడు ప్రతి ఆడపిల్లకీ అవసరం చదువు సార్థక్యం ఉద్యోగం చేయడమే కాదు వ్యక్తిగతమైన ధైర్యం యిస్తుంది చదువు అది వుంటే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు (కొగుకు లెలాగా కట్నాలు తెస్తారని చదువులు మానిపించని తల్లితండ్రులు కట్నా లివ్వాలని కూతుళ్ల నెందుకు మానిపిస్తారో — నా కర్థం కాదు)

కె కె వై చీరాల

ఒక స్త్రీ తన భర్తను వదిలి పుట్టింట్లో వుండి నానా అగచాట్లూ పడుతూవుండే కన్నా భర్త దగ్గరే వుండి కష్టమో సుఖమో అనుభవించడం మంచిదంటాను

★ కొంద రాడువారి రాత — పుట్టిల్లు పొయ్యి అత్తిల్లు పెనంగా తయారవుతాయి ఏమో మీరన్న స్త్రీగారికి పెనం మీద కంటే పొయ్యి హాయి అనిపించి వుండవచ్చు ! అది కాళ్ల కింద మంట పెట్టి కష్టమో సుఖమో నవ్వుతూ అనుభవించమంటే—ఏ స్త్రీ ఎన్నాళ్లు భరిస్తుంది?

వి వి చింతపల్లి

న్యాయం నిదురపోతుంది గొయ్యి తీసి పాతబడుతుంది అన్యాయం అందలమెక్కి కులుకుతుంది కళ్లుండి కూడా ఏమీ చేయలేని యీ సమాజాన్ని ఏం చెయ్యాలి ?

★ ఉప్పుపాతర వెయ్యాలి వెంకట రమణా ! సమాజం "మనిషిలాగే" — తనకి అనువైనవి వింటుంది చూస్తుంది ప్రోత్సహిస్తుంది అంచేత మనిషిని చూసి నేర్చుకుపోయే యీ సమాజం మారాలంటే — మనిషి మారాలి అదెలా సాధ్యం ? !

ఆర్ ఆర్ కె మదనపల్లె

నారి ప్రశ్నలో సంకుచితం, అసభ్యము అసందర్భము లేదు ఈనాడు కలం కదపడం నేర్చి సాహిత్యాని కంతా తామే అధిపతులుగా భావించి గర్విస్తున్నారు ఓ నాలుగు ప్రేమ కథలు సినిమాలుగా వచ్చినంతమాత్రాన ఏదీ ఒకమహాప్రస్థానంసృష్టించమనండి

★ మీ అక్కను అర్థం అయింది ఎందుకంత ఉడుకుబోతుతనం ? మగవారి మీద ప్రేమతోనూ, అసహ్యంతోనూ కాదు ఆడది సంతాన నిరోధం కోరడం — అదామె యిష్టాయిష్టాలకు వదలలేని మీరు సంకుచితులు కాదా ? మనలో మన మాట యింకో మహా ప్రస్థానం ఆ శ్రీ శ్రీ రాయలేదు యింక మాదాకా ఎందుకు ●

పుత్తడి బొమ్మ

చప్పున రెండు చేతుల్నీ నగ్నమైన వక్షం మీద వేసి కప్పింది కొంగుని తన రెండుచేతుల్తోనీ ఎట్టుకుని బలమంతా వుపయోగించి లాగేడు ఆ వూపుకి గిర్రున తిరిగింది, చుక్కమ్మ భయ విహ్వలంగా అల్లంత దూరాన నేలమీద పడున్న సిల్కు చీరని ఒక్కంగలో గెంతి అందుకుంది

చేతిలోకి వూడొచ్చిన చుక్కమ్మ చీరని, గొంగళి పురుగుని తీసేసినట్టు, అసహ్యంగా మొహం పెట్టి ఓ మూలకి విసిరేసేడు గవరయ్య బుగత సిల్కు చీర కట్టుకోలేక చుట్టుకోలేక అవస్థ పడుతున్న చుక్కని చూస్తూ ఫెళ ఫెళ మని ఉరిమినట్టు నవ్వడం ప్రారంభించేడు ఆ నవ్వు అలా ఎంతసేపు సాగేదో కాని, గుమ్మం దగ్గర నుంచి వినబడ్డ మాటలు విని, నవ్వడం ఆపేసేడు బుగత

"మైగాడ్ ఏమిటి నాన్నా ఇదీ ? ఇదిల్లా ? చేపల బజారా ? అయ్యో భగవాన్ ! నాన్నా, అది నా చీర నేను కట్టుకునే చీర ఆ ముండ కెందుకు ఇచ్చేవు ఇచ్చి నాన్నా, నా చీర నాకిచ్చి !" అంటూ సగం ఏడుపుతో సగం మాటల్తో కీచుగా అరిచిన ఆ యువతి గవరయ్య బుగతగారి రెండో సంతానం పట్నంలో చదువుకుంది పెళ్లయిన



నెల రోజులకే విధవరాలయింది పుల్లిగాడి వీపుమీది దెబ్బలకి కారణం ఆ ఉమ్మాయే కూతురు చేసిన వయసు తప్పిదాన్ని గవరయ్య బుగత ఇంకా మర్చిపోలేదు దాన్నింకా మండే నిప్పుల కుంపటిలా గుండెల్లో దాచుకునే వున్నాడు

అదే సమయం అనుకున్న చుక్కమ్మ అస్తవ్యస్తంగా వొంటికి చుట్టుకున్న చీర కాళ్లకి అడ్డం పడుతున్నా లెక్క చెయ్యక చెంగు చెంగున లేడిలా గెంతుతూ బుగతగారి లోగిలి దాటి, గుడిసెవేపు పరుగెత్తింది

* * *

"ఒరే, యానాదీ !!" అని పిచ్చి పట్టిన వాడిలా అరిచేడు గవరయ్య బుగత

"సిత్తం బాబ్ !" అంటూ చేతులు కట్టుకుని శ్రద్ధగా వినయంగా నిల్చున్నాడు యానాది

"సూడ్రా నేనెప్పేది సెవులు నిక్కపెట్టుకుని ఇనుకో రావులుగాడు గరిసిల్లోకి దాన్నింగింజలు ఎత్తుతూ దగ్గొచ్చి, ఆసేస మొచ్చి, తెలివి లేకంట పడిపోనాడు ఆడిప్పుడు కరనం కనకయ్య గోరింటికాడ వున్నాడు ఆ బాబేదో మందిస్తున్నాడా ఎదవకి ఆడికోసం సుక్కమ్మ కనకయ్యగారింటి కొస్తాది దాన్ని పెరటేపున్న మేడమీద గదిలోకి ఏదేని వుపాయం సేసి తీసుకెల్లు తోడుకి అసిరిగాడిని కూడా ఎంట తీసుకెల్లు అరిత్తే నోట్లో గుడ్డలు కుక్కేసి, కాలు సేతులు కట్టేండి దానికి రావులుగోడి కాడికి అదెల్లకుండా మాత్రం సూడండి కనకయ్యగోరింటికాడే నాను ఒట్టుకొచ్చిన రమ్ము సీసాలు పెద్దయి అయిదున్నాయి అవొట్టుకొని రెల్లోల దగ్గిరికెల్లు గట్టోల్లని ఓ అయిదుగుర్ని సూసుకో రగతం సూస్తే బయపణ్ణి పొజీసన్ ఒచ్చేవరకూ ఆల్లకి రమ్ము పట్టించు మీ రిద్దరు మాత్తరం తాక్కండెదవల్లారా ! సంపేస్తాను ఆల్లని తీసుకుని రావులుగాడింటికెల్లండి ధర్మిగాడి గొడ్లలోటుంటాది అది నీకెరికేగదా ! అదొట్టుకోని మల్లా కనకయ్యగోరి మేడ గదికాసి ఎల్లండి ఇయాల రేత్తిరి పదకొండు గంటల్దాకా, దాన్ని ఇట్టవొచ్చినట్టు సెరిసీమను రెల్లోల్ని కొనూపిర్తో వున్నాసరే, సచ్చినదాని సెవాన్నయినా సరే — రేత్తిరప్పుడు పన్నెండు అయ్యాతలికి కనకారావుగారి రైసుమిల్లు గోడత్తలికి నప్పేండి ఇందల మాత్తరం మీరుండకండి కొనూపిర్తో వున్న సుక్కముండ బతికేసి, అంతా మీరే సేస్సినాదని కోర్టుల సెప్పేసినా, సస్తా సస్తా సెప్పేసినా మీ పీకలు పోతాయి మరంచేత మీరందల వుండకండి అదంతా ఆ రెల్లెదవల్నే సూస్కోమనండి అనక రేత్తిరి పన్నెండయ్యాతలికి ధర్మిగాడి గొడ్లల్తో కనకారావుని సపా జేస్సేండి ఇదికూడా ఆ రెల్లోల్నే సెయ్యమను పీకలమొయ్యా తాగేసుంటారు ఆలు ఆలకేటేటి సెయ్యడమో సెప్పడమే మీ వొంతు మీ ముకాలు మాత్తరం ఈల్లిద్దర్లో ఎవురికీ సూపించకండి సూపిస్తే సస్తారెదవల్లారా అంటే ఎరికైనాదా ? ఇగనెల్లుమరి ! పనంతయ్యేక, ఈ రెండేల రూపాయలూ రెల్లోలకిచ్చి అల్లని పంచుకోమన్నెప్పు మీ సంగతి నాన్జూస్తాన్లే ! మరెల్లండి ముందు 'సుక్క' పని తరాతే — రేత్రికి కనకారావు పని ! యాదస్తుంటాదా?"

"వుంటాది బాబ్"

[ఇంకా వుంది]

ముఖ్యమంత్రి శ్రీ జలగంతో 'కాలం మారింది' అవార్డు గ్రహీతలు శారద, వాశిరాజా ప్రకాశం.


Interpub/BB/46/74 tel
మరపురాని క్షణాలు
మీరెలా ఉండాలను కుంటారో బిన్నీకి తెలుసు
మీ అభీష్టానికి అనుకూలంగా
మీ పనులలో తోడ్పడే ఉత్తేజ
పూరితమైన రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ సమర్పిస్తోంది.
ముఖ్యంగా మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE® బ్లెండ్స్
®ఇది కేపి యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్
మేము చాలా మారి పోయినాము-
మీ లాగానే

గోరుచిక్కుడు పారోళీకూర

పావు కేజి గోరుచిక్కుడు
అర్ధపావు పెసరపప్పు (లేదా) శనగపప్పు
8 పచ్చి మిరపకాయలు, 4 ఎండుమిర్చి
1 చెంచా మినప్పప్పు, 4 చెంచాల నూనె, కొద్దిగా ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, చిన్న అల్లంముక్క, తగినంత ఉప్పు

కూర వండటానికి రెండు గంటలకు ముందు పప్పును రాళ్ళు లేకుండా శుభ్రంగా బాగుచేసి నానపొయ్యాలి గోరు చిక్కుడు శుభ్రంగా కడిగి, చిన్న చిన్న ముక్కలుగాచేసి, తగినంత నీరు పోసి మెత్తగా ఉడికించాలి అంటే ముక్క పట్టుకొని చితిపితే మెత్తగా అవ్వాలి నీళ్లలో పోసిన పప్పు బాగా కడిగి, రుబ్బురోటిలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి కారం ఎక్కువగా కావలసిన వారు కొన్ని పచ్చిమిరపకాయలుకూడా వేసుకుని రుబ్బుకోవచ్చు మూకుట్లో నూనె వేసి, ఎండు మిర్చి ముక్కలు, ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు వేసి ఎర్రగా వేయించాలి. తర్వాత పచ్చిమిరపకాయ ముక్కలు, చిన్న చిన్న ముక్కలుగా కోసిన అల్లం, కరివేపాకు వేసి వేయించాలి తర్వాత ఉడికించి ఉంచిన గోరు చిక్కుడుకాయ ముక్కలు, తగినంత ఉప్పు మెత్తగా పొడుం చేసినది, రుబ్బిన పిండి వేసి, అడుగు అంటకుండా అట్లకాడలో కలుపుతూ ఉండాలి. ఒకవేళ అడుగు అంటుతున్నట్లయిన మరి కొద్దిగా నూనె వేసుకోవచ్చు ఈ విధంగా పొడిపొడిగా అయ్యేవరకు కుంపటి మీద ఉంచి క్రిందకి దించుకోవాలి కావాలి అంటే కూర చల్లారేక నిమ్మకాయరసం కూడా పిండుకోవచ్చు

— జి. స్వర్ణకుమారి


"టొమేటో బర్ఫీ"

కావలసిన వస్తువులు — ఒకకప్పు తురిమిన కొబ్బరి, రెండుకప్పులు పంచదార, రెండుకప్పులు టొమేటోల ముద్ద.

తయారు చేసే విధానం —

టొమేటోలు ముక్కలుగా తరిగి మెత్తగా ముద్ద అయేటట్లు చేయాలి. ఈ ముద్దలో పంచదార, తురిమిన కొబ్బరివేసి బాగా కలిపి బూర్లె మూకుడులో గానీ, గిన్నెలో గానీ వేయాలి. కొంచెం సేపటికి యిది గట్టిగా తయారవుతుంది నెయ్యి రాసిన పళ్లెం తీసుకుని దానిలో యిదివేసి, అరంగుళం మందాన సర్దాలి చల్లారిన తరువాత ముక్కలుగా కోసి తింటే చాలా బావుంటుంది. దీన్లో ఎసెన్సుగాని, కలరుగానీ వేయక్కరలేదు. తయారుచేయటం చాలా తేలిక

—ప్రభామూర్తి


రామనాథన్ క్రిష్ణన్ కి
ప్రియమైన కాఫీ:
నెస్‌కాఫీ!
"ఉత్తేజ పర్చునను
దక్షిణాది కాఫీ
గింజలతో
తయారయిన
కాపికి దీటులేదు.
నా కాఫీ మెచ్చుతారు...
నెస్‌కాఫే."
అతనికి తెలుసు కాఫీకి అలవడినవారికి
తెలిసినట్టు ఇతర ఇన్‌స్టంట్
కాఫీలన్నిటికన్న నెస్‌కాఫే
విశిష్టమని దానిని ప్రత్యేకం తనవంటి కాఫీ
కాముకులకోసం తయారు చేశారని
అత్యుత్తమమయి 100%
పరిశుద్ధమయిన దక్షిణాది
కాఫీ గింజలతో
NESCAFE
instant
coffee
నెస్‌కాఫే
నెస్‌కాఫె మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది
ACIL-90(2) 233 TEL

—— సీరియల్ ——

లాలస

కాకాని కమల

అట్లా అనుకుంటే ఆమెకి భవిష్యత్ అంతా అంధకారంగా కనుపించింది. ఇది వరకు ఎప్పుడైనా పిలుదొరికితే అతని ప్రతిచర్యా గమనించేది. తెల్లటి కోటు వేసుకుని చేతిలో పుస్తకాలు, "స్టెత్ స్కోపు" పట్టుకుని వెడుతుంటే అనూరాధకి ఎంతో ముచ్చటేసేది. అతను 'తన భర్త' ... ... "తనవాడు" ... అనుకుంటే నిలువెల్లా పూలతీగలా పులకించేది. శ్రీనివాస్ మంచి స్ఫురద్రూపి. అతన్ని చూస్తుంటే గొప్ప ఆరాధనా భావం జనిస్తున్నది అనూరాధకి. కాని రాను రాను ఒక విధమయిన నిరాశ నిస్పృహా చోటు చేసుకున్నాయి ఎంతైనా అనూరాధ అభిమానవతి! పైగా పెద్దలు ఇంతవరకు వాళ్లిద్దర్ని ఏకశయ్యాగతులను చెయ్యలేదు. దానికి కారణం అనూరాధకి అంతుబట్టలేదు. తండ్రికి చెప్పటం మాత్రం బాగానే చెప్పారు. కాని క్రియ శూన్యం. అనూరాధ మామూలుగా ఆడపడచు అత్త గార్ల ప్రక్కనే పడుకుంటున్నది శ్రీనివాస్ తన గదిలో చదువుకుని ఏ పన్నెండు గంటలకో పడుకుంటాడు. అందువల్ల అనూరాధకి భర్తతో మాట్లాడే అవకాశమే లభించటం లేదు పైగా భర్త నిరసన ఆమెని క్రుంగ దీస్తోంది. ఏదో బతుకుతెరువు కోసం తప్ప దన్నట్లు ఆ జీవితం గడపాలి అనిపించ సాగింది. అట్లా అనిపించినప్పుడు అక్కడ వుండబుద్ధి వేసేది కాదు. పుటిల్లు జ్ఞాపకం వచ్చేది.

శ్రీనివాస్ ఒక విధమయిన అహంకారంతో పొరలు క్రమ్మిన కళ్లతో వున్నాడు తనమాట సాగలేదన్న ద్వేషంతో తల్లిదండ్రుల మీద వున్న కోపాన్ని, తన నిస్సహాయతను భార్యమీద తీర్చుకుంటున్నాడు. అంతేగాని అతని కింత వరకు ఏవిధమయిన లవ్ ఎఫైర్ లేదు. అతని దృష్టిలో ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు వున్నారు గాని అతను ఏ ఒక్కర్ని నిర్ణయించు కోలేకపోయ్యాడు. ఇంతలోనే పెండ్లి జరిగింది. దానికి కారణం ఆ విద్యార్థినుల ప్రవర్తనే అతనికి నచ్చలేదు. కాని ఆ అమ్మాయిలకి శ్రీనివాస్ అంటే బాగా లైకింగ్ వుంది.

(గత సంచిక తరువాయి)

శ్రీనివాస్ కళ్లకి అనూరాధ అందంగా అమాయకంగా కనుపిస్తున్న ఆమె ముగ్ధత అతన్ని వశపర్చుకోలేక పోయింది. అంతకంటే ఎక్కువగా అందం, చదువు, ఐశ్వర్యం వున్న అమ్మాయిల్నే అతను ప్రతిరోజూ కాలేజీలో చూస్తున్నాడు. వాళ్లతో అతి సన్నిహితంగా వుంటున్నాడు. అటువంటప్పుడు అనూరాధలో ప్రత్యేకత ఏమి అతనికి అగుపించ లేదు. అన్ని విధాల వున్నతురాలైన అమ్మాయి తనకి భార్యగా రాతగుతుంది కాని చదువు సంధ్య లేని అతి సామాన్య కుటుంబం లోంచి వచ్చిన పిల్ల తన భార్య అనుకుంటే అతనికి రుచిం చటంలేదు. ఆడపిల్లలు సామాన్యంగా అందం గానే వుంటారు. చదువు వుంటేనే శోభ. అసలు తనెన్ని కలలు కన్నాడు? తన భార్య కూడా డాక్టరు కావాలి. ఇద్దరూ కలిసి ప్రాక్టీసు పెట్టి రెండు చేతులా ఆర్జించాలి ... అని ఎన్ని ఆలోచనలు చేశాడు? తన కలలన్ని కల్లలు చేసి అనూరాధ ప్రవేశించింది అన్న బలమైన దురభిప్రాయం అతనిలో చోటు చేసుకుంది. దాంతో అహంకార పూరిత మైన అతని కళ్లకి ఆమె ఆనలేదు. అతని మనసుకి పట్టిన మాయ తెరలు తొలగి, తెలివితక్కువ భ్రమలు వదిలేంతవరకు అతని మనసులో అనూరాధకి చోటు ఇవ్వలేదు. 'శని రోజులు' అంటే ఇటువంటివే! ఒక్క మాటలో చెప్పాలంటే ప్రస్తుతంలో–శ్రీనివాస్ అందమయిన చదువుకున్న మూర్ఖుడు!?

జరిగినకథ 4: రామనాధంగారి భార్య సుభద్రమ్మ వారికి అనూరాధ, లక్ష్మి, సుందరి, శోభ అనే నల్గురమ్మాయిలు, రమణ అనే అబ్బాయి ఉన్నారు అనూరాధకు పెళ్లి సంబంధాలు చూస్తూంటారు రామనాధంగారు. అనూరాధని చూసుకుని వెళతారు పెళ్ళివారు. ఎమ్. బి. బి ఎస్. చదువుతున్న శ్రీనివాస్‌తో అనూరాధ వివాహం జరుగుతుంది. యౌవ్వనోద్రేకంలో తప్పటడుగు వేస్తారు సుందరి కృష్ణలు. భర్త శ్రీనివాస్‌కు తనంటే ఇష్టంలేదని ఎవరినన్నా ప్రేమించి ఉంటాడని అనుకుంటుంది అనూరాధ.

* * *

లైట్ బ్లూసిల్కు లంగా, దానిమీద నీలం రంగు పుల్ వాయిల్ ఓణీ, నీలం జాకట్టు వేసుకుంది సుందరి. 'వి' ఆకారంలో 'నెక్' కత్తిరించి బ్యాక్ బటన్సు కుట్టిన ఆ జాకట్టు చాలా చక్కగా నప్పింది ఆ అమ్మాయికి. నల్లగ నిగనిగ లాడుతూ వత్తుగా వున్న జుట్టుని రెండు జడలు అల్లుకుంది. చెవులకి ఎగ్జిబిషన్‌లో కొన్న జుంకీలు పెట్టుకుంది. పెద్దపెద్ద కళ్లు, మొగ్గలాంటి చిన్న నోరు ... విరిసీ విరియని యవ్వనంలో ముద్దు వచ్చేలా వున్న సుందరి సుందరిలానే వుంది.

స్నేహితురాలు వనజ దగ్గరికి వెళ్ళి నోట్సు కాపీ చేసుకొస్తానని తల్లికిచెప్పి ఇంట్లోంచి బయట పడింది.

సుందరికి తాను ఎక్కడికి వెడుతున్నది తెలుసు. ఎందుకు వెడుతున్నది తెలుసు. కావలసి ఇష్టపడే వెడుతున్నది. ఈమధ్య ఆమెకి అట్లా వెళ్ళటం ఒక అలవాటుగ అయింది. క్రొత్తగ బ్రాందీ తాగేవాడికి భయంగానూ, సిగ్గుగానూ, తప్పు చేస్తున్నా నేమోనని బాధగానూ వుంటుంది. కాని అది క్రమేపి అలవాటు అయ్యాక ఆమత్తులో అస్తమానం మైమరచి పరవశించాలని పిస్తుంది. అన్నం తినటం ఎంత ముఖ్యమో ఆ పానీయం సేవించటం కూడా అంతే ప్రాముఖ్య మయినదిగా కనుపిస్తుంది. అదే స్వర్గం అనిపిస్తుంది. ఆ సుఖం ముందు తక్కిన విషయాలు అంతగ పట్టవు. అసలు పట్టించుకునే స్థితిలో వుండడు. అసలు ఇందులో తప్పేముంది? అనేదాడికి వస్తాడు. ఇప్పుడు సుందరి ఆ స్థితికే వచ్చింది.

కృష్ణతో మొదటిసారిగ ఏకాంతంగా శయ్యాగృహంలో ప్రవేశించి నపుడు చాలా భయపడింది. ఆపిల్లకి తెలియకుండానే కళ్ళ వెంబడి నీళ్ళు వచ్చేశాయి. కాని కృష్ణ సరసుడు. అసలు ఆ సరసత్వం అతని పేరు లోనే వుంది. ఆమె బెదురు పోగొట్టి చక్కటి అనుభూతిని అందించాడు. నాలుగు రోజులు గడిచాక కృష్ణ అందించే ఆ అనుభవం కోసం సుందరి ఎదురు చూట్టం మొదలుపెట్టింది. విరిసీ విరియని ఆమె వయసు అతని పొందు

కోసం తహతహ లాడింది. పురుషుడికి స్త్రీ బానిస అన్న సత్యాన్ని సుందరి అక్షరాల బుజువు చేసింది.

"ఇంటికంటె గుడిపదిలం

అది విలాసాల నిలయం" —అన్నట్లు ఇప్పుడు ఇంట్లో వీలుకుదరక బయట వీలు చూసుకుని కలుసు కుంటున్నారు. అంతా తెలివిగానే చేస్తున్నారు కాని సుందరికి తాను స్త్రీ అని ఆ ముద్ర తనమీద పడుతుందని తెలుసుగాని, అందుకు తగిన జాగ్రత్త పడాలన్న విషయం మాత్రం తెలియలేదు.

ఇప్పుడు ఆమె కంటికి ప్రేమ అనే పచ్చ తెర పడింది. ఆ తెర లోంచే ఆమె లోకాన్ని చూస్తోంది. ఆమెకి కృష్ణ తప్పించి మరి ఎవ్వరూ కంటికి ఆనటం లేదు అతని మత్తు నిండిన ప్రేమ మాటలు తప్పించి ఇంకేమి వినిపించుకునే స్థితిలో లేదు. విరబూసిన పువ్వులో కృష్ణ రూపే! అరముగ్గిన పండులో కృష్ణ రూపే!! తాగుతున్న కాఫీ కప్పులో, తింటున్న అన్నం పళ్లెంలో అతని రూపమె మెదులుతూ కలవర పెడుతున్నది ఆ ప్రేమ మబ్బు వదిలి, పచ్చతెర తొలగే వరకు సుందరికి వాస్తవం స్ఫురణకు రాదు. సుందరికి లోకం అంతా సుందరంగానే కనుపిస్తున్నది. కృష్ణకి ఈమె!

కలలు కనే కళ్లతో సుందరి వెళ్లే సరికి కృష్ణ ఆమె కోసరమే అన్నట్లు వలపునిండిన మనసుతో కాసుక్కూర్చున్నాడు. అది అతని స్నేహితుని గది. అతను అర్జంటుగా వూరికి వెడుతుంటే తాళంచెవి అడిగి తీసుకున్నాడు ఆగదికి సంబంధించిన ఇరుగు పొరుగు ఎవరూ లేరు. వాళ్ల పెరటి గుమ్మాలు ఈగది వీధి వైపుకి వస్తాయి. అందుకని ఈగది కృష్ణకి చాలా సురక్షితంగా అనిపించింది.

"ఏమిటి డియర్! ఇంతలేట్" అన్నాడు విసుగ్గా.

"రావాలా వద్దా! నీకంటే స్కూటరువుంది. హాయిగా గాల్లో తేలి వస్తావు" అంది పుస్తకాలు బల్లమీద పడేసి కుర్చీలో కూర్చుంటూ.

"ప్చ్...అక్కడెందుకు" అంటూ ఏకాఏకీ ఆమెను రెండు చేతులా ఎత్తి పట్టుకుని మంచం మీద కూర్చో పెట్టాడు.

"యూ ... ... సిల్లీ" అంటూ మూతి ముడుచుకుంది సుందరి.

"అది సరే గాని ఈ డ్రస్సులో నువ్వు ఎంత బాగున్నావో తెలుసా? అచ్చం నీలా సుందరిలాగ" అన్నాడు. తన్మయంగా అలవోకగా చూసింది సుందరి. కృష్ణ లేచి తలుపు గడియ వేసి ఆమె రెండు భుజాలు వత్తి పట్టుకుని మత్తుగా చెక్కిళ్ల మీద ముద్దు పెట్టుకున్నాడు ఆమె రెండు చేతులా అతన్ని కౌగలించుకుంది! ఇంకేముంది ...? ఇద్దరూ శృంగార జలధిలో తేలియాడారు. సుందరికి మాత్రం తప్పు చేస్తున్నా నన్న బాధ గుండెల్లో పురుగులా దొలిచేస్తున్నది.

కృష్ణదేముంది. ప్రాజ్ఞుడుకాని యువకుడు. వేడి రక్తపు వురుకుళ్ల యౌవనోద్రేకం తప్ప మంచి చెడు యోచించే విచక్షణ సంతరించుకోలేదు మనిషికి 30ఏళ్ల వయస్సులో గాని వివేకం చోటు చేసుకోదు అంటాడు — "గాటియన్". కృష్ణ వయసింకా పాతికనే పరామర్శించ లేదు.

ఇప్పటికీ కృష్ణతండ్రి రామారావు ఆడవాళ్లకోసం హోటళ్లకి వెడతాడు. దీన్ని బట్టిచూస్తే పురుషులకి స్త్రీలో కావలసింది చదువుగాని అందంగాని కానే కాదు. ముఖ్యంగా 'వెరైటీ' ..

ఇటువంటి మగవాళ్లల్లో మార్పు వస్తే కాని స్త్రీ అభ్యుదయం సాధ్యంకాదు సమాన హక్కులిచ్చామంటూ ఉద్యోగాలిచ్చి నాలుగు వూళ్లేల మన్నంత మాత్రాన స్త్రీ ప్రగతి సాధ్యం కాదు. ఆమెకి ఏ వేళా ఆమె శరీరం ఆమెకి శత్రువు కాని నాడు స్త్రీ అభ్యుదయానికి ఎవరూ పనిగట్టుకుని కృషి సలప నవసరం లేదు అన్ని రంగాల్లోనూ స్త్రీ నిలదొక్కుకొనగలదు–గాంధీగారు చెప్పి



చిన్నారి చిలిపి చేష్టలు

అప్పుడు మా బాబు మూడేళ్లవాడు మా ఊరికి క్రొత్తగా ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిన మా వారి కొలీగ్ భార్య తమయింటికి ఆహ్వానించింది.

అంతకుముందు నాలుగురోజుల క్రిందట రిపబ్లిక్–డే జరిగినప్పుడు మా బాబు మొండి కేసి మూడవ తరగతి చదువుతున్న మా పాప వెంట ప్రభాత–భేరికి, జండా వందనమునకు హాజరయ్యాడు

మేము వెళ్లాక అవీ, ఇవీ మాట్లాడుతూ 'మీ పేరేంటండీ' అని అడిగాను ఆమె దానికి సమాధానంగా 'స్వతంత్ర భారతి' అని చెప్పింది. మా బాబు కూచున్నవాడల్లా నిలబడి 'స్వతంత్ర బారతి కీ జై' అని గట్టిగా అన్నాడు. నేను ఆశ్చర్యపోయి తిట్టబోయాను. కాని ఆవిడ నన్ను వారించి నవ్వేస్తూ "పోనీ లెండి చిన్నపిల్లాడు కదా! పాపం వాడికేం తెలుసు." అంది

— బి జయలక్ష్మి, (నాగర్ కర్నూల్)

లాలస

నట్టు అర్ధరాత్రి అందమైన ఆడపిల్ల ఒంటెడు నగలతో నడిరోడ్డు మీద నడిచి ఇంటికి సురక్షితంగా రాగలిగితే — స్త్రీ ప్రగతి సాధించినట్లే! ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీకి శత్రువు ఆమె శరీరమే అయికూర్చుంది. ప్రకృతి సిద్ధమైన శరీరాకృతిని మార్చలేం. కనుక ఆ మార్పేదో మనుషుల్లోనూ–మనసుల్లోనే రావాలి. అప్పుడే స్త్రీకి అసలయిన రక్ష!

* * *

'టెన్త్' క్లాసు పరీక్షలు రాసి రిజల్టు కోసం ఎదురు చూస్తున్న రోజులు. శాంత ఒకరోజు స్నేహితురాలింటి నుంచి మెల్లిగ నడిచి వస్తోంది. మెల్లిగా 'శాంతా' అన్న పిలుపు వినిపించి ఎవరా అని వెనక్కు తిరిగింది. "శ్రీహరి" నవ్వుతూ నిల్చున్నాడు.

"నువ్వా!...?" అంది ఆశ్చర్యంగా.

"అవును నేనే. ఎక్కడికో వెళుతున్న ట్లుంది" అన్నాడు

"ఊ...ఇంటికే"

"ఒక్కసారి పార్కులోకి వస్తావా నీతో కొంచెం మాట్లాడాలి"

"నాతోనా! పార్కులో ఎందుకు? ఇక్కడ మాట్లాడు"

"నీవు భయపడనవసరం లేదు. పార్కులో చాలా మంది వున్నారు. కొంచెం ముఖ్యమయిన విషయం మాట్లాడాలి. ప్లీజ్!" అన్నాడు దీనంగా.

ఏమిటో అంత కొంపలు మునిగిపోయే విషయం అనుకుని ముఖం చిట్లించుకుని 'సరేపద' అంటూ ప్రక్కనున్న పార్కులోకి నడిచింది. సాయంత్రం కావటం వల్ల పార్కు బాగా సందడిగా వుంది.

"ఈ సమ్మర్‌లో నీకు మీ వాళ్ల మేరేజి చెయ్యాలనుకుంటున్నారటగా, చెల్లి చెప్పింది" అన్నాడు

కొంచెం సేపు ఆలోచించి "అవును" అంది ధీమాగా. శాంతకి నదురు బెదురు లేదు కాకపోతే వీడికెందుకు ఇవన్నీ అని వళ్లమండుతున్నది. అవసరమయితే ఎంతటి వాడిని దుమ్ము దులిపి నట్టు దులిపెయ్యగల ధీరురాలు!

"ఏదైనా మాచ్ సెటిలయిందా" అన్నాడు కొంచెం ఇబ్బందిగా.

"లేదు. అయినా నీ కెందుకు ఇవన్నీ" అంది చివరికి శాంత.

కాస్సేపు తలవంచుకుని చివరికి అన్నాడు. "నీకభ్యంతరం లేకపోతే పెద్దవాళ్ళకి చెప్పి మనిద్దరం మ్యారేజి చేసుకుందాము శాంతా! నేను నిజంగా ఈమాట అంటున్నాను" అన్నాడు సూటిగా శాంతకేసి చూస్తూ.

ఫక్కున నవ్వింది శాంత "నిన్నా!" అంటూ ఆమె కిధంతా చాలా తమాషాగా అనిపించింది. ఆమె స్వరంలో పూర్తిగా హేళన, వ్యంగ్యం నిండి వున్నాయి. చివ్వున తలెత్తాడు.

"అవును ఏం!?"

తలూపింది శాంత "ఏంలేదూ! ఇంటర్ కూడా పాసుకాని వాడివి పెళ్ళాన్ని ఏం పెట్టి పోషిస్తావా అని" అంది విరుపుగా.

శ్రీహరి కళ్ళల్లో రోషపు ఎర్రజీర కదలాడింది. "నాకు జీతం డబ్బుల కోసం ఉద్యోగాలు చెయ్యవలసిన ఖర్మేం లేదు. మాకు బోల్డు ఆస్థి వుంది. ఆసంగతి నీకూ తెలుసనుకుంటాను" అన్నాడు

"మా...కు" అంటే ?

"మానాన్నకి"

"ఓహో! అయితే తండ్రి సొమ్ముతో పెళ్ళాన్ని పోషించేటంతటి గొప్ప వ్యక్తిత్వం వున్నవాడికి భార్యనయ్యేపాటి వ్యక్తిత్వం నాకు లేదు నేను పెళ్ళిచేసుకునేది నీలాంటి వాణ్ణి కాదు. కష్టపడి పెళ్ళాన్ని పోషించే సమర్థుణ్ణి. నాకు కావలసింది మామగారి ఆస్థికాదు. భర్త జీతం డబ్బులే! తెలిసిందా" అంటూ ఛటాలున లేచి దుమ్ము శ్రీహరి ముఖం మీదే పడేలా దులపరించి పార్కు దాటింది. ఖాళీగా పోతున్న రిక్షాని పిలిచి ఎక్కింది.

"నల్లగా పోతపోసిన విగ్రహంలా మొఖం వాడూ" అనుకుంది కసిగా.

కత్తివేటుకు నెత్తురుచుక్కలేని ముఖంతో అలాగే నిల్చుండి పొయ్యాడు శ్రీహరి. పగతో అతని కళ్ళు దీర్ఘంగా, పదునుగా కదులాడాయి. అవమానంతో పళ్ళు పటపటా కొరికాడు

* * *

పండక్కి రామనాథంగారు కూతుర్ని అల్లుణ్ని పిలిచారు. "నాకు పరీక్షలు. చాలా కోర్సు వుంది. రాలేను. దయచేసి ఏమి అను

కోకండి''అన్నాడు శ్రీనివాస్.

చిన్న కోడలు పుట్టింటికెళ్ళింది. అబ్బాయికి పరీక్షలు. మీరు మరోలా అనుకోకండి అన్నయ్యగారూ. అనూరాధ లేకపోతే నాకు ఇబ్బంది అవుతుంది. మెల్లిగా తరువాత ఎప్పుడో వచ్చి నాలుగు రోజులుంటారు లెండి ఇద్దరూ. కాదంటే అమ్మాయిని తీసుకెళ్ళి పండగెళ్ళగానే తొందరగా పంపించెయ్యండి. అయినా మనలోమనకి ఇవన్నీ ఏమిటిచెప్పండి? మాకా పట్టింపులు లేవు''అంది అనూరాధ అత్త రాజ్యలక్ష్మమ్మ అసలుసంగతి,అనూరాధ పుట్టింటి కెడితే ఇక్కడ గొడవలన్ని తెలుస్తాయని ఆవిడ భయం ఇంకా ఇంతవరకు వాళ్ళని గదిలోకి పంపించలేదు. కొడుకు చూడబోతే మొండి పట్టేసుక్కూర్చున్నాడు.

''పెళ్ళంటూ చేశారుగా! తక్కినవన్నీ హవుస్ సర్జన్ అయ్యాకనే''అన్నాడు శ్రీనివాస్ చిన్నపిల్లాడు కాదు. నాలుగు తన్ని దార్లోకి తేవటానికి. ప్రాజ్ఞుడు! తీరా బలవంతాన ఆ పిల్లని గదిలోకి పంపినా నిరాకరిస్తే ఈ పిల్ల ఏం ఏడుస్తుందోనని భయం. అనురాగంతో దంపతులు గడపాలని గదిలోకి పంపుతారుగాని ఇంకా మనస్పర్థలు ఎక్కువ చేసుకుందుకు కాదుకదా! ఎటూ తోచని పరిస్థితి!

నిజం చెప్పాలంటే అసలు అనూరాధకి కూడా పుట్టింటికి వెళ్ళాలని లేదు. పెళ్ళయి రెండు ఏళ్ళు అయిపోయినది. తను ఇంక ఎలాగూ వాళ్ళకి పరాయిదే! తీరా వెళ్ళిన దగ్గర్నుంచీ ఇక్కడ సంగతులు అన్ని అడుగుతారు. నిజం తెలిస్తే బాధపడతారు. ఎన్నని అబద్ధాలు చెప్తాం? దానికంటే వెళ్ళక పోవటమే వుత్తమం! అనుకుంది నిర్లిప్తంగా.

''ఇప్పుడేం వస్తాలే నాన్నా! ఇంకోసారి ఇద్దరం కలిసి వస్తాంలే. అక్కగారు కూడా లేదు అత్తగారికి ఇబ్బంది అవుతుంది''అంది.

ఇంక బలవంతం చెయ్యటం సమంజసం అనిపించలేదు రామనాదంగారికి ''అల్లుడు చదువుకున్నవాడు. ఇటువంటి ఆచారాలు పాటించడం ఇష్టంలేకపోవచ్చు. పైగా పెద్ద చదువు. వీలు చిక్కాలికదా! కొన్ని చదువులు, ఉద్యోగాలే అంత. పోనీలే ఇక్కడ వీళ్ళమాత్రం పండగ చేసుకోరా'' అనుకున్నారు. అల్లుడు రాందే కూతుర్ని మాత్రం తీసుకుపోతే ఏం బాగుంటుంది? అనిపించిందాయనికి.

ఇంటికెళ్ళాక ఓ 250 రూ. వియ్యంకుడి పేరు మీద మనియార్డరు పంపారు. అల్లుడికి 'రింగు' చేయిద్దామనుకున్నానని, అందుకు ఓ 200 రూ. లకి అతన్ని ఏదైనా కొనుక్కోమని, అనూరాధ చీరకి ఓ 50రూ. ఇమ్మని వుత్తరం వ్రాశారు.

''పోనీ 'రింగు' కొనుక్కోరా! ఆయన ముచ్చట తీరుతుంది. మళ్లీ బట్టలెందుకు'' అన్నాడు తండ్రి శ్రీనివాస్‌తో. ఆ మర్నాడు అబిడ్సులో ఆకుపచ్చ రాయి వున్న 'రింగు' ఖరీదు చేశారు. అనూరాధ ఆడబిడ్డచేత రెండు వాయిల్ చీరలు తెప్పించుకుంది.

(ఇంకా ఉంది)



డాక్టర్ సలహాలు —డా. కె. వెంకటేశ్వరరావు

జి. ఎస్ కె. మోదుకూరు.

మా పాపకు 1 సం. దాటింది రోజుకి 4 సార్లు విరేచనము అవుతుంది. మందులు వాడినా ఫలితం లేదు.

★ మలపరీక్ష, 'మాంటో టెస్టు' చేయించండి ఈ ఫలితాలను వైద్యులకు చూపించి మందులు వాడండి.

ఆహారంలో మార్పులు అవసరం ఎక్కువ మజ్జిగ వాడటం అలవాటు చెయ్యండి పాలు— 'లాక్టోడెక్స్' వాడితే మంచిది 'బనలోనా' అనే ఒక విధమైన, అరటిపండు పిండి కూడా వాడవచ్చును.

వి. ని. అడిగొప్పల.

నా భార్యకు గత 8 నెలలుగా ఎక్కువ తల నొప్పి వస్తున్నది కళ్ల జోడు వాడినా ఫలితం కనిపించటంలేదు

★ తల నెప్పి రావటం ఒక దృష్టి లోపం వల్ల మాత్రమే కాదు

కనుగుడ్డులో నీరు చేరటం, నెత్తురు లేమి, పోషకపదార్థాల లోపం, అలసట, మానసిక ఆందోళన ముఖ్య కారణములు నెత్తురు పరీక్ష, మల పరీక్ష చేయించుకుంటే కొంతవరకు రోగ నిర్ణయం జరుగుతుంది 'హార్లిక్స్‌గాని, 'ప్రోటినెక్స్' మొదలయినవి, "క్రాప్సోవిట్ పోర్టె" మాత్ర రోజుకి ఒకటి వంతున వాడితే మంచిది

ఎం ఆర్. మద్రాసు

నా వయస్సు—25 సం లు రెండుం రోజుల కొక సారి మల విసర్జన జరుగుతుంది ఫ్రీగా అవదు ఇలా 2 సం లుగా వున్నది

★ ఆహారంలో, ఎక్కువ మలచలనం కలిగించే పదార్థాలు లేనప్పుడు ఆహారంలో నీరు తక్కువయినప్పుడు ఇలా జరుగుతుంది

ఆకుకూరలు ప్రతిరోజు తీసుకున్నప్పుడు, వుల్లిపాయలు, కారెట్ మొదలగునవి ఆహారంలో తీసుకొన్నప్పుడు తప్పక క్రమంగా మలవిసర్జన జరుగుతుంది మందులు అలవాటు చేసుకుంటే— అవి [illegible]కొంటేనే అయ్యే ప్రమాదమున్నది. అల వా[illegible]గా మారిపోతుంది. సాధ్యమయినంతవరకు ప్రకృతి సిద్ధంగాఅయ్యేటట్లు చూసుకోవాలి లిక్విడ్ పారఫిన్ ప్రతిరోజు రాత్రిపడుకోబోయేటప్పుడు 1 అవున్సు లీసుకోవటం మంచిది.

ఎ. కె. —విజయవాడ.

మా బాబుకి 3 వ నెల వచ్చిన దగ్గరనుంచి విరేచనాలు లవటం మొదలయినాయి మొదట తల్లి పాలు, తర్వాత అముల్ స్ప్రే వాడేవాళ్లం తర్వాత [illegible]దె[illegible]లు వాడాము. కాని పాలు త్రాగిన [illegible] [illegible]నాలవుతూ వున్నాయి

★ పాలను వెనువెంటనే మార్పు చేయుట వల్ల కొందరికి ఇలా విరేచనాలు రావచ్చును ఇది గాకుండా జీర్ణాశయములో క్రిములు చేరినప్పుడు, పాలుపట్టడానికి వాడే సామగ్రిని సరిగా శుభ్రం చెయ్యకపోవటం నోటిలో పాలపీక (నిపుల్) ఏడ్చినప్పుడు వుంచటం ఇలా రావటానికి ఇతర కారణాలు మీరు ఇచ్చే పాలు —నీరు నిష్పత్తి సరి అయినా పై కారణాల వల్ల విరేచనాలవుతూ వుండవచ్చును.

లాక్టిసిన్ అనే మందు— (ఇంజక్షన్ రూపంలో ఉంటుంది) దానిని రోజూ రెండు సార్లు నీళ్లలో కలిపి 1 వారం వాడటం, ఎలక్ట్రాల్ పొడరునీళ్లలో కలిపి తరచూ వాడటం ద్వారా ఇవి తగ్గుతాయి.

ఆర్. ఎ. —శ్రీకాకుళం.

నాకు 10 సం ల నుండి త్రాగుడు అలవాటు అయినది మానటానికి ప్రయత్నిస్తే విపరీతంగా నీరసం మొదలయినవి వస్తున్నాయి దీనిని మానటం ఎలా?

★ త్రాగుడు మంచిది కాదు అని తెలిసే తాగే వారిని ఏం చేయాలి? ఫాషన్‌కోసం, అలవాటు చేసుకొని అదొక వ్యసనం కాగా విచారించి లాభమేమిటి? ఎక్కువగా పని కల్పించుకోవటం, స్థానచలనం మానటానికి మంచి మందులు

ఎం. ఎస్. —విజయవాడ.

ఒకసారి సిజేరియన్ ఆపరేషన్ జరిగితే ప్రతిసారీ ఇలా చేయువలసిన లవసరము వున్నదా? ఫామిలీ ప్లానింగ్ మాత్రలు వాడితే కేన్సర్ వస్తుందా?

★ ఒకసారి 'సిజేరియన్' ఆపరేషన్ జరిగినందువల్ల ప్రతిసారీ ఇలా చేయవలసిన అవసరం లేదు. ఈ ఆపరేషన్ చేయటం తల్లి 'పెల్విస్' యొక్క కొలతలపైన, శిశువు గర్భాశయంలో వున్న పొజిషన్ పైన, ప్రసవ సమయంలో రాగల కొన్ని అవాంతరాల పైన, తల్లి యొక్క ఆరోగ్య స్థితి మీద ఆధారపడి వుంటుంది

ఫామిలీ ప్లానింగ్ మాత్రలకీ కేన్సర్‌కీ ఏ విధమైన సంబంధము ఇంతవరకూ రూఢిగా కనుగొనబడలేదు

సి. కె ఆర్. పి. —అనంతపూర్.

మా పన్నెండేళ్ల అబ్బాయికి ఎడమ బీజము క్రిందకి జారి ఉన్నది. ఇలా ఉండటానికి కారణం ఏమిటి?

★ సాధారణంగా అందరి మగవారికి ఎడమ బీజము, కుడి బీజముకన్న జారి ఉండటం ప్రకృతి సిద్ధమైనది. ఇలా ఉండటం రోగ లక్షణంకాదు అయితే ఉండవలసిన సైజు కన్నా పెద్దదిగా ఉన్నపుడు, దగ్గినపుడు, నుంచున్నపుడు పెద్దదయి, పడుకున్నప్పుడు చిన్నదవటం రోగాన్ని సూచిస్తుంది. "ఆర్కైటిస్" "హెర్నియా"ల వల్ల ఇలా జరుగుతుంది శస్త్ర వైద్యులచేత పరీక్ష చేయించుకుంటే మీ సందేహం తీరుతుంది

అంతేవాసికిచ్చిన అనుమతులు



ధర్మపథం
బులుసు వెంకటరమణయ్య

అంతేవాసి అంటే గురుకులవాసం చేసి విద్య నేర్చుకునేవాడు. అతడు గురువుగారి యింట్లోనే నివసిస్తూ, గురువు మనస్సు కనిపెట్టి ప్రవర్తిస్తూ శుశ్రూష చేస్తూ విద్యను అభ్యసించేవాడు.

గురువు సాధారణంగా సామాన్య సంసారియే! అందువల్ల ఆయనకు భారంగా తోచకూడదు కాబట్టి గురుగృహంలో భోజనం చెయ్యకుండా ఇతరత్రా మధుకరం చేసుకొని భుజించాలనే నియమం కూడా ఉన్నది ఆ బిక్ష ఎత్తడంకూడా అయిదు ఇళ్లలోనే! ఆరో ఇంటికి వెళ్లకూడదు. అయిదు ఇళ్లలో ఏమి దొరికితే దానితోనే తృప్తిపొందాలి దీనినే 'పంచబిక్ష' అంటారు.

ఈ నియమాలకు కారణం — ఆహారం మీద ఎక్కువ అపేక్ష లేకుండా, విద్యా వ్యాసంగం చెయ్యాలనే సంకల్పమే!

అయినా అంతేవాసికి కొన్ని అనుమతులు ఇయ్యబడినవి అవి—

'అష్టౌ తాన్య వ్రతఘ్నాని
ఆపో మూలం ఫలం పయః,
హరిర్బ్రాహ్మణ కామ్యా చ
గురో ర్వచన మౌషధమ్'

అవసరమైనప్పుడు ఇతరులవల్ల నీళ్లు తీసుకోవడం, మూలాలుగాని, పండ్లుగాని, పాలుగాని కోరి యిస్తే స్వీకరించడం నియమానికి భంగంకాదు యజ్ఞ యాగాదులలో హవిస్సును గ్రహించడం తప్పుకాదు బ్రాహ్మణులు కోరినదానిని నెరవేర్చడమున్నూ దోష రహితమే! గురువుగారు ఏమి చెప్పినా— అది మంచిపనైనా సరే, చెడ్డ పనియైనా సరే — (గురువులు చెడ్డపనిని చెప్పరనుకోండి) దానిని జరపడము వ్రతభంగం కాదు ఆ రీతిగానే తనకు అనారోగ్యం సంభవించినప్పుడు వైద్యుల నడిగి మందు తీసుకోవడమున్నూ విరుద్ధం కాదు

ఈ విధంగా ఎనిమిది అనుమతులు ఈయబడినవి వీటిని మించి మరి వేనినీ స్వీకరించడం గాని, చెయ్యడంగాని వ్రతభంగానికి కారణాలు కాగలవు

పూర్వకాలంలో విద్యార్థి అనుసరిస్తూ వుండే పద్ధతి యిది

వసారాలోకి వచ్చి రాణితో అంది

"ఇప్పుడునీకు ఆయనగారితో పనిఏమిటి?"

ధనమ్మ విసుగుకుంది. "కాలక్షేపం కాక! ఒకసారిపిలవ్వే అంటే ఏవిలా పోకిర్లు పోతున్నావే? ఇదంతా నాకోసంటే. . వెళ్లిఆయన్ని పిలు. పరుగెత్తుకురాక నువ్వక్కడ కూర్చో భద్రం ఒక్కడూ వుంటాడు" ఆదేశించింది.

"అమ్మ పిలుస్తోంది" రాణి లాన్‌లోకి వెళ్లి చెప్పింది.

రాణి రాకతో విసుగుతూ లోపలికి వచ్చాడు

"ఏమిటట తమ సందేశం!"

ధనమ్మ బంగాళాదుంపలు తరుగుతోంది. భర్త చిటపటలు ఆమెకి అనుభవమే కనుక, లెక్క వెయ్యలేదు 'భద్రం ....'అర్ధోక్తిలో ఆగిపోయింది తన ప్రణాళికా రచనకి భర్త హావభావాలు ముఖ్యంగా ముందు తెలియాలి తన ఆలోచనకి రెండు మార్గాలు వుంచుకున్నది ఆమె!

"ఏమిటి భద్రం?" గడప మీద కూర్చున్నాడు.

"అతడి వుద్యోగం ఏమి అయిందంటారు?"

"అది అతడికి, ఆదిశేషయ్యకి నేను చెయ్యగలిగిన కనీస వుపకారం."

అల్లుడూ — మామ

(13వ పేజీ తరువాయి)

"అయితే మన రాణమ్మని అడగండి"

"ఏమిటి నీ వుద్దేశ్యం"

"ఏముందీ ... రాణి పెళ్లి అవుతుంది. అతడి కోరికా తీరుతుంది"

"బాగుంది ప్లాను వేధవ్వేషం వెయ్యకు రెంటికీ లంకె పెట్టమంటావా? అది నాకు చేతకాదు అలా అడగటం చాలా నీచం" రామ్మూర్తి పెద్ద పెద్ద కేకలే పెట్టాడు

ధనమ్మ కొద్దిగా వణికింది వసారా కిటికీ నుంచి చూసింది భద్రానికీ మాటలు వినిపిస్తాయని ఆమె భయం రాణి భద్రం ఏదో మాట్లాడుకుంటున్నారు ఈ మాటలు వినలేదని రూఢి చేసుకుంది

"ఏమిటా అరుపులూ? దాని పెళ్లి చెయ్యరా ఏమిటి?"

"చెయ్యనని చెప్పానా?."

"ఇంతకంటె వేరే చెప్పాలా?"

"అలా అడగటం పద్ధతా?"

పరస్పరం ప్రశ్నలు వేసి కోవడంతో సమస్య ఆగిపోయింది ఏ ఒక్కరూ తగ్గలేదు ఒకర్ని ఒకరు గెలవాలని చూసుకున్నారు తప్ప, వ్యవహారం ఎంత దాకా సాధించామో చూసుకో లేదు రామ్మూర్తి కోపంతో అక్కడ్నుంచి లేచిపోయాడు "నాకుసంబంధం లేదంటూ"

"అన్నీ నేనే ఏడ్వాలి!" ధనమ్మ గింజుకుంది

మర్నాడు తొమ్మిదింటికి రామ్మూర్తి ఫ్యాక్టరీకి వెళ్లిపోయాడు వంటపని కూతురికి ఒప్పగించి ధనమ్మ వచ్చి భద్రం దగ్గర కూర్చుంది భద్రం పేపరు తిరగేస్తున్నాడు.

"మనమంతా దగ్గరి వాళ్ళమేనయ్యా ... ఈ మధ్యలో రాకపోకలు తగ్గి దూరమయిపోయాం కాని, మునుపు ఎలా వుండేవాళ్లం? తాతయ్య ఎప్పుడు వచ్చినా యింటికి రాకుండా వెళ్లేవాడా? రాణమ్మంటే ఎంత ప్రాణం పెట్టేవాడు? 'మా భద్రి కివ్వండే పిల్లని' అనేవాడు ఏమిటో, ఏదీ చూస్కోకుండా వెళ్లిపోయాడు ఆయనకేం పుణ్యాత్ముడు" లౌక్యంగా విషయం చెప్పింది

"భద్రానికి ఉద్యోగం యివ్వాలని చెప్పి వుంచాలే!" హామీయిచ్చింది తర్వాత.

"ఇలా చూడు భద్రం నీకు వెనకా ముందూ ఎవరూ లేరు మంచికీ చెడుకీ ఎవరయినా వుండాలి కదా! మా రాణమ్మకి సంబంధాలు చూస్తున్నాం తెల్సినవాళ్లయితే హాయిగా వుంటుందని తాత్పారం చేస్తున్నాను శేషయ్య తాత కోరిక ప్రకారం, ఈ పెళ్లి జరిగితే అంద

రికీ హాయిగా వుంటుంది ఏమంటావు."

కాస్సేపు ఆలోచించాడు భద్రం. "నన్ను ఆలోచించుకోనివ్వండి."

"ఏ సంగతీ తొందరగా చెప్పమరి."

భద్రం తలూపి లేచాడు. పదయింది. ఎండ వేడెక్కుతోంది. గాలుపు ప్రారంభమవుతోంది. "సాయంత్రం వస్తాను... భోజనంకి నా కోసం చూడొద్దు."

"ఎండెక్కిపోయింది. రెండు మెతుకులు తినిపో!"

భద్రం వెళ్లిపోయాడు.

రామ్మూర్తి వాళ్లింటికి వచ్చాడు. "భద్రం ఏడీ?" భార్యనడిగాడు.

"ముందర ఫలహారం చెయ్యండి" పునుకుల పళ్లెం భర్త ముందుకి తోసింది.

"ఏమిటి విశేషం?" నవ్వుతూ అడిగాడు

ధనమ్మ నిండుగా నవ్వింది. "మావగారు అయ్యారు మరి! కష్టపడి చెప్పులు అరగదీసుకుని సంబంధం వెతికారుకదా మరి!"

"భద్రం ఒప్పుకున్నాడా?" కంగారుగా అడిగాడు.

భద్రం స్పష్టంగా ఏమీ చెప్పకపోయినా ధనమ్మ ఫోర్ కాస్ట్ చేసింది. భద్రానికి ది బంగారంలాంటి అవకాశం. మంచి ఉద్యోగం, ఆస్తితో అనామకుడికి పిల్లని ఎవరుయిస్తారు? అందుచేత తప్పకుండా ఒప్పుకుంటాడు. వెంటనే "ఊ" అనకుండా కాస్త బెట్టు చేశాడంతే! తన అంచనాలు తప్పవని ధనమ్మ ధృడ విశ్వాసం.

"మీకేమో మొహమాటం...నాకు తప్పుతుందా ?"

ఆరింటికి భద్రం వచ్చాడు. ముఖం చెమటతో నల్లబడిపోయింది. ప్రొద్దుటినుంచీ ఎండలో తిరిగాడేమో అలసటగా కనిపిస్తున్నాడు.

"రా...యిప్పుడే అనుకుంటున్నాం...ముందర స్నానం చెయ్యి. .అమ్మాయ్ రాణీ! బాత్ రూంలో నీళ్లు వున్నాయో లేదో చూడు. ."

ధనమ్మ హడావిడి చేసింది.

భద్రం కాఫీ త్రాగుతూండగా, రామ్మూర్తి లోపలికి వచ్చాడు.

"ఇదిగో ఆర్డర్ కాగితం. నా బాధ్యత నెరవేరింది." అన్నాడు రామ్మూర్తి.

"నేనూ సిద్ధంగానే వున్నాను. రాణిని పెళ్లి చేసుకుంటాను."

ధనమ్మ పొంగిపోయింది. గుప్పెడు పంచ

అల్లుడూ — మావ

దార తెచ్చి నలుగురి నోట్లోను పోసింది.

"శేషయ్యా నేనూ మరింత దగ్గిర వాళ్లమయ్యాం!" రామ్మూర్తి ఆనందం ఇది.

* * *

నెల రోజుల తర్వాత భద్రం రాణీల పెళ్లి వేడుకగా జరిగిపోయింది.

ఇది ధనమ్మ, రామ్మూర్తుల ఘన విజయమని, భద్రానికి ఎరచూపి వంచన చేశారని, భద్రం చిత్తుగా ఓడిపోయాడని ఎవరయినా భావిస్తే అది తప్పు. ఈ పెళ్లి వ్యవహారంలో వారు చూపిన ప్రవర్తన భద్రం మరిచి పోలేదు. అది గుర్తు పెట్టుకున్నాడు. వారి దృష్టిలో తన విలువ ఏ పాటిదో, తన గౌరవం ఏ మేరకి ఉందో భద్రం మరచి పోలేదు. ఇంతటి జీవితంలో ఆత్మ గౌరవానికి వెరచి భద్రం ఏపనీ చెయ్యలేదు. రాణి అనా

కారిత్వం మీద' తాతయ్య కోరిక' ముసుగులో ధనమ్మ చూపిన ఆడంబరం, 'ఇది నీకు అదృష్టం సుమా ? వద్దని చెడిపోకు సుమా !' అని హెచ్చరించడం మరచి పోలేదు.

మరితను పెళ్లి ఎందుకు చేసుకున్నట్లు ? బ్రతుకు తెరువుకోసం. ఉన్నతమైన ఉద్యోగం కోసం. దీనితో పాటుగా మరో ముఖ్య సమస్య పరిష్కారం అయిపోతున్నది. అది రాణి పెళ్లి. ఆమె అనాకారిత్వం ఆమె చేసుకున్న పాపం కాదు. అందమే ముఖ్యమనుకుంటే కురూపులు బ్రతకడమెలా ? వారి జీవితాలు ఏమవ్వాలి ? ఈ విశాలత్వం వల్ల రాణి జీవితాన్ని తనకి అనుబంధం చేసుకున్నాడు. రామ్మూర్తి, ధనమ్మల మీద ధ్వజ మెత్తడానికి రంగం ఏర్పరచుకున్నాడు.

"రాణీ! బాహ్య సౌందర్యానికి కళ్లు సంతోషిస్తే, హృదయ సౌందర్యానికి జీవితం సంతోషిస్తుంది. చిన్నప్పట్నుంచి కష్టాలలో పెరిగాను. ఏకాంత జీవితం అలవాటయి పోయింది. మరో మనిషి తోడు నీడగా నా చీకటి వెలుగుల్లో సాయంగా ఉంటుందన్న ఆశ నన్నుక్కిరి బిక్కిరి చేస్తోంది. నీకు నేను ఖరీదయిన జీవితం అందివ్వ లేకపోయినా, నన్ను చేసుకున్నందుకు పశ్చాత్తాపం పడనీయను." శోభనం రాత్రి తన జీవిత భాగస్వామితో భద్రం హృదయం విప్పి చెప్పుకున్నాడు.

రాణి జీవితంమీద, మనసుమీద పన్నీరు ఒలికింది. 'కురూపితనం' ముఖ్య సమస్య అయిపోయింది ఇప్పటిదాకా ! ఇంటా బయటా దానివల్ల ఎన్నో సమస్యలను, గాయాలను ఆమె పొందింది. విరక్తి, భయం, నిస్పృహ దట్టంగా వ్యాపించి వున్నాయి దానివల్ల. తనని కలుసుకునే పదికి తొమ్మిదిమంది తన కురూపితనాన్ని హేళన చేసేవారు. జోక్ చేసేవారు. 'ఇలాంటి దెయ్యాన్ని ఎలా కన్నావ్' అని తండ్రి అనడమూ, 'మా రాత కొద్దీ పుట్టావే' తల్లి ఈసడించడమూ రాణి మరచి పోలేదు ... ... అందం ప్రశక్తి లేకుండా, తన వ్యక్తిత్వాన్ని గౌరవించే మనిషిని చూడగానే రాణి పొంగిపోయింది. పున్నమి సముద్రంలా ఎగిరింది.

"ఇది నా అదృష్టం !" భద్రం మీద ఎనలేని గౌరవ, ఆరాధ్య భావం తలఎత్తింది.

ఓరోజు ఆఫీసునుంచి భద్రం ఆలస్యంగా వచ్చాడు. స్నానంచేసి వరండాలో కూర్చున్నాడు. రాణి కాఫీ తెస్తూ : "అలా వున్నారేం ?" అనడిగింది.

"కూర్చో చెబుతాను."


"ముందరనుంచీ నేను అనుకున్నదంతా జరుగుతోంది రాణీ ! మీ డబ్బుకోసం కుక్కలా మీ యింటికి వచ్చానని నలుగురూ చెవులు కొరుక్కుంటున్నారు. లోకులు కాకులు అనొచ్చు. అయినా అంతో యింతో నేను సంపాదిస్తున్నాను. మన కాళ్లమీద మనం నిలబడదాం. మీ డబ్బుకోసం కాదని, నీకోసమే చేసుకున్నానని ఋజువు చేస్తాను!" ఆవేశంగా అన్నాడు భద్రం.

"మీయిష్టం...నేను కాదంటానా ?" రాణి నిండు మనసుతో అన్నది. భర్త ఆమె కళ్లకి పరిపూర్ణ మానవుడిలా కనిపించాడు. లోకులు అనుకున్న మాట ముందు తానూ అనుకుంది. డబ్బు మీద ప్రేమతప్ప తన మీద ఎందుకుంటుందీ ? పెళ్లయిన కొత్తలో తల్లి తన చేతికి రెండు వేలిచ్చి, అతడిచెయ్యి ... ఖర్చుపెట్టుకోమను, అన్నది.

భద్రం ఉపయోగించుకోలేదు. "వీలా

మీ జుట్టుకి చమురు చుక్క కన్నా ఎక్కువ మేలు కల్గించేది ఏదైనా వుందా

ఉంది, ఒక చుక్క చమురు అదనంగా ఒక చుక్క పరిశుద్ధ సిల్వి క్రిన్



ఎందుచేత?



చమురు చేసేదేమిటంటే

స్రిల్వి క్రిన్ హెయిర్ డ్రెస్సింగ్‌లోని ఎక్కువ తేలికైన చమురు యితర చముర్ల బిడ్డు లేకుండా మీ జుట్టుని ఎక్కువగా దువ్వి సహజంగా కన్పించేట్టు చేస్తుంది

పరిశుద్ధ సిల్వి క్రిన్ చేసేదేమిటంటే

మీ జుట్టుని సమృద్ధిగా పెరిగేట్టు చేసె 17 అత్యవసర మాంసకృత్తి అనుబంధ పదార్థాలు పరిశుద్ధ సిల్వి క్రిన్‌లో వున్నాయి. పరిశుద్ధ సిల్వి క్రిన్ వెంట్రుకల మొదళ్లలోకి ప్రవేశించి. వాటిని బలవర్ధకం చేస్తుందని ఒక శాస్త్ర పరిశీలన బట్టి రుజువైంది

సంపూర్ణ కేశ సంరక్షణకోసం కేవలం సిల్వి క్రిన్ హెయిర్ డ్రెస్సింగ్‌లో మాత్రం పరిశుద్ధ సిల్వి క్రిన్ మరియు చమురు మేళవించబడి వున్నాయి

పరిపూర్ణ కేశ సౌభాగ్యంతో జుట్టు అందంగా దువ్వినట్టు వుండాలంటే సిల్వి క్రిన్ హెయిర్ డ్రెస్సింగ్ వాడండి



మీ జుట్టుని మీ అంత జాగ్రత్తతోనూ సంరక్షిస్తుంది.

సిల్వి క్రిన్ హెయిర్ డ్రెస్సింగ్

సంగా బ్రతకడం నాకు చేతకాదు రాణీ! స్వశక్తివల్ల సంపాదించుకున్న పావలా నా దృష్టిలో లక్షలు విలువ చేస్తుంది ”

అపార్థం చేసుకున్నందుకు రాణి తనను తాను నిందించుకుంది.

మర్నాడు భద్రం ఇల్లు వెతికాడు. అద్దె నలభై రూపాయలు. అడ్వాన్సు యిచ్చి వచ్చాడు. అప్పటికి సంగతి యింట్లో తెల్సింది. రామ్మూర్తి మండి పడుతున్నాడు

“ఇక్కడ ఏం తక్కువయింది? వేరే వుండాలన్న వుబలాటం ఎందుకు బయలు దేరింది? ఇది నాకు ఎంత తలవంపో తెల్సా?”

భద్రం సమాధాన మివ్వ లేదు రామ్మూర్తికి

ధనమ్మ కూతుర్ని కేకలు వేసింది. “ఏమే! నీకయినా బుద్ధి లేదూ! అతగాడు

తొందరపడితే నీ తెలివి ఏమయింది ?"

"నాకేం తెలియదమ్మా అంతా ఆయన యిష్టం" రాణి కచ్చితంగా చెప్పేసింది.

చివరికి వేరుకాపురం తప్పలేదు మనసులు తెలుసుకున్న మనుషులు కనుక సంసారం సాఫీగా వాలుగాలిలోని పడవలా సాగిపోతున్నది ధనమ్మే రోజుకోసారి కూతుర్ని చూడడానికి వస్తుంది బియ్యం, పప్పులూ, బట్టలు వగైరాలు యిచ్చిపోతుంది

మరో వారంలో అవీ బందయ్యాయి—"ఇలా తేకమ్మా . మీఅల్లుడుగారు ఒప్పుకోవడంలేదు ఆయనకేదోలా వుందిట వద్దన్నప్పుడు ఎందుకు ? సుఖంగానే వున్నానుకదా!"

ధనమ్మ అవాక్కయి పోయింది శాసిస్తూ బతికిన ఆమె మరొకరి శాసనానికి లోబడి పోయింది

ఇంతలో సంక్రాంతి వచ్చింది ఇద్దర్నీ పిలవండని ధనమ్మ పోరు పెట్టింది. రామ్మూర్తికి అహం అడ్డువచ్చింది తాడూ బొంగరం లేని భద్రం ఎదిరిస్తున్నాడు తననీ, తన విలువనీ లెక్కచెయ్యడంలేదు. అంచేత నౌకర్ని పంపించాడు

"నువ్వెళ్ళురాణీ ! నేను మాత్రం రాను. విలువలేనిచోటకి నేను వెళ్లను మీ అమ్మా, నాన్నా హీనంగా అంచనా వేశారునన్ను ఏం లేకపోయినా ఆత్మాభిమానముంది "

"మీరు లేకుండా నేను వెళ్లను" భర్తని సమర్థించింది ఆమె !

దీనితో రామ్మూర్తికి మరీ మండిపోయింది. తన హోదాని ఉపయోగించుకుని భద్రాన్ని డిస్మిస్ చేశాడు . . యిప్పుడైనా లొంగడా. ఇతర ఉద్యోగస్తులు, కార్మికులు భద్రానికి మద్దత్తు ప్రకటించి, నెలరోజులు సమ్మెచేశారు మానేజిమెంటు జోక్యంచేసుకుని ఉద్యోగం యిప్పించింది

రాణికికూడా దానితో తల్లిదండ్రులమీద గౌరవం పోయింది.

రెండు...పదినెలలు జరిగిపోయాయి !

దగ్గరేవున్న కూతుర్ని దూరం చేసుకుని రామ్మూర్తీ, ధనమ్మా వుండలేకపోయారు జీవితంలో కనిపించే వెలితి వార్ని పరిహసిస్తోంది. అహం కరిగిపోయింది. వ్యక్తిత్వం ముందు తలవంచేశారు ఈ శిక్షని మరి భరించలేక రాణియింటికి బయలుదేరారు.

స్వాగతమే లభించి వుంటుంది అక్కడ.

పెద్ద కథ

గంగిరెద్దులు

రామ్‌దివాకర్

(గత సంచిక తరువాయి)

"పిల్లాడికి.. బాగోలేదు బాబూ వళ్లు కాలిపోతూంది"అన్నాడు

"ఏదీ? " మూర్తి లోపలికి వెళ్లాడు పిల్లవాడు అచేతనంగా పడివున్నాడు. నుదుట మీద చెయ్యి వేసాడు కాలిపోతోంది

"డాక్టరమ్మకి చూపించలేదా?"అడిగాడు.

"శర్మగారికి చూపించాను"అన్నాడు

"ఊర్లో డాక్టరుండగా నాటుమందులెందుకు?" కాస్త కఠినంగానే అన్నాడు

"డాక్టరమ్మ మందులకు చచ్చిపోతారు కదండీ ?!" అమాయకంగా అన్నాడు

"ఎవరు చెప్పారు?"

"శర్మగారు, .. ప్రెసిడెంటుగారు కూడా అన్నారండీ ."

వాళ్లందరినీ చంపేయాలనిపించింది మూర్తికి గబ గబ వెళ్లి సుశీలని తీసికొని వచ్చాడు

—అన్నీచూసి బయటకు వచ్చింది.

మూర్తీ బయటకు వచ్చాడు

" .అతను బ్రతకడు " అంది

కళ్లు గిర్రున తిరిగాయి మూర్తికి

"డాక్టర్ ప్లీజ్ అతనికి ఒక్కడే కొడుకు "మూర్తి

"సారీ మూర్తీ నాకూ బాధగానే వుంది కానీ పరిస్థితి చేయిదాటి పోయింది ఇప్పుడు నేనేంచేసినా లాభంలేదు పైగా నామీదకు వస్తుంది" బాధగా అంది

వెంకన్న భార్య గొల్లుమంది ఒక్కసారి

వెంకన్న లోపలికి పరిగెత్తాడు

మూర్తి, సుశీల బయటకు వచ్చారు భారంగా

* * *

వెంకన్న బాగా నీరసించిపోయాడు, కొడుకు పోయిన దగ్గర్నుంచి గడ్డం మాసిపోయింది కళ్లు లోతుకు పోయాయి.

ఊర్లో చాలామంది అతనిని ఓదార్చారు. మూర్తి రోజుకొక సారయినా అతన్ని చూసి వస్తున్నాడు

ఆ సమయంలో అతన్ని బాగా ఆదుకుంది మూర్తే

".. పిల్లాడిని డాక్టరమ్మకే చూపుంటే బతికేవాడేమోనండి" అన్నాడు దిగులుగా, ప్రెసిడెంటు గారితో రావిచెట్టు దగ్గర.

"భలేవాడివయ్యా మనచేతిలో ఏముంది. చావురాసి పెట్టుంటే ఎవరూ తప్పించుకోలేరయ్యా . "అన్నారు రాయుడు గారు.

'నిజమే' అనుకున్నాడు వెంకన్న

"ప్రెసిడెంటుగారు చెప్పింది నిజమే మరి" అన్నాడు శర్మ

"మరి కాదేటి?" అన్నాడు రంగన్న.

* * *

కాలువలో గంటసేపు ఈది బయటకు వచ్చాడు మూర్తి

బట్టలు వేసుకొని, తలదువ్వుకొని చెట్టు కానుకొని కూర్చున్నాడు, ఈదుతున్న కుర్రవాళ్లని చూస్తూ

బస్సు వచ్చి అటు పక్క ఆగింది.

మూర్తి అటుచూసాడు

ఒక ముసలావిడ, కుర్రవాడు దిగారు

బస్సు కదిలింది

కుర్రవాడు ముసలావిడని బల్లకట్టు ఎక్కించి, బల్లకట్టును ఇవతలకి తెచ్చాడు

ఇటుప్రక్క ఒడ్డుకు రావటం కష్టం ముసలి వారయితే మరీ కష్టం

మూర్తి గబగబ వెళ్ళి ఆవిడకు సహాయం చేసాడు ముసలావిడా, కుర్రవాడు వెళ్ళిపోయారు

మూర్తి ఆలోచిస్తున్నాడు

"కాలువమీద వంతెన వుంటే ? బస్సు

సరాసరి పల్లెలోకె వస్తుంది. ఏబాధా వుండదు. రాయుడిగారితో ఈ విషయం చెప్పాలను కున్నాడు.

వెంటనే నీరుగారిపోయాడు.

హైస్కూలు విషయంలో ఆయన శ్రద్ధ అట్లావుంది వంతెనంటే అసలు వినడేమో. అయినా ఒకసారి చెప్పిచూద్దా మనుకున్నాడు.

ఆ సాయంత్రం ఆయనదగ్గరకు వెళ్ళాడు.

"కాలువ మీద వంతెన వుంటే బస్సులు సరాసరి లోపలికే వస్తాయి కదండీ ?!" అన్నాడు.

రాయుడుగారు విరగబడి నవ్వారు. రాఘవయ్య శ్రుతి కలిపాడు.

"నీకా ఆలోచన యిప్పుడొచ్చిందయ్యా. ప్రభుత్వానికి ఎప్పుడో వచ్చింది." అన్నారు నవ్వుతూ.

"మరి వంతెన "

"వంతెన మేము వేయిస్తామటయ్యా. వంతెనవేస్తే బస్సులు వూర్లోకి వచ్చేస్తాయి. వూరంతా దుమ్ము మన ఆరోగ్యం చెడిపో తుంది. అందుకే వంతెన వేయించకుండా చేసాము "

తెల్లబోయాడు మూర్తి నోట మాట రాలేదు ప్రపంచంలో ఇంతకంటే పాతకాలపు మనిషి ఎవరూ వుండరనుకున్నాడు

* * *

రమణ వూర్నించి వచ్చాడు.

మూర్తి, రమణ కాలువదగ్గరకు షికారుకు వెళ్ళారు మూర్తి అన్నివిషయాలు రమణతో చెప్పాడు

"నాకు తెలుసు మూర్తీ ఆయన బి. సి. నాటి ఫెలో, ఆయన చెప్పిందే వేదవాక్కు అంటారు ఊరిపెద్దలు ఊరి పెద్దల



నిర్బంధించబడిన ప్రముఖ దొంగ రవాణా వ్యాపారి సుకర్ నారాయణ్ బాఖియా.

గంగిరెద్దులు

మాటను కాదనలేరు ప్రజలు. ఇక ఈవూరు ఎప్పుడభివృద్ధి చెందుతుందో." అన్నాడు రమణ.

"... కానీ ... నాకు ఒక్కటి నచ్చింది రమణా. ఈ వూర్లో పార్టీలు లేవు. ఐకమత్యంగా వుంటారు." మూర్తి.

"ఒక విధంగా మంచిదే కానీ .. రెండు పార్టీలున్నప్పుడే సాధారణంగా వూరు అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడు చూడు, రాయుడుగారు వంతెన వద్దన్నారు — అది రాలేదు. మరోక పార్టీ వుంటే ? ..తప్పక వచ్చేది. ఏమయినా . రాయుడుగారు పోతేనే కానీ...గ్రామం బాగు పడదు "

"హత్య చేయమంటావా ?" నవ్వుతూ అన్నాడు మూర్తి.

"హత్య చేయనవసరంలేదు. ఆయనకు పోటీగా నిలబడితే చాలు "

"వద్దు రమణా అనవసరంగా...పార్టీలు తేవద్దు " అన్నాడు మూర్తి

రమణ మాట్లాడలేదు

"ఎప్పుడో ఒకప్పుడు ఆయన తప్పక మారతారు." అన్నాడు మూర్తి.

"అసంభవం. ఆయన మారరు. నీవు నమ్ముతావో నమ్మవో కానీ...ఆయన పుట్టిన దగ్గర్నుంచి ఈ వూరు, దీనిచుట్టు ప్రక్కల పల్లెలు తప్ప మరే వూరు చూసి ఎరుగడు. పట్నం ఒకసారయినా పోయివస్తే ఆలోచనలు నాగరికత మీదకు మళ్ళుతాయి.. "

"మునసబుగారు, కరణంగారు పోయివస్తారుగా "

"అయితే ? .. వాళ్ళవలనేమవుతుంది ?" ఇద్దరూ కొంచెంసేపు మాట్లాడుకొని లేచారు.

* * *

"ఏవోయ్ మూర్తీ . !" పిలిచారు పంతులుగారు.

ఆగాడు మూర్తి.

"ఇంటికి పోదాంపద. " అన్నారు .

గుండె దడదడ లాడింది మూర్తికి.

"ఇంటికా?... అబ్బె...వద్దండీ...తర్వాత కలుస్తాను " అన్నాడు

"మా అమ్మాయి లేదు లేవయ్యా. వూరెళ్ళింది" అన్నారు.

'హమ్మయ్య' అనుకొని బయలుదేరాడు.

"నాకు కొన్ని వ్రాసిపెట్టాలయ్యా, తీరిక లేక ఛస్తున్నా, ఇనస్పెక్షనుంది" అన్నారు.

"అలాగేలెండి" అన్నాడు.


ఆయన కొన్ని కాగితాలు పుస్తకాలు యిచ్చి చూపించారు. మూర్తి వ్రాస్తూ కూర్చు న్నాడు.

"అన్నట్లు ... మొన్న మా ఆవిడకు కడుపునెప్పి వచ్చిందోయ్ .." అన్నారు.

తలెత్తి చూసాడు మూర్తి.

"రోజూ వస్తూనే వుంది. శర్మ మందు పనిచేయలేదు. నాకు తెలియకుండా నే డాక్టరమ్మకి చూపించిందట. ఆవిడ మందు వేసింది. తగ్గిపోయింది మంచి చేయిలేవయ్యా. అన్నట్లు ఈ విషయం ఎక్కడా చెప్పకుమీ" అన్నారు.

నవ్వి, బుర్రవూపాడు మూర్తి.



రామయ్యగారు కబురంపితే ఆయనదగ్గరకు వెళ్ళాడు

ఆయన మూర్తికి మజ్జిగ యిచ్చి, గౌరవంగా చూసి విషయం చెప్పారు

"మా అబ్బాయిని పట్నంలో కాన్వెంటుకి పంపాలనుకుంటున్నానయ్యా ఏదో పరీక్షుందట. దానికోసం నువ్వు మావాడికి కాస్త పాఠాలు చెప్పాలి. ఒక నెలరోజులు చాలు..."

"ఇక్కడ హైస్కూలు వుంది కదండీ అంతదూరం ఎందుకు?" కావాలనే అన్నాడు.

"హైస్కూలు బాగోలేదయ్యా. ఇక్కడ చదువులు సాగవు"

"నిజమే. చదువులు సాగవు టీచర్లు కూడా సరిపడరు మీకు డబ్బుంది మీ అబ్బాయిని పట్నంలో కాన్వెంటులో చదివిస్తారు. కానీ బీదవాళ్ళు వాళ్ళ పిల్లల్ని యిక్కడే చదివిస్తారు. మరి వాళ్ళ చదువులు పాడవవాండీ ?"

ఆయన మాట్లాడలేదు.

"స్కూలుకి ఒక బిల్డింగు వుండి, టీచర్లు



దొంగ రవాణా ప్రభువుగా వాసికెక్కిన హాజీ మస్తాన్ మీర్జా బెంగుళూరులో అరెస్ట్ చేయబడ్డాడు

మరొక అయిదుమంది వుంటే .ఈ స్కూలు బాగుపడుతుంది"

"నిజమే" అన్నారు.

భలే సంతోషం వేసింది మూర్తికి.

"మీరు ఈ విషయం ప్రెసిడెంటుగారితో చెప్పి ఆయన్ని ఒప్పించండి"

"అలాగే... రాఘవయ్య వాళ్ళతోకూడా మాట్లాడతాను. మరి మా అబ్బాయికి..."

"అలాగేలెండి చెప్తాను"

మూర్తి లేచాడు.

*   *   *

గోపీ పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"మాస్టారూ మాయింటిపక్క రాజయ్య లేడండీ. వాళ్ళబ్బాయికి ఎదో అయిందండీ. డాక్టరమ్మ దగ్గరకు తీసికొని వెళ్ళారు"

ఆయాసపడుతూ చెప్పాడు

మూర్తి గబగబ సుశీల దగ్గరకు వెళ్ళాడు.

పిల్లవాడిని రాజయ్య ఎత్తుకుని వున్నాడు

అతని భార్య సుశీల కాళ్ళకి చుట్టుకొని ఏడుస్తున్నది.

"నువ్వు వదులమ్మా . పిల్లవాడిని చూడనీ" అంటున్నది సుశీల

మూర్తి ఆమెను విడిపించి, పిల్లవాడ్ని

బల్ల మీద పడుకోబెట్టాడు.

సుశీల పరీక్షించి, "ఐ కాంట్" అంది మూర్తితో విచారంగా

"తల్లీ నువ్వే రక్షించాల..." దీనంగా

గంగిరెద్దులు

వేడుకుంటున్నాడు రాజయ్య.

కొన్ని క్షణాలు ఆలోచించి, లోపలికి వెళ్లి ఇంజక్షన్ తెచ్చింది.

"నేను చేయగలిగింది చేస్తాను...ఆతర్వాత దేముడి దయ" అంది.

ఇంజక్షన్ చేసింది.

కొన్ని నిమిషాలు గడిచాయి

పిల్లవాడి వళ్లు చల్లబడింది

* * *

నిమిషాల్లో ఊరంతా గుప్పుమంది.

'డాక్టరమ్మ సూదిమందు పొడిచేసి సంపేసిందిరోయ్' అన్నారు

"నేను చెప్పలేదయ్యా... ఆ మందు లే అంత!" అన్నారు రాయుడుగారు రావి చెట్టు దగ్గర

"ఎత్తం చిత్తం తమరి మాటంటే మాటే మరి" అన్నారు

సుశీల వాళ్లవూరు వెళ్లిపోయింది ఆమెకు పెండ్లి నిశ్చయమయింది. అతను కూడా డాక్టరే ఇద్దరూ సిటీలో ప్రాక్టీసు పెడతారు.

పెండ్లి శుభలేక మూర్తికిచ్చి, తప్పక రమ్మని ఆహ్వానించింది సుశీల

—వస్తానని మాటిచ్చాడు మూర్తి.

* * *

"చూసావయ్యా మూర్తి. చెప్తే వినవ్ ఆ డాక్టరమ్మ సూదిపొడిచి చంపేసింది" అన్నారు రాయుడుగారు

మూర్తి మాట్లాడలేదు.

"ఆ మందులే అంతయ్యా ఏమయ్యా పంతులూ ఏమంటావ్?" అన్నారు పంతుల్ని ఉద్దేశించి

"మరే మరే మొన్న మా ఆవిడకు కడుపు నొప్పి వస్తే ఆవిడిచ్చిన మందు వేసుకుందండీ తగ్గకపోగా మరీ ఎక్కువయిందండీ" అన్నాడు పంతులు

నిశ్చేష్టుడయాడు మూర్తి. పంతులిని గుడ్లప్పగించి చూస్తుండి పోయాడు.

సంభాషణ మారింది

"మన మూర్తి స్కూలు ఏదో...అంటున్నాడు..." రాఘవయ్య విషయం ఎత్తాడు.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna

"ఏమిటీ?.. ఏమయ్యా యింకా ఆ విషయం మర్చిపోలా ? స్కూలుకి బిల్డింగెందు కయ్యా? . ఏమయ్యా రామయ్యా ?"

"చిత్తం .ఇప్పుడప్పుడే అనవసరమండీ"

"ఇప్పుడప్పుడే ఏమిటీ. అసలు అనవసరం "

"చిత్తం. మరేనండి" అన్నాడు రాఘవయ్య

మూర్తికి కళ్ళు తిరిగాయి

"ఏమిటయ్యా మూర్తీ అలావున్నావ్?" ఆదుర్దాగా అడిగారు రాయుడుగారు

"అబ్బె...ఏం లేదండీ కళ్ళుతిరిగేయి " అన్నాడు చెట్టు నాసరాగా పట్టుకొని

* * *

సుశీల పెండ్లికి వెళ్లివచ్చాడు మూర్తి అయిదు రోజులున్నాడక్కడ, వాళ్ల బలవంతం మీద

భోజనం చేస్తున్న మూర్తి నడిగింది జయమ్మ,

"ఇంకా ఎన్నాళ్లు వంటరిగా వుంటావ్ మూర్తీ?" మూర్తి కర్థం అయింది. మాట్లాడలేదు

"రాయుడుగారు నిన్న మనిషిని పంపారు వాళ్లమ్మాయిని నీ కివ్వాలని వుందట"

ముద్ద నోట్లో పెట్టుకోబోయి ఆగి, విస్మయంగా జయమ్మను చూసాడు

"నిజమే మూర్తీ మంచి సంబంధం. అమ్మాయి బాగానేవుంటుంది నువ్వు చూసావంటే . పెళ్లిమాపులు "

"క్షమించత్తయ్యా" అన్నాడు మూర్తి తలవంచుకొని

"ఏంమూర్తీ ఈ పెండ్లి నీకిష్టంలేదా?"

"అవునత్తయ్యా నేను కృష్ణారావు గారమ్మాయి సీతను చేసుకోవాలనుకుంటు న్నాను" కొంచెం సిగ్గుపడుతూ అన్నాడు.

"మూర్తీ!"

"అవునత్తయ్యా! ఆ అమ్మాయిని చేసుకుంటాను " అంటూ భోజనం ముగించాడు

* * *

"అయితే నీ ప్రయాణం నిజమేనా ?" బాధగా అంది జయమ్మ

"నిజమేనత్తయ్యా నే నిక్కడుండ లేనత్తయ్యా ఎవరికీ స్వంత అభిప్రాయాలుండవు ప్చ్ ." అన్నాడు

"నాకు తోడు వుంటావని ఆశపడ్డాను" నిట్టూర్చింది

"మించి పోయింది లేదత్తా ఎదయినా ఉద్యోగం సంపాదించి నిన్ను అక్కడికి తీసి కొని వెళ్తాను" అన్నాడు బెడ్డింగు కడుతూ

మాట్లాడలేదు జయమ్మ

"సాయంత్రం వెళ్లరాదూ ." అంది

"వద్దత్తయ్యా ఫ్రెండ్‌కి ఉదయం బస్సులో వస్తున్నట్లు ఉత్తరం వ్రాసాను" అన్నాడు

వెంకన్న పెట్టి, బెడ్డింగు తీసికొని వెళ్లాడు

"వెళ్లొస్తానత్తయ్యా బాధపడకు. నీవూ పట్నం వచ్చేద్దువు కానీ కృష్ణారావు గారితో పెండ్లి విషయం మాట్లాడు మరొకసం . నాకు కట్నం తీసికోవడం యిష్టం లేదు " అన్నాడు మెట్లు దిగుతూ

జయమ్మ గుమ్మం దగ్గరే నిలబడి పోయింది. మూర్తి బయలుదేరాడు

పంతులుగారమ్మాయి ముగ్గులు పెడుతున్నది ముందుకు కదిలాడు మూర్తి, ఆలోచిస్తూ

"డూ డూ డూ బసవన్నా " పన్నాయి శబ్దంతోపాటు పాట మూర్తి ఆగాడు

"అమ్మగారికీ దండంపెట్టు "

బుర్రవూపి, కాలువంచింది - గంగిరెద్దు

'అయ్యగారికీ దండంపెట్టు ."

కాలువంచి, బుర్రూపింది

"అమ్మగారు, అయ్యగారు చల్లగా వుండాలా "

తలూపింది

మూర్తి అతని దగ్గరకు వెళ్ళాడు

"ఇది గంగిరెద్దు కదూ ?" అడిగాడు మూర్తి

"అవును దొరా " అన్నాడు, మూర్తిని తెల్లబోయి చూస్తూ.

"మరింకేమోయ్, నువ్వీ గ్రామానికి ప్రెసిడెంటు అయిపోవచ్చు" నవ్వుతూ అన్నాడు

తెల్లబోయాడతను

"ఈ గ్రామంలో గంగిరెద్దులు చాలా వున్నాయి వాటి వాడిస్తున్నాడు మీ ప్రెసిడెంటు ఎందుకయినా మంచిది, వచ్చే ఎలక్షన్లో నువ్వు నిలబడు"

ముందుకు నడిచాడు మూర్తి

మూర్తి మాటలతని కర్థంకాలేదు 'పిచ్చేమో' అనుకున్నాడు

"డూ డూ డూ బసవన్నా... అమ్మగారికీ దండంపెట్టు"

తలూపింది గంగిరెద్దు

ఆ గంగిరెద్దే కాదు, ఏ గంగిరెద్దైనా తలూపుతుంది అసలు ప్రతిదానికీ తలూపేవి గంగిరెద్దులే

అందించలేదు అని వారు అంటారు ఇవన్నీ వారి పాఠ్య గ్రంధాలలో పొందుపరచబడ్డాయి భారతాన్ని సెరిబ్రెకోవ్ లనువదించినా, అంత ప్రచారం పొందలేదు భారతీయులు జ్ఞానకాండను బాగా పెంచారని వారి ప్రశంస ఏమైనా, రచయిత అక్కడ హాయిగా ఉండవచ్చు యువకవి యవ్తుషెంకోవ్ కవితా సంపుటిని అచ్చు వేస్తామంటే దాదాపు ఇరవయి లక్షల ఆర్డర్లు వచ్చాయి రెండు లక్షల ప్రతలే ముద్రించవలసి వచ్చింది" అన్నారు ఆయన తెలుగు రచయితలలో విశ్వనాధ, బుచ్చిబాబు, శ్రీశ్రీ, చలం, మొదలయినవారు వారికి బాగా పరిచితులన్నారు "ప్రతి వారికీ పనిచేయడం జన్మహక్కు 100 రూబుల్సు కనీసపు జీతం 700 గరిష్ట పరిమితి హెచ్చు జీతాలు తరచు అకడెమీషియనులవి సామాన్యుని జీవితం

హైదరాబాద్ నోట్‌బుక్


(5 వ పేజీ తరువాయి)

ఎంతో మెరుగు మాంసం తిని రొట్టె సంజు కుంటారు ఆయా రుతువులలో పండ్లు కూరగాయలు బాగా తింటారు చలికాలంలో కూరగాయల ధర విపరీతం కిలో టొమాటో రెండు మూడు రూబుల్సు వరకు పోతుంది అవి వివరించారు లెనిన్‌గ్రేడ్ విశ్వవిద్యాలయంలో తెలుగుంది కాని, హిందీకి ఎక్కువ ఆదరం ఒక్క తాష్కెంట్ లోనే 200 హిందీ పాఠశాలలు ఉన్నాయి" అన్నారు అంతా విని, మన దేశంలో రచయిత ఎప్పుడు బాగుపడతాడు అనిపించింది

ఉపశ్రుతి

"విదేశాలకు వెళ్లేవారిలో 40 శాతం విజ్ఞానవేత్తలుట తెలుసునా సార్?" అన్నాడు ఒక దేశాభిమాని

"మనది కర్మ భూమి సార్, విజ్ఞానవేత్తలు ఎంతమంది వెళ్లితే ఏమిటి? తత్త్వవేత్తలు మన దేశంలో మిగిలితే చాలు" అన్నాడు ఒక వేదాంతి



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

